RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 340 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, మార్చి, 16, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## జైల్లో నా పట్ల కఠినంగా వ్యవహరించారు: అమిత్ షా

**ఇందిరాగాంధీ హయాంలో తనను జైల్లో పెట్టారన్న అమిత్ షా**
**వారం రోజులు జైల్లో ఉంటే భౌతికంగా దాడి చేశారన్న అమిత్ షా**



**న్యూఢిల్లీ, మార్చి ,15 :** ఇందిరాగాంధీ హయాంలో ఆమెకు వ్యతిరేకంగా విద్యార్థులమంతా కలిసి ఆందోళన నిర్వహించామని, ఆ సమయంలో తాను వారం రోజులు జైల్లో ఉన్నానని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. తన పట్ల కఠినంగా వ్యవహరించారని, తనపై భౌతికంగా దాడి చేశారని ఆరోపించారు. అసోంలోని డెర్గావ్‌లో గల లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, అసోంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్బంధాలను ఎదుర్కొన్నానని అన్నారు.

## కేసీఆర్ రెండుసార్లు అసెంబ్లీకి వచ్చి...
## రూ.57 లక్షల వేతనం తీసుకున్నారు

- శాసనసభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు తెలిపిందని వెల్లడి
- కేసీఆర్ కనీసం నియోజకవర్గ పర్యటనలకూ వెళ్లలేదని వ్యాఖ్య..



**హైదరాబాద్, మార్చి ,15, తెలంగాణ పత్రిక:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి రెండుసార్లు మాత్రమే వచ్చారని, కానీ ప్రతిపక్ష నేతగా ఆయన తీసుకున్న జీతభత్యాలు రూ. 57,84,124 అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. 2023 డిసెంబర్ నుంచి 2025 ఫిబ్రవరి వరకు దాదాపు పదిహేను నెలల పాటు జీతభత్యాలు తీసుకున్నారని తెలిపారు. శాసనసభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు తెలిపిందని గుర్తు చేశారు. లక్షల రూపాయల జీతం తీసుకొని రెండు రోజులు మాత్రమే సభకు రావడాన్ని ఆయన తప్పుబట్టారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా సమస్యలపై చట్టసభల్లో ప్రస్తావించిన సందర్భాలు కూడా లేవన్నారు. కరోనా సమయంలో ఇంటి నుంచి పని చేసేందుకు వెసులుబాటు ఉండేదని, కానీ ఇప్పుడు అది కూడా లేదని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్, వర్క్ ఫ్రమ్ ఫాం హౌస్ ఏమైనా ఉందా? అని చురక అంటించారు.

## కోకాపేటలో అగ్ని ప్రమాదం...

**ఐటీ ఉద్యోగులకు గాయాలు**
**సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలింపు...**




**హైదరాబాద్,మార్చి,15,తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ పరిసరాల్లోని కోకాపేటలో అగ్ని ప్రమాదం జరిగింది. కోకాపేటలో ఉన్న జీఏఆర్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగు రు ఐటీ ఉద్యోగులు గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేసే ప్రయత్నం చేస్తోంది.

## రాష్ట్ర మహిళలకు ప్రభుత్వ రంగ బస్సుల్లో ఉచిత ప్రయాణం

**జమ్మూకశ్మీర్ మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన ఒమర్ అబ్దుల్లా..**

**ఏప్రిల్ 1 నుంచి ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నట్లు ఒమర్ అబ్దుల్లా ప్రకటన**
**సంతోషం వ్యక్తం చేస్తున్న జమ్మూకశ్మీర్ మహిళలు**

**న్యూఢిల్లీ,మార్చి,15 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జమ్మూకశ్మీర్ ప్రజలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా గుడ్ న్యూస్ చెప్పారు. ఏప్రిల్ 1 నుంచి ప్రభుత్వ రంగ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అందించనున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ప్రయాణ ఖర్చు తగ్గడమే కాకుండా, వారి దైనందిన జీవితానికి సౌలభ్యం కలుగుతుందని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. మహిళలకు మరింత స్వేచ్ఛ, అవకాశాలను అందించనుందని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రకటన పట్ల జమ్మూకశ్మీర్ మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
2011 జనాభా లెక్కల ప్రకారం జమ్మూకశ్మీర్‌లో మహిళల సంఖ్య 59 లక్షలు. గడిచిన 14 ఏళ్లలో ఈ సంఖ్య మరింత పెరిగిఒది. రాష్ట్రంలో మహిళలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని లెక్కలు చెబు తున్నాయి. విద్య,ఉద్యోగాల కోసంమహిళలు ఎక్కువగా ప్రయాణిస్తు న్నారని అధికారులు వెల్లడించారు...



## కేసీఆర్ చావు కోరుకునేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ...
## సీఎం స్పీచ్ ను వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- కేసీఆర్ ను మార్చురీకి పంపిస్తామని రేవంత్ అన్నారన్న హరీశ్ రావు
- తెలంగాణ కోసం ప్రాణాలు పణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం దారుణమని వ్యాఖ్య
- చంద్రబాబుని కలిసి ఉత్తమ్ దంపతులు భోజనం చేసి వచ్చారన్న హరీశ్

**హైదరాబాద్,మార్చి,15,తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చావును ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం ప్రసంగాన్ని బహిష్కరించారు. ?అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం మీడియాతో హరీశ్ రావు మాట్లాడుతూ కేసీఆర్ ను మార్చురీకి పంపిస్తామని రేవంత్ అన్నారని... అందుకే ఆయన ప్రసంగాన్ని ?బహిష్కరించామని చెప్పారు. తెలంగాణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం దారుణమని అన్నారు.
అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ అన్నీ అబద్ధాలే చెప్పారని



హరీశ్ విమర్శించారు. కాంగ్రెస్ వల్ల కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని అన్నారు. ఈ మధ్య ఏపీ సీఎం చంద్రబాబును ఉత్తమ్ కుమార్ ?రెడ్డి దంపతులు కలిశారని... ఆయనతో కలసి ?భోజనం చేసి వచ్చారని చెప్పారు.

## మహిళా వర్సిటీని ఏనాడైనా సందర్శించారా..?

**తెలంగాణ అసెంబ్లీలో పల్లా వర్సెస్ భట్టి**

- కాంగ్రెస్ సర్కారు అహంకారంతో వ్యవహరిస్తోందన్న పల్లా
- వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ భట్టి కౌంటర్
- మహిళా వర్సిటీని ఏనాడైనా సందర్శించారా అంటూ ప్రశ్న..?



**హైదరాబాద్, మార్చి ,15, తెలంగాణ పత్రిక :** తెలంగాణ శాసన సభలో శనివారం వాడివేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ.. విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నా రని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లా డాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు.



## జర్నలిస్టు ముసుగులో ఉన్న వారిని గుడ్డలూడదీసి రోడ్ల మీద తింపిస్తా...

**సోషల్ మీడియాలో హద్దులు మీరుతున్న జర్నలిస్టులు: సీఎం రేవంత్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి,హైదరాబాద్,మార్చి 15:** సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడితే చూస్తూ.. ఊరుకోన ని,సీఎం రేవంత్ రెడ్డి, స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రజా జీవితంలో ఉన్నందు న ఓపిక పడుతున్నానని ఆయన అన్నారు. పెయిడ్ ఆర్టిస్టులతో తిట్టించి సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారని ఆయన హెచ్చరించారు. ఎవరి పడితే వాళ్ళు ఛానల్ పెట్టుకుని ఇష్టాను రాజ్యాంగ మాట్లాడితే వాళ్లు జర్నలిస్టులు అవుతారా? అని ఆయన ప్రశ్నించారు. సోషల్ మీడియాలో హద్దు మీరుతున్న వారిని బట్టలూడదీసి రోడ్లమీద తిప్పిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,హెచ్చరిచారు. జర్నలిస్టు రేవతి,అరెస్టు విషయంలో బీఆర్ఎస్ వైఖరిపై సీఎం మండిపడ్డారు.



సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి.. కొందరు పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి పార్టీ ఆఫీస్ లోనే పెట్టి వీడియోలు రికార్డు చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్టు పెటితే వాటిపై పోలీసులు కేసు పెట్టి ఇద్దర్ని అరెస్టు చేశారు.

## కుంభమేళాలో బోట్ నడిపి..
## రూ. 30కోట్లు సంపాదించిన ఫ్యామిలీ..




- మహా కుంభమేళాలో బోటులు నడిపే ఓ ఫ్యామిలీకి 45 రోజుల్లోనే రూ. 30 కోట్ల సంపాదన
- ఈ విషయాన్ని అసెంబ్లీలో వెల్లడించిన సీఎం యోగి ఆదిత్యనాథ్

**ప్రయాగ్‌రాజ్:** ఇటీవల యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో బోటులు నడిపే ఓ ఫ్యామిలీఏకంగా రూ. 30 కోట్లు సంపాదించింది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో వెల్లడించారు. దీంతో ఈ వార్త నెట్టింట బాగా హల్‌చల్ చేసింది కూడా. అరైల్ గ్రామానికి చెందిన బోట్‌మ్యాన్ పింటూ మహ్రా ఫ్యామిలీ ఇలా కుంభమేళా సమయంలో త్రివేణి సంగమం వద్ద 45 రోజుల పాటు సుమారు 130 బోట్లు నడిపింది. దాంతో నెలన్నరలోనే రూ. 30 కోట్లు సంపాదించింది. ఇదే విషయాన్ని సీఎం యోగి అసెంబ్లీలో ప్రస్తావించారు. అయితే, పింటూ మహ్రా ఫ్యామిలీకి ఆదాయపన్ను శాఖ తాజాగా ఊహించని షాకిచ్చింది. ఇన్‌కం ట్యాక్స్ చట్టం 1961 ప్రకారం రూ. 12.8 కోట్లు పన్నుగా చెల్లించాలని నోటీసులు జారీ చేసింది. దీంతో ఆ ఫ్యామిలీ ఇప్పుడు తలపట్టుకుంది. ఇక పింటూ ఫ్యామిలీకి ఆదాయపన్ను శాఖ నోటీసులపై సెబీ రీసర్చ్ అనలిస్ట్ ఏకే మంధన్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బోట్‌మ్యాన్ పింటూ డబ్బు సంపాదించినా.. ఆయనకు ఆనందం లేకుండా పోయిందని తెలిపారు. కుంభమేళాలో రద్దీ కారణంగా అతనికి బాగా గిట్టుబాటు అయిందని, ఒక్కొక్క రైడ్‌పై రూ. 1000 వచ్చాయన్నారు.

## సైదాబాద్ ఆలయంలో ఉద్యోగిపై దాడి

**హైదరాబాద్, మార్చి ,15, తెలంగాణ పత్రిక :** సైదాబాద్ భూలక్ష్మి మాత ఆలయంలో ఉద్యోగిపై గుర్తు తెలియని వ్యక్తి రసాయనం చల్లి దాడి చేశాడు. ఆలయంలోకి వచ్చిన దుండగుడు అకౌంటెంట్ నర్సింగరావును వివరాలు అడుగుతున్నట్లు కెమెరాలో కనిపిస్తోంది. నర్సింగరావు కూర్చొని ఉండగా అతడి తలపై నిందితుడు రసాయన పౌడర్ చల్లి, దాడి చేశాడు. ఈ ఘటనలో నర్సింగరావుకు గాయాలయ్యాయి.



## శ్రీశైలం భక్తులను ముంచేస్తున్న నకిలీ వెబ్ సైట్..!?

**శ్రీశైలం :** శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామి వారిని దర్శించుకోవడానికి ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. శ్రీశైలంకు వచ్చే భక్తులు వసతి కోసం శ్రీశైలం దేవస్థానం అధికారిక వెబ్ సైట్ ను సందర్శిస్తూ ఉంటారు. ఈ క్రమంలో ఒక మోసం తెరపైకి వచ్చింది. వసతి కోసం దేవస్థానం అధికారిక వెబ్ సైట్ ను సందర్శించే భక్తులను మోసం చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది.

# జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం పట్ల నిరసన తెలిపిన జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 15):మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హరీష్ రావు మరియు స్థానిక శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు పిలుపు మేరకు జహీరాబాద్ నియోజకవర్గం పార్టీ నాయకులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేరుకేమో ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకొంటూ ఆరు గ్యారంటీలు ఇస్తామని ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజల తరఫున మాట్లాడే మా పార్టీ శాసన సభ్యుల గొంతు నొక్కడం ఏమిటి అని ప్రశ్నించారు తెలంగాణ శాసనసభలో ప్రజాస్వామ విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో బీఆర్ఎస్ శాసన సభ్యుడు జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు అనని మాటలు అన్నట్టు ఆరోపించి అబద్ధాల ఆధారంగానే జగదీశ్ రెడ్డి ని కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని మండిపడ్డారు బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సభలో ఉంటే మా ఆటలు సాగవని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ పార్టీ ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని దెప్పిపొడిచారు పథకం ప్రకారమే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అని విమర్శించారు ప్రశ్నిస్తే కేసులుఅక్రమ అరెస్టులు సభలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే గొంతు నొక్కటం సస్పెండ్ చేయటం ఇదేనా ప్రజా పాలన? అని నిలదీశారు సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డిసీనియర్ నాయకులు నామ రవికిరణ్ న్యాల్కల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు బాస్కర్ పట్టణ మాజీ అధ్యక్షులు యాకుబ్ కేతకి ఆలయ మాజీ చైర్మన్ నర్సింహ గౌడ్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ మాజి కౌన్సిలర్ అబ్దుల్లా మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల అనుషమ్మ బిఆర్ఎస్వి అధ్యక్షులు రాకేష్ తాజా మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు గ్రామ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు ఉద్యమకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులందరికీ విలువలు నేర్పించాలి

## - ఉపాధ్యాయులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి






సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి15 (తెలంగాణ పత్రిక): పాఠశాలలో నేర్పిన విలువలు జీవతంతం పాటిస్తారు కాబట్టి విద్యార్థులందరికీ విలువలు నేర్పించాలని జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం జిల్లాలోని కొమురవెల్లి మండలం గురువన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ద్వారా ఏర్పాటు చేసిన ఎఐ (ఆర్టిఫిషల్ ఇంటిలీజెన్స్) కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 లో ప్రారంభించిన ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషన్ లిటరసీ న్యూమారసి) ప్రోగ్రాం ద్వారా పాఠశాల విద్యార్థుల గణిత, తెలుగు అభ్యసన సామర్థ్యం పెంచేందుకు కృషి జరుగుతుందని... దానిలో భాగంగా ఎఐ ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని అమలు చేయుటకు జిల్లాలో 31 స్కూల్ ల్లను ఎంపిక చేయడం జరిగిందని... నేడు 29 పాఠశాలల్లో ప్రారంభించడం జరిగిందని అన్నారు. 30 కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా టాయిలెట్స్, అదనపు తరగతులు, కంపౌండ్ వాల్స్ తదితర నిర్మాణాలు చేపట్టడం జరిగిందని... అందుకు ఇప్పటివరకు రూ.19 కోట్లు రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ పాఠశాలలో చేపట్టిన నిర్మాణాలకు పెండింగ్లో ఉన్న రూ.5 లక్షల నిధులను వెంటనే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు విడుదల చేస్తామని తెలిపారు.భాష పై పట్టుంటే విజయం సాధిస్తారని... భాషలను సంపూర్ణంగా నేర్చుకొంటె భావవ్యక్తీకరణ ఫర్ఫెక్ట్ ఉంటుందని అన్నారు. అవతలి వారి గురించి ఆలోచించకుండా మనం చేసే పనిపై పూర్తిగా దృష్టి పెడితే విజయం సాధించవచ్చు అని అన్నారు. ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన గురించి కష్టపడితే విజయం సాధ్యమని కష్టపడి కాన్ఫిడెంట్స్ గా కష్టపడితే సివిల్స్ లో ఐనా సులభంగా విజయం సాధించవచ్చన్నారు.10 వతరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టును చదవడంతో పాటు హార్డ్ సబ్జెక్ట్ పై ఫోకస్ పెట్టితే 100 విజయం అసాధ్యమన్నారు. ఇష్టమైన రంగాలలో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని,వర్తా పత్రికలను చదువడం అలవాటుచేసుకోవాలని, ఈ పాఠశాలకు ప్రత్యేకంగా ప్రత్యేకంగా ఒక తెలుగు మరియు ఒక ఇంగ్లీష్ న్యూస్ పేపర్ వేయిస్తానని విద్యార్థుల ప్రతిరోజు న్యూస్ రీడింగ్ చేయాలని అన్నారు. పేరెంట్స్ టీచర్స్ తో తరచూ విద్యార్థుల ప్రోగ్రెస్ పై చర్చించాలని, విద్యార్థుల స్టేజ్ ఫియర్ పోయేలా ప్రతీ రోజు ఒక విద్యార్తితో స్టేజ్ పైన సొంతంగా ఒక విషయం పై మాట్లాడించాలన్నారు. పాఠశాలకు అవసరమైన ప్రహరీ గోడ, 5 కంప్యూటర్ లను వెంటనే శాంక్షన్ చేస్తానన్నారు. బస్ సదుపాయం, సైన్స్ రూం, అదనపు క్లాస్ రూం విద్యార్థుల సంఖ్య పెరిగితే కట్టిస్తానని, పేరెంట్స్ పిల్లను తప్పక ప్రభుత్వ స్కూల్ కి పంపాలని, ఇప్పుడు ఇక్కడ ప్రైమరీ మరియు జెడ్పీ స్కూల్లో విద్యార్థుల సంఖ్యను 210 నుండి 400 వరకు పెంచితే అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎఎస్ఓ భాస్కర్, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతో

# ప్రభుత్వ బడులు బలోపేతం

### - రామంచలో తల్లిదండ్రుల సహకారం ఆదర్శనీయం - మహిళా దినోత్సవం జరపడం శుభ పరిణామం - ఎఫ్ఎల్ఎన్ పటిష్టతకు కంప్యూటర్ ల్యాబ్ దోహదం - ఎంఈఓ సత్తు యాదవరెడ్డి



చిన్నకోడూరు, మార్చి 15, (తెలంగాణ పత్రిక): రామంచ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి పెద్ద సంఖ్యలో తల్లులు హాజరు కావడం శుభపరిణామమని మండల విద్యాశాఖ అధికారి సత్తు యాదవరెడ్డి అన్నారు. శనివారం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రుల బాగసామ్యంతోనే పాఠశాలలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని అన్నారు. తల్లిదండ్రులు అన్ని విషయాల్లో ఆసక్తిగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. రామంచ బడిలోని విద్యార్థులు అన్ని విషయాల్లో ముందున్నారని, ఉపాధ్యాయులకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తే పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడం ఖాయమన్నారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవాలనే ఆకాంక్ష ప్రతి ఒక్క తల్లిదండ్రులకి ఉంటుందని దాన్ని సాఫల్యం చేసుకునేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రతిరోజు పిల్లలను పాఠశాలకు పంపించి తమ పిల్లల భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలన్నారు. విద్య అనేది అన్నింటికీ మూలాధారమని మీ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దుకునే అవకాశం ప్రాథమిక స్థాయి నుంచే అలవర్చుకోవాలని అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లులు, రామంచ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి, స్కావెంజర్లు, వంట కార్మికులు 68 మంది మహిళలకు షాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తల్లులకు కబడ్డీ, మ్యూజికల్ చైర్, బాటిల్ గేమ్ లను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. చిన్నారులకు తీసుపోని విధంగా తల్లులు ఆడిన ఆటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. తల్లులతో పాఠశాలలోని మేడంలు ఒకరికి ఒకరు రంగులు పూసుకుని హెూలీ సంబరాలను జరుపుకున్నారు. ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పటిష్టత కోసం సి గ్రూప్ పిల్లలకు ఏఐ ద్వారా బోధనకు ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఎంఈఓ, హైస్కూల్, పిస్ హెచ్ఎంలు సత్తవ్వ, అబ్దుల్లా షరీఫ్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ల్యాబ్ నిర్వాహకులు భాస్కర్, అమ్మ కమిటీ చైర్మన్ భారతమ్మ, ఉపాధ్యాయులు వైవి సురేష్ కుమార్, ప్రసాద్, లలిత, సునీత, నాగమణి, వాణిలతో పాటు పెద్ద సంఖ్యలో తల్లులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులు ప్రారంభించిన జిల్లా విద్యాధికారి - డాక్టర్ రాధా కిషన్



నార్సింగి మార్చ్ 15 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మధ్యాహ్నం జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులను ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ తరగతులు బోధించడం కోసం ఏఐ ల్యాబ్ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా జరుగుతున్న ఈ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.సులువుగా పాఠాలు అర్థమయ్యే విధంగా ఏఐ తరగతులు విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు.పిల్లలు సులభంగా రాయడం చదవడం, గణితంలో నెంబర్ కాన్సెప్ట్ లలో వెనుకబడిన విద్యార్థులకు ఇది సులభంగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుందని,జిల్లాలో మొదటగా ఆరు పాఠశాలల్లో ఏఐ తరగతులు ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా ఈరోజు మరో 15 స్కూళ్లలో ఏఐ తరగతులు ప్రారంభించడం జరిగిందని,దీని ద్వారా తెలుగు మాథ్స్ ఇంగ్లీష్ చదవడం ఇబ్బంది పడుతున్న విద్యార్థులను గుర్తించి వీటి ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో తప్పు చెప్తున్నారా ఒప్పుచెబుతున్నారనే విషయాన్ని కంప్యూటర్ల ద్వారా తెలుసుకొని వాటిని సరి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి సుదర్శన మూర్తి,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేందర్, ఉపాధ్యాయులు రాజు,శివకృష్ణ, జగన్నాథం,ఏపీసి చైర్మన్ తాళ్ల స్వప్న, మాజీ సర్పంచ్ చెప్యాల మల్లేశం,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్, గ్రామస్తులు లక్ష్మీ నర్సింలు,అరుణ్ యాదవ్,బాలకృష్ణ గౌడ్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# వినియోగదారుల హక్కులపై అవగాహన



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 15,(తెలంగాణ పత్రిక):ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం మార్చి 15 సందర్భంగా కళాశాలలో శనివారం కళాశాలలోని వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ నికత్ అంజుమ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వారి నిత్యజీవితంలో జరిగే ప్రతి అంశంపై వినియోగదారుల హక్కుల పై అవగాహన కలిగి ఉండి వినియోగదారులకు కలిగే సమస్యలను పరిష్కరించుకుంటూ చుట్టూ ఉన్న సమాజంలోని వినియోగదారులకు వారి హక్కులపై అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణపతి రావు మాట్లాడుతూ వినియోదార్ల హక్కులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగాధిపతి లక్ష్మినర్సయ్య మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలపై పరిష్కారం కోరడానికి ఈ –జాగృతి అనే పోర్టల్ ద్వారా లేదా వియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1915 కి కాల్ చేసి లేదా 8800001915 కి వాట్సప్ చేయడం ద్వారా కూడా పరిష్కారం పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మార్కండేయ, శ్రీధర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

# కార్మికులను చిన్న చూపు చూస్తున్నాయి.!

### - చిన్నకోడూరు మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ



చిన్నకోడూరు, మార్చి 15 (తెలంగాణ పత్రిక): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ రంగం కార్మికుల సమస్యల పట్ల చిన్న చూపు చూస్తున్నాయని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మండలంలోని కస్తూరిపల్లిలో మరణించిన భవన నిర్మాణ కార్మికుడు కాలకుంట్ల రాజయ్య కుటుంబాన్ని శనివారం పరామర్శించి, మృతుని భార్య భాగ్యలక్ష్మి కి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చెరుకు నారాయణ మాట్లాడుతూ మరణించిన కార్మికుల కుటుంబానికి లేబర్ కార్డు ద్వారా వచ్చే బెనిఫిట్స్ మృతుల కుటుంబాలకు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు మండలంలోని వివిధ గ్రామాల్లో 41 మంది భవన నిర్మాణ కార్మికులు మరణించారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సాధారణ మరణం సంభవిస్తే రూ. 5 లక్షల చొప్పున ఇవ్వాలని, కార్మికుల కుటుంబాల్లో మ్యారేజ్ గిఫ్ట్ రూ. 1లక్ష ఇవ్వాలని, అంతేకాకుండా 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ. 5 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం కార్మిక సంఘం ప్రతినిధులు శంకరయ్య, భూమయ్య, లింగం, పరుశరాములు, లింగం, మల్లేశం, రాజయ్య, యాదగిరి, కనకయ్య,చిన్నమల్లయ్య, రాజయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరెట్ దగ్గర ఐదవ రోజు నిరసనదీక్షలో పాల్గొనడం జరిగింది




(తెలంగాణ పత్రికా ప్రతినిధి సదాశివపేట మార్చి 15) ఇందులో భాగంగా పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షు లు, కాశీపురం ఆంజనేయులు ఎం ఆర్ పి ఎస్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోల్కుంద మోహన్ మాదిగ సదాశివపేట ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు, ఎం ఎస్ పి బంగారి గారి జనార్ధన్ మాదిగ సదాశివపేట మండలం అధ్యక్షుడు, నడిమింటి నరసింహులు మాదిగ, ఎర్ర శాంతయ్య, అంతయ్య పల్లి రాములు ఆత్మకూర్, పేరుపల్లి లక్ష్మణ్ మాదిగ ఆత్మకూర్ గ్రామ అధ్యక్షుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈనెల 17 నుండి శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయం వార్షికోత్సవాలు

### ఆలయ కమిటీ అధ్యక్షులు గురుగుల నాగరాజు



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 15) సదాశిపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో గల శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవాలు ఈనెల 17 నుండి 19 వరకు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గురుగుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఆటిపాముల ఆనంద్, సహాయ కార్యదర్శి మంబిగారి ఆంజనేయులు, కోశాధికారి బూస శేఖర్, ఉపాధ్యక్షులు బోయిని జగదీశ్వర్ లు తెలిపారు. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు మహిళలచే 108 కలశంలతో ఊరేగింపు, ధ్వజారోహణం,గోపూజ, విగ్నేశ్వర పూజ, గణపతి హెూమం, మంగళ వారం ఉదయం 8 గంటలకు నుండి ఆవాహిత దేవత పూజ, మన్యుసూక్త హెూమము, మంత్ర హెూమాలు, సాయంత్రం కుంకుమార్చన బుధవారం నాడు ఉదయం 8 గంటల నుండి ఆవాహిత దేవత పూజ అష్టోత్తర శత కలశాలతో స్వామివారికి అభిషేకము, ఆవాహిత దేవత హెూమము, బలి ప్రదానము పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరగనున్నాయని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పంచముఖ హనుమాన్ స్వామి యొక్క కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## జగదీష్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం

# టీజీఎస్సి సిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 15)ప్రజాస్వామ్యంలో అధికార ప్రతిపక్ష సభ్యులను సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అధికార పక్షం యొక్క తప్పిదాలను అసెంబ్లీలో శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి ప్రజాసమస్యలపై గొంతెత్తి ప్రశ్నిస్తుంటే దాన్ని జీర్ణించుకోలేని అధికార పక్షం స్పీకర్ గారిని కించపర్చారని అసెంబ్లీ సమావేశాలనుండి బహిష్కరించడం అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు సభాపతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం దారుణం ప్రజా సమస్యలపై గొంతెత్తడం నేరమా! కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నది గతంలో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ గారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇష్టానుసారంగా మాట్లాడటం అధికార పక్షం దూరహంకారానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం కూడా నేరంగా భావించే అదికార కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చేత కాక ప్రశ్నించే గొంతులను అణచివేయలని చడటం కాంగ్రెస్ అసమర్థతకు నిదర్శనం దమ్ముంటే ఇచ్చిన హామీల ను అమలు చేసి మాటనిలబెట్టుకో వాలి అప్రజాస్వామికంగా వ్యవహ రిస్తే సహించేదిలేదుజగదీష్ రెడ్డి సస్పెనన్ ను వెంటనే ఎతివేయాలని డిమాండ్

# సంపాదకీయం

## భారత్‌తో బంధం బలపడేనా..?

అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ మరోమారు ఎన్నిక కావడం తో..ఇప్పుడు మనదేశం కోణంలో చూస్తే సంబంధాలు బలం గానే ఉండే అకాశం ఉంది. ట్రంప్‌తో ప్రధాని మోడీకి మధ్య మంచి మిత్రుత్వం ఉన్న కారణంగా ఆశాజనకంగా ఉంటుందన్న అంచనాలు మొదలయ్యాయి. అయితే ప్రధానంగా హెచ్-1 వీసాలు, గ్రీన్ కార్డులు, ఉద్యోగావకాశాలు వంటి వాటిపైనే యువత దృష్టి సారిస్తోంది. నిజానికి ఇప్పుడు ఉద్యోగ భద్రత అన్నది అమెరికాలో లేకుండా పోయింది. ఏ రోజు ఎవరిని ఊడబెరుకుతారో అన్నది సమస్యగా మారింది. ఈ అంశాల్లో మోడీ కూడా ట్రంప్‌తో అమరమరికలు లేకుండా మాట్లాడాలి. అమెరికాకు మళ్లీ స్వర్ణయుగాన్ని తీసుకువస్తానని అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే చెప్పారు. నిజానికి రాజకయింగా మార్పు జరిగి నప్పుడు ప్రపంచంలో ఏ దేశంలో అయినా కొత్త ఆశలు పుట్టుకుని వస్తాయి. అగ్రరాజ్యం అమెరికాలో కూడా ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. ఈ రాజకీయ మార్పు అమెరికాను మళ్లీ గొప్పదిగా చేసేందుకు దోహదం చేయగలిగితే..అది ప్రపంచ దేశాలపైనా ప్రభావంచూపుతుంది. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమంగానే చూడాలి. బైడెన్ వయసు మీద పడడంతో సరిగ్గా నిర్ణయాలు తీసుకోలేక పోయారు. అలాగే కమలా హారిస్ కూడా అధ్యక్షుడిని ప్రభావితం చేసి ధృఢమైన నిర్ణయాలకు అడుగువేయలేక పోయారు. ఇది ఓ రకంగా సగటు అమెరికన్లను కలచి వేసిందనే చెప్పాలి. అందుకే గతంలో ఎప్పుడూ లేనంతగా అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని ట్రంప్ చేజిక్కించుకున్నారు. అందువల్ల ఈ విజయానికి మరింత ప్రాముఖ్యత ఉంది. అమెరికా ను బలంగా, సురక్షితంగా, సుసంపన్నంగా చేసేవరకు విశ్రమించబోనని కూడా ట్రంప్ ప్రకటించారు. దేశాన్ని తీర్చిదిద్దే ప్రయత్నంలో, తన కర్తవ్య నిర్వహణలో ప్రజలంతా చేతులు కలపాలని కోరుతున్నట్లుగా కూడా ట్రంప్ ప్రకటించారు. అమెరికా చరిత్రలో ఎప్పుడూ లేనంతగా ప్రజలు ఏకపక్షంగా ట్రంప్ విజయానికి దోహదపడ్డారు. భిన్నమైన సంస్కృతులు నేపథ్యాలున్నవారు ఉమ్మడి లక్ష్యాల కోసం ఏకతాటిపైకి రావడం చరిత్రాత్మకం. ప్రజలకిచ్చిన వాగ్దానాలు పూర్తిచేయడంలో ఏ శక్తీ తనను ఆపజాలదని ట్రంప్ కూడా ధృడంగానే ఉన్నారు. అసలైన అమెరికన్లకు దేశంలో ఉద్యోగ అవకాశాలు దక్కకుండా పోతున్నాయనీ, అమెరికా ఉత్పత్తుల అమ్మకాలకు అన్నిచోట్ల అడ్డంకులు ఎదురవుతున్నాయన్నదే ట్రంప్ నినాదం. తొలిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు కూడా ఆయన ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ట్రంప్ పదేపదే చెబుతు న్నట్లుగా.. అమెరికా ఎదుర్కొంటున్న ఈ సమస్యకు కారణం నాలుగు దశాబ్దాలుగా ఆ దేశ పాలకులు అనుసరించిన విధానాలేనని చెప్పవచ్చు. అలాగని అమెరికా మీద ఆధారపడ్డ ఇతర దేశాల వారిని చులకన చేయడం కూడా మంచిది కాదు. అన్ని దేశాల ఆర్థిక విధానాలను నయానా భయాన సరళీకరించి విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరిచేలా చేసింది అమెరికా విధానకర్తలే. 1990ల నుంచి బాగా ఊపందుకున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒక దశ దాటిన తర్వాత అవసరమైన స్థాయిలో అమెరికన్ యువతకు ఉద్యోగాలను సృష్టించలేదు. ఈ రంగంలో కూడా చౌకగా లభ్యమయ్యే ఆసియా నిపుణులే ఎక్కువగా లబ్ధి పొందారు. ఇటీవల వచ్చిన కృత్రిమ మేధో సాంకేతిక పరిజ్ఞానం కూడా ఊడిపోయే ఉద్యోగాలతో పోల్చితే సృష్టి అయ్యే ఉద్యోగాల సంఖ్య తక్కువే. కోవిడ్ అనంతరం ఐటీ రంగంలో హేమాహేమీలు అనదగిన కంపెనీలు కూడా పోటీలు పడి ఉద్యోగులను తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ ప్రధానంగా మధ్యతరగతి శ్వేత జాతీయులను ఆకర్షించడమే లక్ష్యంగా చేసుకుని రాజకీయాలను మొదలుపెట్టారు. మొదటిదఫా అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడేనాటికే ఆ దిశలో అడుగులు వేసి విజయం సాధించారు. శ్వేతజాతి మధ్యతరగతికి ఉద్యోగ అవకాశాలు దక్కకపోవటానికి విదేశాలే కారణమని దుమ్మెత్తిపోశారు. తన ఉత్పత్తులతో అమెరికా మార్కెట్‌ను ముంచెత్తిన చైనాతో మొదలుపెట్టిన రాజకీయయుద్ధంలో అవసరమను కున్న చోట భారత్‌నీ లాగారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ విపరీతంగా దిగుమతి సుంకాలు విధిస్తోందని విరుచుకుపడ్డారు. తాజా ఎన్నికల్లో అయితే మంచి జీతాలుండే ఉద్యోగాలన్నిటినీ భారతీయులు కొట్టేస్తున్నారనీ ఆక్షేపించారు. వివిధ రంగాల్లో అమెరికా ఆధిపత్యం తగ్గటానికి, ఉద్యోగాల క్షీణతకు ఇతర దేశాల చర్యలే కారణమన్నట్లుగా ఆయన చేసిన ప్రచారానికి లక్ష్యం శ్వేత జాతీయులను ఆకర్షించడమే. అమెరికా జనాభాలో 60 శాతానికి కాస్త అటుఇటుగా ఉన్న శ్వేతజాతీయులను తనవైపు తిప్పుకోవటంలో మొదటిసారిలాగే రెండోసారి ట్రంప్ విజయం సాధించారు. శ్వేతజాతీయుల ఆధిపత్యానికి ముప్పు ముంచు కొస్తుందనే ఒకరకమైన భయాన్ని, ఆందోళనను కలిగించటంలో ట్రంప్ సఫలీకృతమయ్యారు. ఉద్యోగ భద్రతను, ఉద్యోగ కల్పనను తగినంత ఇవ్వలేని ఆర్థిక వ్యవస్థ అభద్రతా సమాజాన్ని సృష్టిస్తుంది. కాలం గడుస్తున్న కొద్దీ రాజకీయ నాయకుల్లో మార్పుని చూడటం సహజం. కానీ ట్రంప్‌ని నిశితంగా చూసిన వారెవరూ ఆయన ఆలోచనల్లో మార్పు వచ్చిందని భావించటం లేదు. నియంతలే కాకుండా, ప్రజాస్వామ్య ఎన్నికల ద్వారా అధికారం చేపట్టి నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తున్న నేతలు ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టటాన్ని తమకు సానుకూలంగా భావిస్తున్నారు. రష్యా అధినేత పుతిన్ కొంత ఊపిరి పీల్చుకునే అవకాశం ఉంది. రష్యా పెట్టే షరతులకు ఉక్రెయిన్ అంగీకరించేలా చేసి యుద్ధాన్ని విరమింపచేస్తానని ట్రంప్ బహిరంగంగానే ప్రకటించారు. ఇజ్రాయెల్ నేత నెతన్యాహుకు కూడా ట్రంప్ పట్ల వ్యతిరేకత ఉందని చెప్పలేం. హమాస్ నిర్మూలన పేరుతో గాజాలో సాగుతున్న నరమేధాన్ని ఆపేలా ట్రంప్ తనపై ఒత్తిడి తెస్తారని ఇజ్రాయెల్ పాలకవర్గాలూ భావించటం లేదు. వీటన్నిటికంటే ముఖ్యమైంది వాతావరణ మార్పులపై కార్యాచరణ. అసలు వాతావరణ మార్పులే ప్రమాదకరంగా లేవనీ ప్రమాదకరమని ప్రచారం చేసే వాళ్లవి డొల్ల వాదనేనని ట్రంప్ అనేకసార్లు ఈసడించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - సిబ్బంది సేవలు రోగులను సంతృప్తి పరిచేలా ఉండాలి- నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన సిబ్బందిపై వేటు తప్పదు - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 15 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆసుపత్రుల్లో సిబ్బంది వైద్య సేవలు రోగులను సంతృప్తిపరిచేలా ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై వేటు తప్పదని హెచ్చరించారు. ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకం కలిగించే



బాధ్యత సిబ్బందిపై ఉందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పేషంట్ల హక్కులు, కర్తవ్యం వివరాలు తెలిపే బోర్డును ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తాసిల్దార్ కృష్ణ, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, హాస్పటల్ సిబ్బంది స్టాఫ్ నర్స్ ఎలిజిబెత్, ఫార్మసిస్టు సతీష్ గౌడ్, శైలజ, ఏఎన్ఎం లు అనిత, రాణి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు


# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నంగునూరు, మార్చి 15 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాలలో శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్ల మల్యాల గ్రామానికి జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.35 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నిధులు ఇంచార్జి మంత్రి కొండ సురేఖ మంజూరు చేశారని చెప్పారు. మండలం లోని గ్రామల అభివృద్ధి కోసం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ల కృషితో నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. గంగిరెడ్దుల కాలనీ లో మొత్తం సీసీ రోడ్లు నిర్మాణం జరుగుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తిప్పని రమేష్, రవీంద్రా చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల రమేష్,యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్, కుసుంబ రాజేశం, మాటూరి మల్లేశం, ఎర్ర రమేష్, మంగళారపు వెంకటేష్, బత్తుల వెంకటయ్య, ఆవుల సాగర్, బత్తుల లక్ష్మణ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ప్రారంభించిన మండల విద్యాధికారి

కొల్చారం/తెలంగాణ పత్రిక/మండలంలో ఎంపిక కాబట్టే ఎనిగండ్ల ప్రాథమిక పాఠశాల అలాగే కొల్చారం ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ల్యాబ్లను మండల విద్యాధికారి సత్యనారాయణ రావు ప్రారంభించడం జరిగింది. SCERT% తెలంగాణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మౌళిక భాషాగణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో (FLN) లో కృత్రిమ మేధను ఉపయోగించి బోధన ను మెరుగుపరచడానికి మొదటి దశలో పైలెట్ ప్రాజెక్టు గా 6 జిల్లాల్లో ప్రారంభించిందని , ఆయా జిల్లాలలో మెరుగైన ఫలితాలు ఉన్నందున రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలలో కూడా ఈనెల 15 వ తారీకున ప్రారంభించాలని, సంకల్పించమని , ప్రతి జిల్లా నుండి ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యాశాఖాధికారి , ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మరియు ఒక ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయుడు ఇలా ప్రతి జిల్లా నుండి నలుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చిందన్నారు,ఈ క్రమంలో కృత్రిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం కోసం కృషి జరుగుతుంది. .కృత్రిమ మేధ ను విద్యారంగంలో ఉపయోగించడం చాలా ఉపయోగకరమైన ఆలోచన అని ,ఎంపికైన పాఠశాలల . ఈ AI బోధన తక్కువ అభ్యసన స్థాయిలు కలిగిన విద్యార్థులకు వారివారి స్థాయిలకు అనుగుణంగా ప్రశ్నలను రూపొందించి ,వారిలో అభ్యసన సామర్థ్యాలు పెరిగేలా దోహదపడుతుంది. వస్తున్నావా ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శతనాయన గారితో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబికా సోని మరియు భవాని ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారుమండలంలో ఎంపిక కాబట్టే ఎనిగండ్ల ప్రాథమిక పాఠశాల అలాగే కొల్చారం ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ల్యాబ్లను మండల విద్యాధికారి సత్యనారాయణ రావు ప్రారంభించడం జరిగింది. SCERT తెలంగాణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మౌళిక భాషాగణిత సామర్థ్యాల సాధన



కార్యక్రమంలో (FLN) లో కృత్రిమ మేధను ఉపయోగించి బోధన ను మెరుగుపరచడానికి మొదటి దశలో పైలెట్ ప్రాజెక్టు గా 6 జిల్లాల్లో ప్రారంభించిందని , ఆయా జిల్లాలలో మెరుగైన ఫలితాలు ఉన్నందున రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలలో కూడా ఈనెల 15 వ తారీకున ప్రారంభించాలని, సంకల్పించమని , ప్రతి జిల్లా నుండి ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యాశాఖాధికారి , ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మరియు ఒక ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయుడు ఇలా ప్రతి జిల్లా నుండి నలుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చిందన్నారు,ఈ క్రమంలో కృత్రిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం కోసం కృషి జరుగుతుంది. .కృత్రిమ మేధ ను విద్యారంగంలో ఉపయోగించడం చాలా ఉపయోగకరమైన ఆలోచన అని ,ఎంపికైన పాఠశాలల . ఈ ఏఐ బోధన తక్కువ అభ్యసన స్థాయిలు కలిగిన విద్యార్థు లకు వారివారి స్థాయిలకు అనుగుణంగా ప్రశ్నలను రూపొందించి ,వారిలో అభ్యసన సామర్థ్యాలు పెరిగేలా దోహదపడుతుంది. వస్తున్నావా ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శతనాయన గారితో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబికా సోని మరియు భవాని ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను చంపిన భర్త ...

### -నిందితుడిని అరెస్టు...- టెక్నాలజీ ఉపయోగించి కేసును ఛేదించిన సిద్దిపేట టూ టౌన్ పోలీసులు

సిద్దిపేట, మార్చి 15 (తెలంగాణ పత్రిక): మేర సంఘం భవనం సంపులో ఈ నెల 1వ తేదీన గుర్తు తెలియని మహిళ శవం కేసును సిద్దిపేట టూ టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితుడిగా గుర్తించిన మహిళ భర్తను అరెస్టు చేసినట్లు సిద్దిపేట ఏసిపి మధు వివరించారు. ఏసీపీ మధు కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేటలోని మేర సంఘం భవనంలోని సంపులో కుళ్ళిపోయి, అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని మహిళ శవం కనిపించడంతో మేర సంఘం అధ్యక్షుడు గంగాపురం కృష్ణ ఈనెల 1వ తేదీన సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు నమోదు చేసిన పోలీసులు పరిశోధన ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా అనుమానాస్పద స్థితిలో మరణించిన మహిళ బీహార్ రాష్ట్రానికి చెందిన బాలికగా గుర్తించారు. ఆమె మరణానికి ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త బోలరాం హరిజన్ గా గుర్తించి శనివారం అరెస్టు చేశారు. పెయింటర్ గా పనిచేసే బీహార్ రాష్ట్రంలోని తల్వార్బంధ గ్రామానికి చెందిన బోలరాం హరిజన్ అనే వ్యక్తి అదే రాష్ట్రానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఆమె తల్లిదండ్రులకు తెలియకుండా బీహార్ రాష్ట్రం నుండి సిద్దిపేటకు తీసుకు వచ్చాడు. వారిద్దరూ కలిసి దక్కలి కాలనిలోని మేర సంఘం భవనం సమీపంలో గదిని అద్దెకు తీసుకొని, అందులో కాపురం పెట్టారు. బలరాం హరిజనకు మద్యం, ఇతర చెడు అలవాట్లు ఉండడంతో రోజు తాగి వచ్చి భార్యని కొట్టేవాడు. ఫిబ్రవరి 14 వ తేదీన రాత్రి బాగా తాగివచ్చి తన భార్యతో రోజులాగే గొడవ పడ్డాడు. కోపంలో ఆమె తలను గోడకేసి గుద్ది, గొంతు పిసికి చంపాడు. తర్వాత శవాన్ని ఏమీ చేయాలో తెలియక పక్కనే ఉన్న మేర సంఘం భవనము సంపులో పడేసి




మూత పెట్టాడు. తరువాత సిద్దిపేట నుండి బీహార్ రాష్ట్రానికి పారిపోయాడు. నిందితుడు బలరాం హరిజన్ శనివారం సిద్దిపేటలో అద్దెకు ఉంటున్న గదిలోని సామాన్లు తీసుకు వెళ్ళుటకు సిద్దిపేటకు వచ్చాడు. సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి ఉపేందర్, ఏఎస్ఐ యాసిన్ మియా, సిబ్బంది యాదగిరి, సుధాకర్ రెడ్డి, కనకరాజు, ప్రశాంత్ లతో కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించారు. తన భార్యను చంపిన నేరాన్ని ఒప్పుకోవడంతో టూటౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ నిందితుడిని అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్‌కు పంపిం చారు. ఎలాంటి ఆధారాలు లేకున్నా చాకచక్యంగా టెక్నాలజీని ఉపయోగించి చాకచక్యంగా కేసు ఛేదించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఏఎస్ఐ యాసిన్ మియా, సిబ్బంది యాదగిరి, సుధాకర్ రెడ్డి, కనకరాజు, ప్రశాంత్ సిద్దిపేట ఏసిపి మధు అభినందించారు. త్వరలో రివార్డు అందజేస్తామని తెలిపారు.

## ఫైర్ సేఫ్టీ పై అవగాహన




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 15 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారులో నూతనంగా ప్రారంభించిన పోలీస్ పెట్రోల్ పంపులో శనివారం సిద్దిపేట ఫైర్ స్టేషన్ సిబ్బంది పెట్రోల్, డీజిల్ పోసేటప్పుడు ఫైర్ కాకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు. ఏదైనా ఫైర్ అయితే ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలి... ఫైర్ ఎక్సటింగుషర్స్ ఏ విధంగా ఉపయోగించాలి తదితర అంశాల గురించి పెట్రోల్ పంపులో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, పోలీస్ పెట్రోల్ పంపు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు...



నంగునూరు, మార్చి 15 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపోలు రాజ బహదూర్ రెడ్డి శనివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా రాజ బహదూర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో హిందూ ముస్లింలు మతాలకు అతీతంగా అన్ని పండుగలను కలిసి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజ బహదూర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు ఎండి.ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ పాలమాకుల గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్, కాంగ్రెస్ నాయకులు శ్యామ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేష్ తిప్పని, కైరత్ అలీ, గఫార్, షౌకత్ అలీ, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


## జయహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలోపరీక్ష మెటీరియల్ పంపిణీ



వర్ధన్నపేట, మార్చి 15 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ, చౌటపల్లి, కొంకపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు జయహెూ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పరీక్ష మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంకపాక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలని ఆయన అన్నారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సాయం చేయాలనే లక్ష్యంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి 7 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్నికొనసాగిస్తున్నామని తెలిపారు, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు భూక్యా రాములు మాట్లాడుతూ. విద్యార్థులు బాల్యం నుండే సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు , ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల కార్యదర్శి నాగేశ్వర్ రావు, హెండాష్టర్లు.ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## బండి సంజయ్ ని కలిసిన వెంకటనారాయణ యాదవ్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 15): ఖమ్మం టౌన్ బిజెపి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఖమ్మం టూ టౌన్ బిజెపి అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ శనివారం కరీంనగర్ లోని బండి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు . టూ టౌన్ అధ్యక్షులుగా నియమితులైన తర్వాత మొదటిసారిగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కలవడం సంతోషంగా ఉందని వెంకటనారాయణ తెలిపారు . జిల్లాలోని పార్టీ , నగరంలోని పలు సమస్యలపై బండి సంజయ్ దృష్టికి తీసుకు వెల్లినట్లు పేర్కొన్నారు . ఎన్ని సమస్యలు ఎదురైనా రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అమలులో బిజెపి నిరంతరం పోరాడాటం లో ముందు వరుసలో నిలవాలని వెంకటనారాయణ యాదవ్ కు సూచించారు . బండి సంజయ్ ని కలిసిన వారిలో బానోతు రవి చందు , కుమ్మరి రమేష్ , చంద్రు నాయక్ రవీందర్ తదితరులు ఉన్నారు .





విశ్వ జంపాల, న్యాయవాది
విశ్వ సమాజం వ్యవస్థాపకులు
మొబైల్. 7793968907

# "నీళ్ల ఉరి" (ఇల్లందు గుండె గాయం సీతారామా)

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ మార్చ్ 15 ( తెలంగాణ పత్రిక) సింగరేణి కొంగు బంగారం బయ్యారం ఉక్కు సింగారం గార్ల బైరటీస్, మాదారం డోలామైట్, మామిడి గుండాల లాటరైట్, తనువంతా తవ్వినా తరగని గనులు రకరకాల ఖనిజ నిక్షేపాల రత్న గర్భ ఇల్లందు అందమైన అడవులు - వరస గుట్టల మణి హారాలు ప్రజా పోరాట కేంద్రాలు - పండు వెన్నెల పలకరింపులు తలాపున పారుతున్న గోదావరి - తరలిపోతున్న పాఖాల అర్ధ శతాబ్దపు కన్నీరు - కలగా మిగిలిన మున్నేరు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుగా బయ్యారం పెద్ద చెరువు - అదొక నెరవేరని నిరంతర ఎన్నికల వాగ్ధానం మాటలు కోటలు దాటుతున్న నేతలు గడప దాటని వైనం బొగ్గు బావుల బొందల గడ్డలు - నిలువెల్లా గాయాలు కష్టజీవుల ఖారా?నాలు - నిరాదరణకు నిలయాలు అభివృద్ధికి నోచుకోని బొగ్గుట్ట ఆదివాసీ పల్లెలు ఇల్లందు గుండె గాయం సీతారామా ప్రాజెక్ట్ సింగరేణిలో చీము నెత్తురు చచ్చిందా! నల్ల నేలలో ఎర్ర సూరిళ్ళు ఏమైపోయారు! ప్రపంచానికి వెలుగు నిచ్చిన బొగ్గుట్ట మసిబారిపోతుంది సిరులు కురిపించే సింగరేణికి వలపోత తప్పదా! ఛిద్రమవుతున్న బొగ్గుట్ట బతుకు చిత్రం మారదా! నీళ్ల దోపిడీ నిగ్గుదేల్చి కిరాయి దారుల పరాయి పాలన సహించబోమని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో సొంత పాలకుల నీళ్ల దోపిడీ బొగ్గుట్టకు శాపం కానుంది ఇల్లందు ఏజెన్సీ ఎడారిగా మారనుంది నాడు దుమ్ముగూడెం టైల్ పాండ్ రద్దుకై కొట్లాడి సాధించినోళ్ళం నేడు సీతారామా నీళ్ల దోపిడీ దొంగల మీద ప్రేమ దేని కోసం? పంటలు పోతున్నాయి -భూములు కోల్పోపోతున్నాం తడారుతున్న గొంతులు గుక్కెడు నీళ్ల కోసం తండ్లాడుతున్నాయి అమాయక ఆదివాసీ బతుకులు ఆగమవుతున్నాయి అయినా ఇల్లందుకు నీళ్లు ఇవ్వారా? నిధులివ్వరా? కనికరం లేని, కన్నీళ్లు తూడవని మీరా పాలకులు? ఇల్లందుకు ఎగనామం పెట్టి సీతారామా నీళ్లను నిధులను పాలేరుకు తరలించే కుట్రలెందుకు?

పాలేరు టూ సత్తుపల్లి వయా ఖమ్మం నాగార్జునా సాగర్ ఆయకట్టు రెండో పంటకు నీళ్లను స్థిరీకరించే కుట్రల మీద కాయిస్సూ దేనికి? కపట నాయకుల కాళ్లు పట్టనికి చేతులేలా వస్తున్నాయి? ఖమ్మం గుమ్మంలో కళకళలాడుతున్న కమ్మదనం జెండా! ఏజెండా! రెపరెపలు ఎందుకో తెలియదా! బొగ్గు పొరల్లో వెల్లువెత్తిన నాటి చైతన్యం నేడు ఆవిరయ్యిందా ! రోళ్లపాడును రద్దు చేసి సీతారామా ప్రాజెక్టు నీళ్లను తరలిస్తూ ఇల్లందు గొంతు కోసే సొంత పాలకుల చర్యలను పాతరేద్దాం!

నీళ్ల దొంగల నీల్గుడు కుట్రలను బట్ట బయలు చేద్దాం! పగలని కుండ, అదే మా నీళ్లు మాకు కావాలి మా బీళ్లు పచ్చని పంట పొలాలు కావాలి బొగ్గుట్ట ఆరిపోని వెలుగు కావాలి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఆదివాసి ప్రజల కాళ్ళు కడగాలి అధికార ప్రతిపక్ష నాయకుల అజ్ఞానపు ధోరణి వీడాలి శావచచ్చిన రాజకీయాలకు స్వస్తి పలకాలి! సన్యాసుల్లా సాగిలపడవద్దు - నిటారుగా నిలబడి కొట్లాడాలి కాలువలు - కాన్నీళ్లు మాకా? పంటలు - పన్నీరు మీకా? నేల తల్లి గుండె కోత మాకా? జల సిరులు మీకా? సిగ్గు లేని పాలకులను నిగ్గదీసి అడుగుదాం! సీతారామా ప్రాజెక్టులో ఇల్లందు వాటా ఎంతని? ఏదని? ఇల్లందు అడవులను ఎడారి కానివ్వమని శపథం పూనుదాం జెండాలు ఏజెండాలు పక్కనపెట్టి నేతలంతా ఏకమవ్వాలి సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు బీళ్లకు మళ్ళించాలి బొగ్గుట్ట పచ్చని వస్త్రం కావాలి ఆదివాసీ పల్లెల్లో జల కళ రావాలి పసిడి రాశుల - పూల వనం కావాలి జింక పిల్లలు పరుగు పెట్టాలి లేడి పిల్లలు చిందు లెయ్యాలి ఆదివాసీ హక్కులకు హామీ పడాలి సావో రేవో సమరంలోనే తేల్చుకోవాలి బొగ్గుట బతుకు చిత్రాన్ని నిలుపుకోవాలి (సీతారామా ప్రాజెక్టు కాలువల క్రింద భూములు కోల్పోతున్న ఇల్లందు నియోజిక వర్గానికి నీళ్లివ్వకుండా నాగార్జునా సాగర్ ఆయకట్టుగా వున్నా పాలేరు రిజర్వాయర్ కు నీళ్లందించే పాలకుల కుట్రలను నిరసిస్తూ)

# జగదీష్ రెడ్డి శాసన సభ్యత్వం రద్దు చేయండి

## - రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను దూషించడం సిగ్గుచేటు- కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సభ్యత్వం రద్దు మరిచిన కేటీఆర్- దళిత సమాజానికి మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలి- డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 15, (తెలంగాణ పత్రిక): బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం కాకుండా ఆయన శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన గజ్వేల్ లో మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆమరణ దీక్ష చేస్తాననడం దయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుందని ఎద్దేవా చేశారు. అయితే గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాసన సభ్యత్వాలను రద్దు చేసిన విషయాన్ని కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు గుర్తుకు తెచ్చుకోవాలని ఘాటుగా విమర్శించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అగౌరవపరచడం సిగ్గుచేటు కాగా, ఆయనకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ఆందోళనల పేరిట రోడ్డున పడడం తగదని హితవు పలికారు. ముఖ్యంగా దళితు లంటే కేసీఆర్ కుటుంబానికి గిట్టదని, నాడు దళితుడిని సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ తానే సీఎం పదవిలో కూర్చున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా అప్పటి మంత్రి రాజయ్యను ఎలాంటి కారణం లేకుండా మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి దళిత సమాజాన్ని



కించపరిచినట్లు తెలిపారు. అసెంబ్లీలో జరిగిన సంఘటనలకు బాధ్యత వహించి కేసీఆర్ తన ఎమ్మెల్యేలను మందలించాల్సింది పోయి మౌనంగా అంతర్యమేమిటని నిలదీశారు. ఉద్యమ కాలం నుండి ఆ పార్టీలో దళితులకు అవమానమే జరగగా, ఇప్పటికైనా బిఆర్ఎస్ కి దళితుల పట్ల ఉన్న కపటప్రేమను ప్రజలు, దళిత సమాజం అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు.

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

# పేరు మార్పు పై ఆర్యవైశ్య సంఘాల ఖండన



సత్తుపల్లి, మార్చి 15 (తెలంగాణ పత్రిక):పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును మార్పు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టడం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. సురవరం ప్రతాపరెడ్డి ని గౌరవించాలి అన్నప్పుడు నూతనంగా ఏదైనా ప్రాజెక్టుకు గాని నూతనంగా ఏర్పాటు చేసే ప్రభుత్వ సంస్థలకు గాని వారి పేరు పెట్టినట్లయితే సముచితంగా ఉంటుంది, అంతేగాని ఒకరి పేరు మీద ఉన్న విశ్వవిద్యాలయాన్ని సూరవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం అనేది ఆయన్ను అవమానించినట్లే అని సదరు విషయాన్ని పునరాలోచించి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని పేరు మార్పు చేయకుండా ఉండాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి చారుగుండ్ల వెంకట లక్ష్మీనరసింహారావు ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## ఎమ్మెల్యే మీద నమ్మకంతో దీక్షను

# విరమిస్తున్నాం- కిష్టారం గ్రామ ప్రజలు

సత్తుపల్లి, మార్చి 15 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామం వద్ద సైలో బంకర్ ను పూర్తి గా తొలిగించాలి అని 34 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీ మరియు బిసి కాలనీ ప్రజలు తో మాట్లాడి త్వరలో నే జిల్లా మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి, ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ద్వారా ప్రభుత్వం తో మరియు సింగరేణి సంస్థ అధికారులు తో చర్చించి అందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాము అని స్థానిక ఎమ్మెల్యే, మట్ట రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తెలియజేయగా కిష్టారం గ్రామ ప్రజలు రిలే నిరాహార దీక్షను విరమించారు. ఈ సందర్బంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శనివారం రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికీ స్వయంగా నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా కిష్టారం గ్రామ ప్రజలు మాట్లాడుతూ 34 రోజులు నడి రోడ్డు మీద ఎండలో రిలే దీక్ష చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే ఒక్క రోజు కూడా మా దగ్గర కు రాలేదు అని రెండు సార్లు ఓట్లు వేసి మోసపోయాము అని బహిరంగంగ మాట్లాడి



వారి ఆవేదన తెలియజేసారు. ఈరోజు కూడా సత్తుపల్లి ఎమ్మెల్యే మా సమస్యలు కోసం ప్రభుత్వం తో మరియు సింగరేణి అధికారులతో, ఖమ్మం జిల్లా మంత్రులతో మాట్లాడుతున్నారు అని తెలిపారు. మంత్రి తుమ్మల , ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ దయానంద్ విజయ్ కుమార్ మీద నమ్మకం తో హామీ తో దీక్ష విరమిస్తున్నాము అని తెలిపారు. మా కోసం పోరాటం చేస్తున్న డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ కీ కిష్టారం గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మండల,అధ్యక్షుడు దెబ్బెందుల సాయికుమార్ మాదిగ.

## కొత్తగూడెం ఆర్సి మార్చి 15 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.



జూలూరుపాడు మండల కేంద్రంలో సెంటర్ నందు, ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షలు ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి చే ప్రారంభించడం జరిగింది. కార్యక్రమాన్నికి చంగల గురునాథం మాదిగ, హాజరై మాట్లాడుతూ తెలం,గాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ రేవంత్ రెడ్డి, అసెంబ్లీ సాక్షిగా ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోవాలని, ఎస్సీల వర్గీకరణ చేసిన తర్వాతనే ఇప్పుడు ప్రకటించినటువంటి ఉద్యోగ ఎస్సీల వర్గీకరణ అమలైన తర్వాతనే డిమాండ్ చేస్తున్నా,,లేని పక్షంలో గౌరవ పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ, నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఉప కులాలను అన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం,కాకటి కృష్ణ మాజీ మండల్ అధ్యక్షుడు, చంగల నరసింహారావు, కాకటి నాగేష్, దేవరకొండ సుందరయ్య, జగన్ నాగరాజ్, మంద వికాస్, ఇష్టం రవి, దేవరకొండ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

# ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ రిపోర్టర్ 15మార్చ్ ( తెలంగాణ పత్రిక) ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ను కలెక్టరేట్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ , సంబంధిత అధికారులు మరియు కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజర్ తో డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో డ్రగ్ ఇన్స్పెక్టర్, లీగల్ మెట్రోలజీ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తాసిల్దార్లు మరియు కన్జ్యూమర్ వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘుమాదారి , తెలంగాణ కన్జ్యూమర్స్ అండ్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం కొత్తగూడెం, గూగులోతు బాలు తెలంగాణ కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్, మహమ్మద్ రియాజ్ , తెలంగాణ కన్జ్యూమర్ పోరం కొత్తగూడెం మరియు ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సంవత్సరం థీమ్ సానుకూల పర్యావరణ మార్పును నడిపించడంలో మరియు స్థిరమైన వినియోగ విధానాలను ప్రోత్సహించడంలో వినియోగదారుల ముఖ్యమైన పాత్రను హైలైట్ చేస్తుంది. మార్చి 15న ఏటా జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం, వినియోగదారుల హక్కుల గురించి అవగాహన పెంచడానికి మరియు న్యాయమైన, సురక్షితమైన మరియు స్థిరమైన మార్కెట్ పద్ధతుల కోసం వాదించడానికి ఒక వేదికగా పనిచేస్తుంది. పర్యావరణ బాధ్యత వైపు ప్రపంచవ్యాప్త ప్రోత్సాహానికి అనుగుణంగా, ఈ సంవత్సరం థీమ్ పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంలో మరియు దీర్ఘకాలిక స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో సమాచారం ఉన్న వినియోగదారుల ఎంపికల శక్తిని నొక్కి చెబుతుంది. ఈ సందర్భంగా కలెక్టర్ పౌర సరఫరాల శాఖ మాట్లాడుతూ, "సుస్థిర జీవనం అనేది ఒక బాధ్యత మాత్రమే కాదు, అవసరం. పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ఎంచుకోవడం, వ్యర్థాలను తగ్గించడం మరియు నైతిక మరియు స్థిరమైన పద్ధతులకు ప్రాధాన్యత ఇచ్చే బ్రాండ్లకు మద్దతు ఇవ్వడం ద్వారా మార్పును నడిపించే శక్తి వినియోగదారులకు ఉంది. సమిష్టి చర్య ద్వారా, మనం మరింత సమతుల్యమైన మరియు స్థితిస్థాపక భవిష్యత్తును సృష్టించగలము." ఈ సంవత్సరం వేడుక యొక్క ముఖ్యాంశాలు: 'వినియోగదారుల అవగాహన ప్రచారాలు. వారి కొనుగోలు నిర్ణయాల పర్యావరణ ప్రభావం గురించి



వినియోగదారులకు అవగాహన కల్పించడం. పర్యావరణ అనుకూల ఉత్పత్తి ప్రదర్శనలు'- స్థిరమైన ఉత్పత్తులను ప్రదర్శించడం మరియు బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడం. వర్క్షాప్లు మరియు చర్చలు స్థిరమైన జీవనం కోసం వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి నిపుణులు, పరిశ్రమ నాయకులు మరియు వినియోగదారులను నిమగ్నం చేయడం. వినియోగదారులు తమ పర్యావరణ పాదముద్ర గురించి మరింత స్పృహ పొందుతున్నందున, వ్యాపారాలు మరియు విధాన నిర్ణేతలు పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని మరియు వినియోగదారులకు వారి ఉత్పత్తులు మరియు సేవల స్థిరత్వం గురించి పారదర్శక సమాచారాన్ని అందించాలని కోరారు. "వినియోగదారులకు జ్ఞానం మరియు స్థిరమైన ఎంపికలతో సాధికారత కల్పించడం ఆరోగ్యకరమైన గ్రహం మరియు మరింత సమాన సమాజానికి మార్గం సుగమం చేస్తుంది," అని వినియోగదారుల ఫోరమ్ సభ్యులు మరియు కార్యకర్తలు అభ్యర్థించారు ఈ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం నాడు, మన గ్రహాన్ని రక్షించే మరియు రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తును భద్రపరిచే ఆలోచనాత్మక ఎంపికలు చేసుకోవడానికి మనమందరం కట్టుబడి ఉందాం. ఇట్టి సమావేశము లో కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు వినియోగ దారుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరినారు. కస్ట్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యుల అభ్యర్ధనలన్నిటికి అడిషనల్ కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలియపరిచినారు.

## ఘనంగా మాజీ పార్లమెంట్ సభ్యులు,

# నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

## ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా. రాఘవేంద్రరావు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మాజీ పార్లమెంట్ సభ్యులు నవ నాగేశ్వరరావు గారి పుట్టినరోజుని పురస్కరించుకొని పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద పాల్వంచ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్ మూర్తి.ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా లోక్ సభ ప్రతిపక్ష సభ నేతగా పార్టీ తరపున ప్రజల తరఫున పోరాడుతూ ఖమ్మం జిల్లాకు అభివృద్ధి ప్రదాతగా ఎనలేని సేవలు అందించారని కొని ఆడారు ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు పవన్ నాయక్ బీఆర్ఎస్వీ పాల్వంచ పట్టణం అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ ఆదినారాయణ లక్ష్మి అరుణ.సాదు తదితరులు పాల్గొన్నారు



# ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న కాంగ్రెస్

## - ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్స్ అప్రజా స్వామికం

## - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్




కొండపాక, మార్చి15, (తెలంగాణ పత్రిక): ప్రభుత్వ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేయడం అప్రజా స్వామి కమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబాటి బాలచందర్ గౌడ్ అన్నారు. శనివారం గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కొండపాక మండలంలో పత్రిక విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీలో నిలదీస్తుంటే జీర్ణించుకోలేక సస్పెండ్ చేశారని నిండు అవుతామని భయంతోనే ఇలాంటి చర్యలను ప్రభుత్వం పూనుకున్నట్టు విమర్శించారు. భారత రాజ్యాంగం మనకు కల్పించింద న్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారాని పేర్కొన్నారు. సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో సాగునీళ్ళు లేక రైతుల పంట లు ఎండిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక ఇలాంటి చిల్లర పనులకు ప్రభుత్వం పాల్పడుతున్నట్లు అంబాటి బాలచంద్ర గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెనుకబడిందని కాంగ్రెస్ అధికారంలో వచ్చాక రాష్ట్రంలో వందలాది మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. రోజుకో ఆత్మహత్య చేసుకున్న ప్రభుత్వం లో చలనం లేదని విమర్శించారు. ప్రజలకు కొట్టినట్లు అర్థమవుతుందన్నారు. ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడాన్ని ఖండిస్తూ వెంటనే సస్పెన్స్ ఎత్తివేయాలని, అసెంబ్లీలోకి వచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దోమల దుర్గాప్రసాద్ యాదవ్, కొండపాక పాక్స్ డైరెక్టర్ కాసర బోయిన కృష్ణమూర్తి, తిమ్మారెడ్డి పల్లె బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశిరెడ్డి మహిపాల్ రెడ్డి, పనుల కుమార్, ముద్దాపూర్, బిక్షపతి, చేన్న రమేష్, బుద్ధి ప్రశాంత్, మూడిగ రాజు,కిషన్ పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరిగేందుకు మంచి విద్యను,సలహాలు అందించాలి :జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 15:విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరిగేందుకు మంచి విద్యను, సలహాలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం బీబీనగర్ మండలంలోని జమీలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ సందర్శించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సపోర్ట్ ఎఫ్ ఎల్ ఎన్ఎపోగ్రామును ప్రారంభించారు. 0ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి సూచనలు , సలహాలు ఇవ్వడం ద్వారా వారికి అవగాహన కలిగి జ్ఞాపకశక్తి పెరిగి చదువులో ముందు ఉంటారన్నారు.విద్యార్థులకు కలెక్టర్ స్వయం గా పలు సలహాలు ఇస్తూ నేర్పించడం జరిగింది.తదుపరి రాకేష్ అనే విద్యార్థిని కలెక్టర్ మ్యాథ్స్ సబ్జెక్టు నుండి సూటి ప్రశ్న వేయగా మంచిగా సమాధానం చెప్పడంతో విద్యార్థి మ్యాథ్స్ లోచురుకుగా ఉన్నాడని రాకేష్ ను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.సంబంధిత పాల్గొన్నారు.

## గాయపడ్డ ఐడి పార్టీ కానిస్టేబుల్ ను పరామర్శించిన మట్టా, యుగంధర్



సత్తుపల్లి, మార్చి 15 (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి పట్టణం లో ఇటీవల మెట్ట ఆంజనేయ స్వామి గుడి వద్ద రాత్రి పూట ఒక చోరీ దొంగను పట్టుకునే క్రమంలో తీవ్ర గాయాలు ఐనా ఐడి పార్టీ సత్తుపల్లి పోలీస్ కానిస్టేబుల్ నరేష్ ని శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్ కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు. సత్తుపల్లి సీఐ ద్వారా జరిగిన సంఘటన ను తెలుసుకున్న అనంతరం ప్రాణాలకు తెగించి దొంగను పట్టుకున్న కానిస్టేబుల్ నరేష్ ని ఈ సందర్బంగా వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి,మాజీ కౌన్సిలర్ దూదిపాలా రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, మలిరెడ్డి మురళి రెడ్డి, కమల్ పాషా మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ మండల కేంద్రంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరావు జన్మదిన వేడుకలు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండమండలం ,రావికంపాడు గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గానుగపాడు సహకార సంఘం ఉపాధ్యక్షురాలు భూపతి ధనలక్ష్మి కేక్ ను కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూపతి ధనలక్ష్మి మాట్లాడుతూ..... కార్యకర్తలకు అండగా ఉండే మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పార్టీకి కార్యకర్తలకు అండగా ఉండే నామాలాంటి నాయకుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు , జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల నాయకులు మందా అనిల్, గౌడ సంఘం మండల నాయకులు కెక్కెర్ల వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ నాయకులు ధరావతులాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అక్రమ సస్పెన్షన్ నిరసిస్తూ నిరసన కార్యక్రమం



కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధి లోని దమ్మపేట సెంటర్లోని నిరసన కార్యక్రమం పాల్గొన్న. వనమా, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ నుంచి అక్రమంగా సస్పెన్షన్ గురైన మాజీ మంత్రి శ్రీ జగదీశ్వర్ రెడ్డి మద్దతుగా రేపు అనగా 15/03/25 ఉదయం 10:00 గంటలకు పాల్వంచలోని దమ్మపేట సెంటర్లో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. కావున యొక్క కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు అందరూ ఉదయం 10:00 గంటలకల్లా దమ్మపేట సెంటర్ కు చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.శ్రీ రాజు గౌడ్. బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు. శ్రీ పూసల విశ్వనాథం. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ మల్లెల శ్రీరామ్ మూర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

# యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు..

### కమ్యూనిటీ ఎడ్యూకేటర్ లక్ష్మీప్రసన్న

కొల్చారం/తెలంగాణ పత్రిక/ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని కమ్యూనిటీ ఎడ్యూకేటర్ లక్ష్మీప్రసన్న అన్నారు. శనివారం రోజు ఆమె మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి అంగన్వాడీ కేంద్రంలో నశాముక్త్ భారత్ అభియాన్ మిషన్ పరివర్తనలో భాగంగా మహిళలకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మత్తు మాయ అనేది గ్రామీణ ప్రాంతాలకు సైతం వ్యాపించిదని, ముఖ్యంగా యువత మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలను ముందుగా సంతోషం కోసం మొదలుపెట్టి, వాటికి వ్యసనంగా మారుతున్నారు. మత్తు పదార్థాలకు ఆలవాటు పడిన వారితో పాటు, వారి కుటుంబాలు సైతం రోడ్డున పడిన సందర్భాలు ఉన్నాయన్నారు. 25 ఏళ్ల లోపు యువత ఎక్కువగా వీటికి బానిసలు అవుతున్నారన్నారు. చాపకింద నీరులా వ్యాపిస్తున్న ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం నశాముక్త్ అభియాన్ భారత్ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో



పలుచోట్ల డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసి, మత్తు బానిసలకు, వాటి నుంచి విముక్తుని చేసి, కొత్త జీవితాలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. నర్సాపూర్లో సైతం డీ-అ డిక్షన్ కేంద్రం ఉందని, అత్యవసర అవసరమైతే 14446 టోల్ ఫ్రీ నంబర్కు కాల్ చేయాలని సూచించారు.అంగన్వాడీ టీచర్ శైలజ ్ వర్కర్ సౌందర్య ఆయా యువకుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

### -చిన్ననాటి స్నేహితుని ఔదార్యం -సూర్య ప్రకాష్ కి టీచర్ల అభినందనలు



పాలకుర్తి,మార్చి15(తెలంగాణ పత్రిక):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బమ్మెరలో స్కావెంజర్ గా పని చేయుచున్న రోడ్డ ఎల్లమ్మ భర్త రాములు ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది. శనివారం రోజు రాములు ఎస్ ఎస్ సి క్లాస్ మేట్ దర్దేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి గా పనిచేయుచున్న సూర్య ప్రకాష్ రాములు భార్య ఎల్లమ్మకి నగదు ఐదువేల రూపాయలను అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి , గిరిధర్ ,గూడూరు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శైలజ మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య గంటా రవీందర్ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గంటా రవీందర్ మాట్లాడుతూ... సూర్య ప్రకాష్ ఇలాంటి కార్యక్రమాలలో ముందు ఉంటారని కొనియాడడం జరిగింది. ఉపాధ్యాయులు సూర్యప్రకాష్ ని అభినందిచడం జరిగింది.

# మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

### గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 15,(తెలంగాణ పత్రిక): మహిళల భద్రత విషయంలో ఎప్పుడు అందుబాటులో ఉంటామని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం గౌరారం మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి అవగాహనా కలిపించారు. ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళల భద్రత మా ముఖ్య బాద్యతన్నారు. చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను, మహిళలను ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేసి తెలుపాలని సూచించారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డితో పాటు, గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్సై శ్రీరాములు, మహిళ కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేగా కాంతారావు,ఆదేశాలతో

# శ్రీ వనమా వెంకటేశ్వరరావు, పిలుపుమేరకు

### ఆర్ ఎస్ సూర్యపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్ రెడ్డి అసెంబ్లీ నుండి అక్రమ సస్పెండ్ కు నిరసనగా

కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :-శ్రీ కొట్టివెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి లోని మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంజీ రోడ్డుపై నిరసన తెలియజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఇటువంటి ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు సబబు కాదని టిఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండల్ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు గ మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ కుమార్ , మైనార్టీ అధ్యక్షులు ఎగ్బాల్ పాషా , ఎస్సీ సెల్ అధ్యక్షులుతుంపిరి ప్రసాద్ , మాజీ సర్పంచులు కోరం చంద్రశేఖర్ , తాడూరి రజాక్ , మాజీ వార్డ్ సభ్యులు శ్రీకాంత్ నాయక్ , మెరుపు రమేష్ , ఎర్రబడి శ్రీను , చిన్న , గోనె సురేష్, కోట రాంబాబు , రసూల్



, మరియు బిఆర్ఎస్ నాయకులు తాండ్ర నాగా బాబు,, టీ టైప్ మున్నీర్ , అజ్మీరా విజయ్ కుమార్ , తంబాల శ్రీనివాస్ , జి. శివ, పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జాతీయ

# ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం

### మానవత్వం చాటుకుందాం..మేమున్నామని చెయ్యందిద్దాం

పినపాక, మార్చి 15(తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం. సీతారాంపురం పంచాయతీ బొమ్మరాజు పల్లి గ్రామనికి చెందిన కొమరం బాలకృష్ణ ,(తండ్రి) కొమరం లలిత(తల్లి) జోష్ణ శ్రీ (అక్క) పినపాక మండలం, కొమరం లాస్య శ్రీ తల్లి కొమరం లలిత అనారోగ్యం కారణంగా ఐదు సంవత్సరాల క్రితం చనిపోవడం జరిగింది. ఒకటవ సంవత్సరం తరువాత కొమరం జోష్ణ శ్రీ 10 వ తరగతి చదువుతుండగా అనారోగ్యం కారణంగా కొమరం జోష్ణ శ్రీ చనిపోవడం జరిగింది. మార్చి 6వ తేదీన గురువారం కొమరం లాస్య శ్రీతండ్రి కొమరం బాలకృష్ణ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. తన తండ్రి కొమరం బాలకృష్ణ కర్మకాండలు చేయడానికి తన దగ్గర డబ్బులు లేవు. కొమరం లాస్య శ్రీ దాదాన్న కొమరం పొట్టయ్య 75 సంవత్సరాలు, నానమ్మ కొమరం ఆదిలక్ష్మి 65 సంవత్సరాల కురువృద్ధులు. కొమరం లాస్య శ్రీ దాదన్న, నానమ్మ ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. తన తండ్రి కొమరం బాలకృష్ణ దశదిన కర్మలకు డబ్బులు లేక సహాయం కోసం ఎదురు చూస్తుంది. అమ్మా.. .నాన్నా.. .అక్కా... ఒకరీ తర్వాత ఒక్కర్ని కోల్పోయిన ఈ చిట్టీ తల్లీ చేతిలో చిల్లి



గవ్వకూడ లేదు. తన తండ్రి కర్మకాండలకు దాతలు ఎవరైనా సహాయం అందిస్తారని ఎదురు చూస్తోంది. తెలంగాణ పత్రికలో వెలువడిన వరుస కథనాలకను సూసి జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు. 25Kgల బియ్యం, నిత్యవసర వస్తువులు అందిం చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర పినపాక మండల అధ్యక్షులు కొమరం శీను ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. కొత్తగూడెం క్లబ్ నందు నలజాల సుకుమార్-రామతులసి దంపతుల కుమార్తె విజయదుర్గ ప్రసూన వెడ్స్ కళ్యాణ్ చక్రవర్తి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.వైరా నియోజకవర్గం, జూలూరుపాడు మండలం, నరసాపురం గ్రామం నందు నాగా మల్లికార్జున్(లేటు) రమాదేవి కుమార్తె ప్రధానం వేడుకకు హాజరై నవ వధువును ఆశీర్వదించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఓబిసి పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు భాగం.మోహన్రావు , బొబ్బల. వెంకట్ యాదవ్,నాగా బిక్షపతి,నాగాశ్రీను, లింగయ్య యాదవ్ , ఎనుముల. గోపాలరావు , సాయిచందు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామీ వారి జయంతి సందర్భముగా రైటర్ బస్తీ, కొత్తగూడెం.శ్రీ ధర్మ శాస్తా ఆలయంలో ప్రత్యేక పూజలు




గంటి కృష్ణమూర్తి మాట్లాడుతూ స్వామి వారికి వుదయం నుండి వివిధ రకాల పండ్ల రసములు మరియు నెయ్యి,తేనె,పసుపు,కుంకుమ, విభూది మరియు పుష్పా భిషేకం,కనకాభిషేకం.. మొదలగు పూజలు చేయడం జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వాటి కరుణా కటాక్షములు. పొందినారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి శ్రీ కన్నెగంటి కృష్ణ మూర్తి, జక్కుల విజయ్ కుమార్,ఆలయ అర్చకులు శ్రీ అరుణానందా, భాస్కర్ శర్మ కార్యక్రమాన్ని విజయవం తంచేసినారు.

## సింగరేణి ప్రభావ సమస్యలపై సింగరేణి సీఎండిని కలిసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి, మార్చి 15 (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి సింగరేణి ప్రభావ సమస్యలు గురించి మరియు కిష్టారం గ్రామ ప్రజలు సమస్యలు మరియు కిష్టారం గ్రామం వద్ద గల సైలో బంకర్ వల్ల వచ్చే కాలుష్యం వల్ల గ్రామం లో మరణించిన వారి గురించి, గ్రామం లో వున్న ప్రజలు అనారోగ్య సమస్యలు గురించి, బాంబ్ బ్లాస్టింగ్ వల్ల కిష్టారం గ్రామం లో ఇల్లు ధ్వంసం ఐనటువంటి పరిస్థితులు గురించి శనివారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హైదరాబాద్ సింగరేణి సీఎండి ను కలిసి పూర్తి స్థాయిలో ప్రస్తుత పరిస్థితులను వివరించారు. సింగరేణి బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## మట్టా దయానంద్ పరామర్శ



సత్తుపల్లి, మార్చి 15 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణం, తుమ్మూరు రామారావు రోడ్ కు చెందిన నరుకుళ్ల సూర్యనారాయణ కి ఇటీవల ప్రమాదవశాత్తు భుజానికి ప్యాక్చర్ అవగా శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వారి నివాసం లో కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ కౌన్సిలర్ దూదిపాలా రాంబాబు, సీనియర్ నాయకులు మలిరెడ్డి మురళి రెడ్డి, కమల్ పాషా మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించిన ఎస్సై లింగారెడ్డి

పాలకుర్తి,మార్చి15(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల నందు ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాస్తున్న వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఎండలు తీవ్రంగా ఉండడంతో స్పందించిన పాలకుర్తి ఎస్ఐ లింగారెడ్డి పరీక్షలు వ్రాసిన అనంతరం విద్యార్థులు డిహైడ్రేషన్ కాకుండా ఉండటం కోసం పండ్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో డి ఐ ఈ ఓ జితేందర్ రెడ్డి, మరియు సీనియర్ లెక్చరర్ పోల్ రాజు, మరియు డిటి శంకర్, ఈ సందర్భంగా డి ఐ ఈ ఓ జితేందర్ రెడ్డి పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి ని అభినందించినారు.

# రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎన్యుమా రేషన్ చేయించి ఎకరానికి 50వేల నష్టపరిహారం అందించాలి- నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో- రిజర్వాయర్లు పూర్తి చేయడంలో విఫలం**



పాలకుర్తి,మార్చి 15(తెలంగాణ పత్రిక):ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంత మంది రైతులు నష్టపోయారు అని గుర్తించి ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని రాస్తారకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాగాసేవ చేస్తున్నామని కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళది స్తుందన్నారు. పాలకుర్తి లో ఉన్న రిజర్వాయర్ గత ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించిన నేడున్న ప్రభుత్వం పూర్తి చేయక పోవడం చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతులు ఇబ్బంది పడు తున్నారని. ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని. రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని. మార్చి నాటికి భూగర్భ జలాలు మరింత అడుగంటి పోయే ప్రమాదం ఉందని. దేవాదుల సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడం వల్ల రైతులకు శాపంగా మారింది అన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోకపోవడం వల్లనే రైతుల పంటలు ఎండిపోతున్న ఈ దుస్థితిఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఎండిపోయిన పంటలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని లేనియెడల రైతులను ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, వివిధ గ్రామాల నాయకులు పనికిరా భాస్కర్, నక్క రవి, సాయిలు, పి సాంబయ్య, కౌడగాని మల్లేష్, యాదనాల చిరంజీవి, మామిడాల సోమయ్య, సోమ నరసయ్య, టి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల రామచంద్రం సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశదినకర్మ**



పాలకుర్తి మార్చి 15(తెలంగాణ పత్రిక): చాకలి ఐలమ్మ మనవడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం దశదినకర్మ, సంతాపసభ పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి హాజరై, చిట్యాల రామచంద్రం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. చిట్యాల రామచంద్రం పాలకుర్తి గ్రామానికి ఎంతో సేవ చేసిన గొప్ప నాయకుడు. ఆయన ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. ఆయన నాయకత్వంలో పాలకుర్తి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగింది. ప్రజల మన్ననలను పొందిన నాయకునిగా ఆయన సేవలను గుర్తించాల్సిన అవసరం ఉంది. ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజే స్తున్నాను. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలుచిరస్మరణీయంగా ఉంటాయి. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉంది అని పేర్కొన్నారు.. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ.. చిట్యాల రామచంద్రం కాంగ్రెస్ పార్టీకి తక్కువ సమయంలోనే అత్యంత నమ్మకమైన నాయకుడుగా. ఆయన తన రాజకీయ జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేశారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన కృషి అమూల్యమైనది. ఆయన తన పదవికాలంలో రైతులు, కార్మికులు, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించారు. ఆయన లేనిలోటును భర్తీ చేయడం అసాధ్యం. కానీ, ఆయన చూపిన మార్గంలో కొనసాగడం ద్వారా, ఆయన ఆశయాలను సాకారం చేయడం ద్వారా నిజమైన గౌరవం అర్పించగలం. ఆయన కుటుంబానికి, మిత్రులకు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజా సేవలో ముందుండే నాయకులుగా యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఈ కార్యక్రమాన్ని స్వయంగా నిర్వహించడం ప్రశంసనీయమని రామచంద్రం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల , కులసంఘాల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని, రామచంద్రకి తమ అంజలి అర్పించారు.

# పశువుల అక్రమ రవాణా, గంజాయి నిర్మూలన పై కఠిన చర్యలు: ఎఎస్పీ శివం ఉపాధ్యాయ.

ఏటూరునాగారం మార్చి15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: గౌరవ ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి, ఐపీఎస్ ఉత్తర్వులమేరకుఏటూరునాగారం సబ్-డివిజన్ లో పశువుల అక్రమ రవాణాకు మరియు గంజాయి నిర్మూలన కి అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 2024 సంవత్సరములో అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై ఏటూరునాగారం సబ్-డివిజన్ లో 10 కేసులు నమోదు చేసి 162 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగింది. ఇట్టి 10 కేసులలో 42 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. కాగా ఈ సంవత్సరం అనగా 2025 లో జనవరి 1 నుండి నేటి వరకు అక్రమంగా పశువులను తరలిస్తున్న వారి 10 కేసులు నమోదు చేసి అట్టి 10 కేసులలో 26 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి 10 కేసులో 169 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగింది. గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించి ఏటూరునాగారం సబ్-డివిజన్ లో 2024 సంవత్సరంలో మొత్తం 10 కేసులు నమోదు చేసి 13,74,825 విలువ కలిగిన 48.05 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది, ఇట్టి 10 కేసులలో మొత్తం 38 మంది నేరస్తులు పాల్గొనగా 37 మంది నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు. 2025 సంవత్సరం జనవరి నుండి నేటి వరకు 01 కేసు నమోదు చేసి 63,000 విలువ కలిగిన 2.547 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగిందని, ఇట్టి 01 కేసులో మొత్తం (04) నలుగురు నేరస్తులు పాల్గొనగా వారిలో (03) ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు. గంజాయి రహిత సమాజం కోసం ఏటూరునాగారం సబ్ - డివిజన్ పోలీస్ అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. హై స్కూల్ స్థాయి నుండి డిగ్రీ కాలేజీ స్థాయి వరకు మరియు ఏటూరునాగారం సబ్-డివిజన్ లో అన్ని గ్రామాల వారీగా గంజాయి నిర్మూలన కోసం "యాంటీ డ్రగ్ వారియర్స్" పేరుతో ప్రత్యక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, వాటిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది. ఏటూరునాగారం సబ్-డివిజన్ లో ఎఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి వరకు అందరూ పోలీస్ అధికారులు ప్రభుత్వ, ప్రవేటు హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలలో ఉన్న అధ్యాపకుల సహాయంతో



అక్కడికి నేరుగా వెళ్లి గంజాయి నిర్మూలన పై విద్యార్థిని, విద్యార్థులలో అనేక అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము. గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా కోసము సబ్-డివిజన్ మరియు జిల్లా స్థాయిలో యువత కి వాలీబాల్ టోర్నమెంట్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుమారు రెండు వేల మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు. ఏటూరునాగారం సబ్-డివిజన్ పరిధిలో గంజాయి కేసులో ఉన్నటువంటి పాత నేరస్థులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయడం జరిగింది, నిరంతరం వారిపై నిఘా పెంచడం జరుగుతుంది. ఏటూరునాగారం సబ్-డివిజన్ లో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలతోప్రదేశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిత్యం తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇటువంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి గంజాయి నిర్మూలన కోసం ములుగు పోలీసు ఎనలేని కృషి చేస్తుంది అని తెలియజేయడం జరిగింది. ప్రజలకు హాని కలిగించే గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా గురించి ఎవరి వద్ద అయినా ఖచ్చితమైన సమాచారం ఉంటే పోలీస్ శాఖకు వెంటనే డయాల్ 100కి గాని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి గాని కాల్ చేసి సమాచారం తెలియజేయాలనీ ప్రజలను కోరుకుంటూ, అలాంటి నేరస్థులపై పోలీసులు తప్పకుండ కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ జేయడం జరుగుతుంది. ఏటూరునాగారం సబ్ - డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం సమర్ధవంతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులను ములుగు ఎస్పీ డా. శబరీష్.పి, ఐపీఎస్ అభినందించడం జరిగింది.

# మాదిగల సహనాన్ని పరీక్షిస్తున్న రేవంత్ రెడ్డి

**- సిఎంపై మాదిగల మరో పోరాటం తప్పదు- ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాసన్ మాదిగ**



ధర్మసాగర్ మార్చి 15 (తెలంగాణ పత్రిక):ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష ఏడవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి విచ్చేసి మాట్లాడుతూ మాదిగల సహనాన్ని రేవంత్ రెడ్డి పరీక్షిస్తున్నాడని సీఎంపై మాదిగలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని సీఎం పై మాదిగల మరో పోరాటం తప్పదని అన్నారు.

ఈ దీక్షకు మద్దతుగా బైరపాక ప్రభాకర్ మాదిగ టీడీపీ నియోజకవర్గ నాయకులు పిట్టల శ్రీనివాస్ వరంగల్ పార్లమెంట్ నాయకులు విచ్చేసి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరఫున తమ పూర్తి మద్దతు ఎప్పటికీ ఉంటుందని సీఎం రేవంత్ మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా మాదిగలను మోసం దగా చేయడం జరుగుతుందని ఇప్పటికైనా తక్షణమే ఉద్యోగ నియామక ఫలితాలను నిలిపివేసి ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి వర్గీకరణతో కూడిన నియామకాలను చేపట్టి మాదిగల మన్ననలను పొందాలని లేకుంటే రేపు స్టేషన్ఘన్పూర్ లో జరుగు సభకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ పై స్పష్టమైన వైఖరి తేల్చకపోతే తెలుగుదేశం పార్టీ తరఫున మేము సైతం మాదిగల న్యాయమైన డిమాండ్ కోసం వివిధ రూపాలలో సీఎం సభలో నిరసన తెలియజేసి సీఎంను అడ్డుకుంటామన్నారు

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాదాసి అబ్రహం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎం జె పి ఎస్ మాదిగ జర్నలిస్టు ఫోరం సంఘ నాయకులు ఇసంపల్లి రమేష్ మాదిగ కొట్టే లెనిన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సంద్ర సందీప్ కన్యాపోగుల నితిన్ కుమార్ నక్క రమేష్ మాదిగ గంగారపు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫాదర్ ఆగస్తో కొలంబో జయంతి



ధర్మసాగర్ మార్చి 15 (తెలంగాణ పత్రిక): జన బాంధవుడు విద్యాదాత పేదల పెన్నిధి దైవం మానుష్య రూపేనా అనే మాటకు ప్రతిరూపం తన జీవితాన్ని సేవకే అంకితం ఇచ్చిన ఫాదర్ ఆగస్తో కొలంబో జయంతి వేడుక శనివారం వికేఎస్ ఎఫ్ సి టి ఫాతిమా నగర్ కార్యాలయంలో బైరపాక ప్రభాకర్ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంబైరపాక ప్రభాకర్ మాట్లాడుతూఫాదర్ కొలంబో జన్మదినం మనందరం జరుపుకోవడం ఆనందదాయకమని ఇటలీలో జన్మించి ఇండియాలోని వరంగల్ మేత్రాసనంలో తన సేవలను మనకు అందించడము నిజంగా దేవుడు పంపిన దూతగా అభివర్ణించవచ్చని ఆయన చేసిన అనేక సంక్షేమ పథకాలు విద్య కోసము ఎల్కేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు ఇంటర్, డిగ్రీ ,పీజీ, ఇంజనీరింగ్ ,మెడికల్ కాలేజీ ఐటిఐ ,విద్యాలయాలు స్థాపించారని పేదలకు విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారని పేదలకు ఉపకార వేతనాలు అందించారని పేదలకు వైద్యం కోసం ఆసుపత్రులు కట్టించారని ఉచితంగా వైద్యాన్ని అందించారని పేదల జీవితాన్ని బాగు చేయాలని కుట్టు అల్లికల ద్వారా ఎంబ్రాయిడరీ ద్వారా పేద మహిళలకు ఉపాధి కల్పించారని ఇలా అనేక పథకాలు స్థాపించిన ఆ మహనీయుని జన్మదినం మన అందరి ఇంట పండుగ దినముగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి కె ఎస్ ఎఫ్ సి టి కార్యాలయ సిబ్బంది టి జ్యోతి వై సుగుణ పి రాజేష్ యుగంధర్ బి కనక స్వామి జి రమేష్ కె శ్రీనివాస్ ఎం రాజు కెసురేష్ పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించలంచినజిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు



ఏటూరునాగారం(ములుగు) మార్చి15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెండ్ పై తీవ్రంగా ఖండించారు. హేయమైన చర్యకు నిరసన తెలిపే స్వేచ్చను కూడా కోల్పోయమన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి,ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చకుండా బిఆర్ఎస్ పార్టీ పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడంసిగ్గుచేటని,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం కాకపోయినా జిల్లాకు మంత్రి పదవి రావడంతో సంతోషించామని,కానీ జిల్లాలో అక్రమ సంపాదనే ధ్యేయంగా కాంట్రాక్టు పనుల పేరుతో 33 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. తూ తూ మంత్రంగా సున్నం,తలుపు పెట్టిన పనులకు కూడా భారీగా బిల్లులు చెల్లించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇంకా మాట్లాడుతూ గోదావరి కరకట్ట పనులు చేపట్టకుండా ప్రజలనుమభ్యపెడుతున్నారని, మంత్రి అయిన తర్వాత సీతక్క ములుగు జిల్లాకు ఏం చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కు కేసీఆర్ చొరవ చూపిస్తే,ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తోందని అన్నారు. మిర్చి రైతుకు 25 వేయిలు మద్ధతు ధర అందించాలని డిమాండ్ చేశారు.

# మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా జక్కి శ్రీకాంత్



వర్ధన్నపేట, మార్చి 15 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో కాన్షిరాం జయంతి సందర్భంగా వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మార్చి 15వ తారీఖు నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం కోసం మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కో కన్వీనర్ గా కంజర్ల మహేష్, వల్లందాస్ కుమార్, మరి పట్ల అంజయ్య, మామిండ్ల చెన్నయ్య యాదవ్, ఎరెల్లి శ్రీనివాస్, తాటికాయల వివేకానంద, మారపల్లి ఎల్లయ్య, చిన్న రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల జీవిత చరిత్రలను వారి ఆశయాలను వారి పోరాట స్ఫూర్తిని గ్రామ గ్రామాన ప్రచారం చేసి గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాధికార లక్ష్యంతో ముందుకు వెళుతుందని కమిటీ కన్వీనర్ జక్కి శ్రీకాంత్ తెలియజేశారు. ఈ సందర్భంగా మాదిగల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మాట్లాడుతూ ఈ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మహనీయుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు

# జోరుగా సాగుతున్న నాటు సారా అమ్మకాలు. కనుమరుగైన అధికారుల పర్యవేక్షణ

ఏటూరునాగారం మార్చి15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునాగారం మండలంలో పలు గ్రామాల్లో ఏ గల్లీలో చూసిన,ఏ వాడలో చూసిన సాయంత్రం అయినది అంటే గుప్పుమంటున్న గుడుంబా అమ్మకాలు, ముసలి,యువత వయస్సుతో సంబంధం లేకుండా నాటు సారా సేవించడంతో కల్తీ సారాయితో క్షీణిస్తున్న ఆరోగ్యం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డు పడిన ఎన్నో కుటుంబాలు సాయంత్రం అయినది అంటే అధికంగా నాటు సారా సేవించి రోడ్డు మీదనే నిద్రి స్తున్న గుడుంబా బాబులు. కల్తీ సారా తయారు చేస్తున్న కొంతమంది వ్యక్తులు పసర, గోవిందరావుపేట నుండి అర్ధ రాత్రి,తెల్లవారుజామున వచ్చి గ్రామాల్లో గూడంబ తెచ్చి పోస్తున్నారు, కూత వేటు దూరంలో ఉన్న మండల కేంద్రంలో సరిగా పర్యవేక్షించనిఆబ్కారీ శాఖ అధికారు లు,తూ,తూ మంత్రంగా తనికీలు దొరికిన వారిని పట్టుకున్నామ నడం కానీ ఒక్కరూ దాఖలు కూడా లేవు,సాయంత్రం పూట గ్రామాల్లో తనికీలు నిర్వహించి నాటు సారాయి అమ్మకాలను నివారించి,కల్తీ సారాయి ని నివారించి



,గుడుంబా అమ్ముతున్నవారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని, ఇతర ప్రాంతాల గుడుంబాని సరఫరా చేస్తున్నవారిని పట్టుకొని వారి మీద కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# రణరంగంగా మారిన కొమ్మాల జాతర

**- కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ- చిలికి చిలికి గాలివానగా మారింది-దుగ్గొండి మండలం గిర్నిబావిలో పోలీసుల లాఠీచార్జి..- పోలీసుల వైపల్యంతోనే అమానుష సంఘటన- బిఆర్ఎస్ కార్యకర్తలపై లాఠీచార్జి.-చరిత్రలో మొదటిసారి కొమ్మాలలో లాఠీచార్జి..**







నర్సంపేట మార్చి 15 (తెలంగాణ పత్రిక) కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర రణరంగంగా మారింది.ప్రతీయేట రాజకీయ బలనిరూపణగా సాగే రాజకీయ ప్రభబండ్ల పోరులో లాఠీచార్జికి దారితీసి చరిత్ర సృష్టించింది.వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరలో నర్సంపేట నియోజకవర్గం నుండే వందలాది ప్రభబండ్లు వస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ప్రధాన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య జరిగిన రాజకీయ ప్రభబండ్ల నిరూపణ కోసం నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల ప్రభ బండ్లు దుగ్గొండి మండలంలోని గిర్నిబావి గ్రామంలో నుండి వెళ్ళాల్సిఉంటుంది.ఐతే ముందస్తుగానే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమీక్షలు జరిపారు.హెూలీ పండుగ రోజు శుక్రవారం సాయంత్రం అన్ని మండలాల నుంచి బయలుదేరిన కాంగ్రెస్, బిఆర్ఎస్,సిపిఎం, ఎంసిపిఐ(యు),భాజపా ప్రభబండ్లు శనివారం ఉదయం 10 గంటల వరకు గిర్నిబావికి చేరుకున్నాయి.ఐతే ముందుగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభబండ్లు శనివారం ఉదయం 11 గంటల వరకు గిర్నిబావి గ్రామం నుండి బయలుదేరి కొమ్మాల జాతరకు బయలుదేరాల్సి ఉన్నది.కాగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రతీ ప్రభబండి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.పోలీసుల సూచనల మేరకు ఉదయం 11 తర్వాత బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రభబండ్లు చేరుకున్నాయి.ట్రాఫిక్ విఫలం కావడంతో మధ్యానం 2 గంటలు ఐనా కాంగ్రెస్ పార్టీ ప్రభబండ్లు అక్కడే ఉండడంతో ఆగ్రహించిన బిఆర్ఎస్ నేతలు పోలీసులకు పిర్యాదులు చేశారు. ట్రాఫిక్ క్లియర్ చేయలేకపోవడం ఒకవైపు ఉండగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన బండ్ల పట్ల నిర్లక్ష్యపు వ్యవహారం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య తేలికపాటి వాగ్వాదం జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు ఆ పార్టీకి చెందిన కలర్ ను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై చల్లడంతో కోపోద్రుకతతో ఘర్షణకు దారితీసింది. వెంటనే పోలీసులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై విచక్షణ రహితంగా లాఠీచార్జి చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై కూడా సల్ప లాఠీఛార్జి చేశారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన కాట్ల భద్రయ్య,కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి,ఆరే శ్రీనివాస్ రెడ్డి మోడెం విద్యాసాగర్ గౌడ్ లతోపాటు పలువురికి గాయాలయ్యాయి. దీంతో ఘర్షణ తారస్థాయికి చేరి గిన్నిబావిలో రణరంగం ఏర్పడి ఏం జరుగుతుందో తెలియలేని పరిస్థితి నెలకొన్నది. కాగా రెండు ప్రధాన రాజకీయ పార్టీలు కావడంతో నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ గొడవను సర్దుమరిగేందుకు పలువిదాల ప్రయత్నాలు చేసినప్పటికీ తాత్కాలికంగా ఆయా పార్టీల శ్రేణులు ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఘర్షణ మరింత పెరిగే అవకాశం ఉండడంతో ఏసిపి కిరణ్ కుమార్ వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ గిర్నిబావికి చేరుకున్నారు. మరింత బలగంతో రంగంలోకి దిగిన డిసిపి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా ట్రాఫిక్ క్లియర్ చేస్తూ జాతర వరకు ప్రభ బండ్లలను పంపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినటువంటి పోలీస్ శాఖ అధికారులు ఆ పార్టీ నాయకుల చెప్పులు మోస్తూ గులాంగిరి చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర గత కొన్ని దశాబ్దాలుగా ఇలాంటి గొడవలు లాటి చార్జీలు జరగలేదని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులపై పోలీస్ అధికారులు లాఠీ చార్జ్ చేయడం అమానుషం అని ఆయన పేర్కొన్నారు. పోలీసుల



లాఠీచార్జి తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుకు చేసిందని అదే తరహాలో పోలీసులు వాటర్ కేన్స్ ప్రయోగం చేయడం,కాల్పులు జరుపడానికి కిందిస్థాయి పోలీసులకు ఆర్డర్స్ జారీచేయడం అమానుషం అని పెద్ది ఆవేదన వ్యక్తం చేశారు.లాఠీచార్జీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రధాన కారణమని మాజీ ఎమ్మెల్యే ఆరోపించించారు .ఎసిపి కిరణ్ కుమార్ ను సస్పెండ్ చేసి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కొమ్మాల జాతర ప్రభబండ్ల నేపథ్యంలో పార్టీ శ్రేణులపై పోలీసుల లాఠీచార్జిని నిరసిస్తూ రోడ్డుపై మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్, సుంకరి సంతోష్ రెడ్డి, ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు కలిసి ప్రధాన రహదారిపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిరసన తెలిపారు.

## ప్రశాంత మనసుతో పరీక్షలు రాయాలి.. కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు యాదవ రెడ్డి



(బంగాళ పత్రిక) నెల్లికుదురు మార్చి 15: ఏకాగ్రతతో కూడిన ప్రశాంత మనసుతో పరీక్షలు రాయాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి అన్యువల్ ఎగ్జామ్స్ కు హాజరయ్యే టెన్త్ స్టూడెంట్స్ కు సూచించారు.వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ఆలేరు, మునిగలవీడు హై స్కూల్ కి చెందిన 10వ,తరగతి విద్యార్థులకు ప్యాడ్ లు,పెన్స్,పెన్సిల్స్ ఎం ఈ ఓ రామదాస్,హెచ్ఎం స్వప్న,లతో కలిసి శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన వేం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,హెచ్చు వెంకటేశ్వర్లు, కోరె శ్రీనివాస్,సుందర్ నాయక్, నాగరాజు,జగన్,ప్రవీణ్,వెంకటేష్,మంద రవి,యాకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుర్తించి కూపన్స్ ఇవ్వండి.. సిపిఎం నిరసన.తహసిల్దార్ కు వినతి




(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 15: ఇండ్ల నిర్మాణాలకు ఇసుక తీసుకురావడానికి అనుమతించాలని కోరుతూ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో శనివారం సిపిఎం నిరసన తెలిపింది.అనంతరం ఈ మేరకు తహసిల్దార్ కోని చింతల రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ.. ఇసుక లేకపోవడంతో ఇండ్ల నిర్మాణాలు ఆగిపోయి భవన నిర్మాణ కార్మికులు,తాపీ మేస్త్రీలు వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నిర్మాణ ఓనర్లను గుర్తించి ఇసుక కూపన్లు ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్,తోట నరసయ్య,యాకయ్య,పుల్లయ్య, మంగ్య,వెంకన్న, బిక్షపతి,ఎల్లయ్య,బత్తిని వెంకన్న లక్యా సక్రు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ టెక్నాలజీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



వర్ధన్నపేట, మార్చి 15 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండలం గోపనపల్లి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ (%ూ×%) టెక్నాలజీ తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి అన్నారు. గోపనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరకు గోపనపల్లి ఉన్నత పాఠశాల లోని కంప్యూటర్ ల్యాబ్ లో ఏర్పాటు చేయబడిన ఏ ఐ టెక్నాలజీ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టెక్నాలజీ రంగంలో ఏ ఐ టెక్నాలజీ అనేది ఒక విప్లవమని అభివృద్ధి చెందిన దేశాలన్నీ ఏ ఐ టెక్నాలజీని వినియోగిస్తు అభివృద్ధిలో ముందుకుపోతున్నాయని ఈ తరుణం లో టెక్నాలజీ నీ గోపనపల్లి పాఠశాల విద్యార్థులకు అందించడం అభినందనీయమని అన్నారు. జిల్లావ్యాప్తంగా 11 పాఠశాలల్లో ఈ తరగతులు ప్రారంభమయ్యాయి అని పర్వతగిరి మండలంలో గోపనపల్లి ప్రాథమిక పాఠశాల ఎంపిక అయినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ. భిక్షపతి, గోపనపల్లి ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పురుషోత్తమరావు ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శేషమ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన కృత్రిమ మేధస్సు ఆధారిత విద్యా బోధన

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలో, శనివారం రోజున కృత్రిమ మేధస్సు ఆధారంగా, ( ఏ ఐ ) ఫ్యూచర్ లెర్నెస్ కు, స్టేట్ పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా, ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేయుటకు, విద్యాశాఖ నూతన కృత్రిమ మేధస్సు ఆధారిత విద్య బోధన ను ప్రారంభించడంలో భాగంగా, జడ్.పి.హెచ్.ఎస్ మచ్చర్ల హైస్కూల్ నందు, డిఈఓ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ. ఆజాద్ చంద్రశేఖర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, గూడూరు ఎంఈఓ జింజిరాల రవికుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ మంగీలాల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఈసంపల్లి ప్రభాకర్, ఏ ఐ ఆర్, పి.మండల వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయులు ఇస్లావత్ చందా, సిఆర్పి జితేందర్, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాకులమర్రి

మంగపేట,మార్చి,15( తెలంగాణ పత్రిక)మంగపేట మండలంలో బిఅర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు శనివారం వివిధ కార్యక్రమాలతో పాటు పలు బాధిత కుటుంబాలను కలసి ఓదార్చారు వాడగూడెం మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు వాసం కృష్ణ మూర్తి కుమారుడైన వాసం చరణ్ (16%ని% ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అలాగే కొత్తమల్లూరు గ్రామనీకి చెందిన గ్రామ మహిళా అధ్యక్షులు పెనుగుర్తి సరిత వాళ్ళ మేనమామ పుణ్యం గోవర్ధన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అదేవిధంగా కమలాపురం గ్రామానికి చెందిన తలపనేని పద్మారావు తిరుమల రావుల తండ్రి తలపనేని రాఘవయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అదే విధంగా బాలన్నగూడెం గ్రామనీకి చెందిన దన్నూరి పోతారాజు కుమారుడు సాయికుమార్ ఇటీవల తాడ్వాయి మండలంలో రోడ్డు ప్రమాదంలో ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ఓదార్చి అలాగే మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎడ్లపెల్లి నర్సింహారావు నూతన గృహం నిర్మించుకోగ వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో



కుడుముల లక్ష్మి నారాయణ పోరిక గోవిందా నాయక్ తోట రమేష్ తాటి కృష్ణ కాకులమర్రి ప్రదీప్ రావు కర్రీ శ్యాంబాబు కొమరం రాంమూర్తి గుండేటి రాజు యాదవ్ బడిశా నాగరమేష్ కొమరం ధనలక్ష్మి కాడబోయిన నరేందర్ చిట్టీమల్ల సమ్మయ్య చల్లగురుగుల తిరుపతి చిలకమర్రి రాజేందర్ పూజారి శ్రీను చదలవాడ సాంబశివరావు ఉడుగుల శ్రీనివాస్ తుక్కని శ్రీనివాస్ యాగ్గడి అర్జున్ పొదెం రాంబాబు నిమ్మగడ్డ ప్రవీణ్ మునిగాల నరేష్ పూజారి సతీష్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి పాలుగోన్నారు.

## గిర్ని బావి వద్ద కాల్పులు జరగలేదు : వరంగల్ సిపి ప్రీతి సింగ్




వరంగల్ జిల్లా మార్చి 15 (తెలంగాణ పత్రిక) కొమ్మాల జాతర సందర్భంగా గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లును వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమంలో కొంత వ్యక్తులు మంది అత్యుత్సాహం ప్రదర్శించడంతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా సదరు ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్లను తరలించే వారి మధ్య తోపులాట మాత్రమే జరిగింది. అంతేకాని ఈ సంఘటన లో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదు. కొన్ని ప్రచార మధ్యామాల్లో ఈ సంఘటన లో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు. ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టిన, వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

## బహుజన రాజ్యాధికార పితామహుడు కాన్షిరాం ఆశయాలను కొనసాగించాలి

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలి

వర్ధన్నపేట, మార్చి 15 (తెలంగాణ పత్రిక) వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కాన్షిరాం జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యతతో బహుజనులకు రాజ్యాధికారాన్ని తీసుకొచ్చిన గొప్ప నాయకుడు కాన్సిరాం అనే ఆయన ఆశయంతో బహుజనులు రాజ్యాధికారాన్నిసాధించాలని అన్నారు. ఈ దేశంలో అణగారిన వర్గాలు రాజ్యాధికారం చేపట్టాలని పోరాడివి ఓట్లు మావి సీట్లు మీవా అనే నినాదంతో ఉత్తరప్రదేశ్లో నాలుగు సార్లు ఒక దళిత మహిళను ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షరామ్ గారిని అలాంటి నాయకుడు చేసిన సేవ ఎంతో గొప్పదని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాదిగల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి



శ్రీకాంత్, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్, ఎమ్మార్పీఎస్ పొలిటి బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్, ప్రజాపార్టీ రాష్ట్ర నాయకులు మల్లెపాక చంద్రమౌళి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, అంబేద్కర్ సంఘం నాయకులు దాసరి బాబు, రాజు, శ్రీనివాస్, పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

వరంగల్ జిల్లా మార్చి 15 (తెలంగాణ పత్రిక) హనుమకొండ చౌరస్తాలోని రామకృష్ణ హాస్పిటల్ లో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హన్మకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ సభాధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బొట్ల బిక్షపతి మాదిగ పాలడుగు శ్రీనివాస్ మాదిగలు హాజరయ్యారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు బొట్ల బిక్షపతి మాదిగ పాలడుగు శ్రీనివాస్ మాదిగల మాట్లాడుతూ రాష్ట్రంలో వర్గీకరణ జరిగినందుకు సంతోషంగా ఉన్నామని అన్నారు. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొదటి రాష్ట్రంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము చేసినందుకు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ, మాదిగలకు న్యాయం ప్రభుత్వ పరంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలకు కృతజ్ఞత తెలియజేశారు. మాదిగల ను అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ . కాంగ్రెస్ పార్టీతోనే ఏదైనా సాధించవచ్చు . కాంగ్రెస్ పార్టీకి మాదిగల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని. మాదిగల ముఖ్య నాయకులతో చేసిన కార్యక్రమం విజయవంతం



చేసినందుకు మాదిగ నాయకులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు రణధీర్ మాదిగ వినయ్ మాదిగ శ్వేత మాదిగ సుధాకర్ మాదిగ మేరీ మాదిగ శనిగారపు అనిత మాదిగ రాములు మాదిగ వీరేశం మాదిగ కన్నారపు పరుశురాములు మాదిగ బొల్లంపల్లి శ్రీనివాస్ బందారపు లక్ష్మయ్య మేకల కృష్ణ రోడ్ల మురళీకృష్ణ పి.విక్రమ్ తదితర మాదిగ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూగూరు చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇరుపా శ్రీనివాసరావు







వెంకటాపురం( తెలంగాణ పత్రిక) మార్చి 15 నూగురు చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇరుప శ్రీనివాసరావు మరియు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భద్రాచలం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అటవీశాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం జరిగింది. మరియు వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు మరియు ములుగు జిల్లా టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ కిరణ్ కుమార్ వర్మ,,భద్రాచలం నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ రావుల నరేంద్ర కుమార్ (నాని ), కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి మల్ల దేవ సహాయం కాంగ్రెస్ నాయకులు యాసం రమేష్ కోకిల మల్లికార్జున పాల్గొని అభినందనలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రైతులు మహిళలు మార్కెట్ కమిటీ నెంబర్లు వాజేడు వెంకటపురం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని సందర్శించిన తహసిల్దార్ రాజేష్..

## - పనుల నిలుపుదలకు ఆదేశం..నిర్మాణం చేపడితే కూల్చేస్తామని హెచ్చరిక..-సర్వే చేసి హద్దులను కేటాయిస్తాం..-సర్వే నంబర్ 121 లోని ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలి- అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి -భూ పోరాట కమిటీ-రాంనగర్




నర్సంపేట మార్చి 15 ,తెలంగాణ పత్రిక నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డుకు గల సర్వే నంబర్ 121 లోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాన్ని తహసిల్దార్ రాజేష్ నిలుపుదల చేశారు.121 సర్వే నంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని మొత్తంగా సర్వే చేసి హద్దులను కేటాయిస్తామని చెప్పారు.పట్టణ రాంనగర్ భూ పోరాట కమిటీ ఫిర్యాదు మేరకు సందర్శించిన తహసిల్దార్ అక్రమ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం ఎలా చేపడతారు అంటూ అక్రమదారులను ప్రశ్నించారు.వెంటనే నిలుపుదల చేయాలని పనులను చేపట్టినట్లయితే కూల్చేస్తామని ఎమ్మార్వో హెచ్చరించారు.ఈ సందర్భంగా భూ పోరాట కమిటీ బృందం తాహసిల్దార్ కు భూమి స్థితిగతులను వివరించారు. భూ పోరాట కమిటీ అధ్యక్షులు మంద ప్రకాష్ గతంలో చేపట్టిన సర్వే ప్రజలను తహసిల్దార్ కు అందజేశారు. నాలుగు ఎకరాల స్థలంలో 1.30 ఎకరం భూమి ఖాళీగా ఉందని ఈ సర్వేలో తేలిందని చెప్పారు. ప్రధాన రహదారి పక్కన 11 స్థలం తో పాటు దాని వెనక ఉండబడిన 20 గుంటల పోరంబోకు భూమి, మరో 20 గుంటలు స్థలం ఉందని తెలిపారు.ఇందులోని కొంత భాగం భూమిని అంబేద్కర్ భవన్ కు కేటాయించబడిందని గుర్తు చేశారు. ఇటీవల ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమంగా నిర్మాణాలను చేపట్టారు. 2010 నుంచి 2016 వరకు రాంనగర్ చెందిన దళితులు నాడు 4.06 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు గుడిసెలు వేసి నివసించాము. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇళ్లస్థలాలు ఇస్తామని నాడు అధికారులు హామీ ఇచ్చారు. దీనిపై దళితులపై నాడు కేసులు కూడా పెట్టి అధికారులు జైలుకు పంపించారు అని ఎమ్మార్వోకు వివరించారు.ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని నాటి కలెక్టర్ ను కోరగా 2011 లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వాకటి కరుణ ఆధ్వర్యంలో సర్వే చేపించి ప్రభుత్వ భూమిగా హద్దులను పాతారు. కొంతకాలం తర్వాత ఇట్టి హద్దులను కొంతమంది అక్రమ దారులు తొలగించి మరల ఆక్రమించారని తెలిపారు. దీనిపై అధికారులకు అనేక దఫాలుగా ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందన్నారు. రెండు రోజుల నుంచి బానోతు లక్ష్మణ్ నాయక్ అనే వ్యక్తి వ్యాపార సముదా యాన్ని నిర్మాణం చేస్తున్నాడు. సర్వే 121లో 30 ఏళ్ల క్రితం బిపిసిఎల్ పంపిణీ చెందిన పెట్రోల్ పంపు కోసం నాడు 11 గుంటల స్థలాన్ని రెవిన్యూ అధికారులు లీజ్ కు ఇవ్వడం జరిగింది. 20 ఏళ్ల క్రితమే పెట్రోల్ బంకు మూతబడింది. ఈ కంపెనీకి చెందిన పెట్రోల్ పంపులీజ్ అగ్రిమెంట్ గడువు కూడా ముగిసిందని పేర్కొన్నారు. అప్పటినుంచి ఇట్టి భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. ఇదే భూమిలో కొందరు వ్యాపార సముదాయంగా నిర్మాణం చేపట్టడానికి హద్దులు పాతి విక్రయించినట్లు తెలిసిందని నిర్మాణం చేస్తున్న వ్యక్తిని తాము అడగగా ఇట్టి భూమిని తాను కొనుగోలు చేశానని చెబుతున్నాడని వారు వివరించారు. వెంటనే అక్రమ నిర్మాణాన్ని తొలగించి పిఓటీ 1976 ప్రకారం భూమిని స్వాధీన పరుచుకొని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, లేదా ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడేలా ఇవ్వాలని భూ పోరాట కమిటీ సభ్యులు మంద ప్రకాష్, వేల్పుగొండ రాజు, గనిపాక సంజీవ, ఈదుల స్వామి, మాదాసి స్వామి, మాదాసి కృష్ణ, బొచ్చు భాస్కర్, మాదాసి బాబులు ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రభుత్వంపై పెద్ది ఫైర్..

## - కొమ్మాల జాతర నిర్వహణలో ప్రభుత్వం విఫలం.-కాంగ్రెస్ పార్టీ నాయకులను నెత్తిన పెట్టుకు మోస్తున్నపోలీసులు..- పోలీసుల ఏకపక్ష వైఖరిని ఖండించిన పెద్ది...



నర్సంపేట మార్చి 15 (తెలంగాణ పత్రిక) లాఠీ చార్జి చేసిన పోలీస్ అధికా రులను సస్పెండ్ చేయాలి....వారు నిర్ణయించిన ప్రకారమే 11 గం.ల వరకు బీఆర్ఎస్ ప్రభ బండ్లను పంపిస్తమని మాట తప్పారు.. బీఆర్ఎస్ కార్యకర్తలు ఓపికగా ఎదురుగా చూసినా లాఠీచార్జ్ చేయటం హేయమైన చర్య..వేలాది మంది భక్తులు ఎదురు చూస్తుంటే కాంగ్రెస్ ప్రభ బండ్లకు వత్తాసు పలుకుతూ తాత్సారం చేస్తుంటే ప్రశ్నించిన బీఆర్ఎస్ పై లాఠీచార్చ్ చేయడాన్ని తీవ్ర ఆక్షేపణీయం.. చర్యలకు ప్రతిచర్యలుంటయ్..క్షమాపణ చెప్పకుంటే పరిహాసనం తప్పదు..గత కొన్ని నెలలుగా పోలీస్ అదికారుల చర్యలు ,దాష్టికాలు,దాడులపై పోలీస్ కమీషనర్ కు నేను స్వయంగా లేఖ ద్వారా,బాదితులు పిర్యాదుల ద్వారా విజ్ఞప్తి చేసినా పట్టింపు శూన్యం.పోలీసులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే బీఆర్ఎస్ ఒప్పుకున్నా ఆలస్యమైనా ఓపికతో వ్యవహరించిన బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయటం పోలీసుల ఏకపక్ష వైకరికి నిదర్శనం..భక్తులపై లాఠీలతో పోలీసులు దాడిచేయడం,AK47 తో సహ ఇతర ఆయుదాలను లోడ్ చేసి బెదిరించడం,భయభ్రాతులకు గురిచేసేవిదంగా చోచనీయం..అడవిలో నక్సలైట్లను కుంబింగ్ నిర్వహించినట్టు భక్తులపై ఆయుదాలను ఎక్కుపెడుతూ ప్రభుత్వం ఆజ్ఞతో పోలీసులు చర్యలు చేయడం తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నాం..10 ఏండ్లలో ఎన్నడూ లేని నిర్బందాలను చూస్తున్నాం..లా-ఆర్డర్ పూర్తి విఫలమైంది..ప్రజలకు కాంగ్రేసఅ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే,పోలీస్ ఉన్నతాదికారులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం..శనివారం రోజు ప్రభ బండ్లు,జాతర వేడుకలకు అఖిలపక్షం మీటింగ్ పెట్టి అనుమతి ఇచ్చారు..తిరిగి బీఆర్ఎస్ పై వాళ్ళే లాటీ చార్జ్ చేసారు..దీచిపై ఉన్నతాదికారులు స్పందించాలి..లేదంటే తీవ్ర పరిణామాలుంటాయి.పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ సీనియర్ నేత..


# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కెరటం భీమిరెడ్డి నరసింహారెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 15(తెలంగాణ పత్రిక ):తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కెరటం భీమిరెడ్డి నరసింహారెడ్డి అని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న , సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ లు తెలిపారు. శనివారం భీమిరెడ్డి నరసింహారెడ్డి 103 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏపూరి సోమన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ1922వ సంవత్సరం మార్చి 15 న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం లో భీమిరెడ్డి రామిరెడ్డి చొక్కామ్మ దంపతులకు 100 ఎకరాల భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటానికి శ్రీకారం చుట్టి 10 లక్షల ఎకరాల భూమినీ పేద ప్రజలకు పంచి, 4500 మంది అమరులైన ఆ పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు. రెండుసార్లు శాసనసభ్యుడిగా,మూడుసార్లు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై ప్రజా సమస్యలపై స్పందించి రామన్నపేట నుండి నడికుడి వరకు రైలు మార్గాన్ని సాధించారని కొనియాడారు. ప్రజలకు సాగునీరు, త్రాగునీరు కొరకు పోరాటం చేసి గోదావరి నీళ్లు తీసుకొచ్చిన ఘనత భీమిరెడ్డి గారిదేనని అన్నారు. 1996లో సిపిఐఎం లో సామాజిక న్యాయం కొరవడినదని ,ఆ పార్టీ నుండి బయటికి వెళ్లి సిపిఎం బీఎన్ పార్టీ ఏర్పాటుచేసి 1998 డిసెంబర్ రెండో తారీఖున సూర్యాపేటలో లక్ష మందితో సామాజిక న్యాయ సభ జరిపిన చరిత్ర బిఎన్ గారిదేననీ అన్నారు. 2000 సంవత్సరం ఫిబ్రవరి రెండో తారీఖున తోటి ఉద్యమ సహచరులు ఎం సి పి ఐ వ్యవస్థాపకులు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థాపించిన పార్టీలో సిపిఎం బీఎన్ పార్టీని విలీనం చేసి నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి పాతికేళ్ల పార్లమెంటరీ ఉద్యమ సారధిగా, రాష్ట్రపతి అవార్డు గ్రహీతగా, కృష్ణ గోదావరి నది జలాల అనుసంధాన కర్తగా, సామాజిక న్యాయ రథసారధిగా, ఎంసిపిఐయు పొలిట్ బ్యూరో సభ్యుడిగా ప్రజా ఉద్యమాలు నిర్వహించి 2008 మే 9న మరణించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు నలుగురి రమేష్ ,వేముల పెద్ద నరసయ్య, లింగంపల్లి ఓంకార్ పంచాయతి రాజ్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలి

## -సిఎం, మంత్రివర్గ నిర్ణయాన్ని శాసన సభ, మండలి పున: సమీక్షించాలి




పాలకుర్తి,మార్చి15(తెలంగాణ పత్రిక):తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలని, సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక సిఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేసింది. ఈ రోజు శాసన సభలో బిల్లును ప్రవేశ పెట్టిన నేపథ్యంలో శాసన సభ్యులంతా ఈ విషయమై చొరవ తీసుకుని చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని ముందుగా శాసనసభలో ప్రస్తావించారు. పలువురితో చర్చించి ఏకాభిప్రాయంతో పేరు ఖరారు చేస్తామన్నారు. కానీ ఏకపక్షంగా సురవరం ప్రతాపరెడ్డి పేరును మంత్రివర్గంలో తీర్మానించారు. శనివారం రోజు బిల్లు కూడా పెట్టారు. సోమనాథుని పేరు పెట్టాలని వచ్చిన అనేక విజ్ఞప్తులను మంత్రి వర్గం పట్టించుకున్నట్లు లేదు. తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుంచీ తెలంగాణ వాదులు ఈ విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బలంగా కోరుతున్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి మంత్రి వర్గ నిర్ణయాన్ని మళ్ళీ సమీక్షించి సానుకూల నిర్ణయం తీసుకోగలరని పీఠం విశ్వాసం వ్యక్తం చేసింది. సురవరం ప్రతాపరెడ్డి పేరును పాలమూరు విశ్వవిద్యాలయానికి, మీడియా అకాడమీ కి పెట్టవచ్చునని సూచించింది.సాహిత్యాభిమానులు, సబ్బండ వర్గాలు, సమస్త రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి తెలియ చెప్పి తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టించాలని పీఠం పిలుపు నిచ్చింది. ఈ విజ్ఞాపన వెంట సిఎం రేవంత్ రెడ్డి కి, మంత్రివర్గ సభ్యులకు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి కి, ఆయా శాఖల కార్యదర్శులకు పంపిన విజ్ఞప్తులతో పాటు, వివిధ సాహిత్యకారులు, చరిత్రకారులు, ప్రముఖులు రాసిన వ్యాసాల ప్రతులు, పీఠం హైదరాబాద్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖులు చేసిన తీర్మానాలు, వచ్చిన వార్తల క్లిప్పింగులు జత చేశారు.

# శ్రీ అయ్యప్ప స్వామీ వారి జయంతి సందర్భముగా రైటర్ బస్తీ, కొత్తగూడెం.శ్రీ ధర్మ శాస్థా ఆలయంలో ప్రత్యేక పూజలు




లక్ష్మీదేవి పల్లి మండలం మార్చి 15 (తెలంగాణ పత్రిక)ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి శ్రీ కనిగంటికృష్ణమూర్తి మాట్లాడుతూ స్వామి వారికి ఉదయం నుండి వివిధ రకాల పండ్ల రసములు మరియు నెయ్యి,తేనె,పసుపు,కుంకుమ, విభూది మరియు పుష్పా భిషేకం,కనకాభిషేకం.. మొదలగు పూజలు చేయడం జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వాటి కరుణా కటాక్షములు. పొందినారు. అని అన్నారుఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి శ్రీ కన్నెగంటి కృష్ణ మూర్తి, జక్కుల విజయ్ కుమార్,ఆలయ అర్చకులు శ్రీ అరుణానందా, భాస్కర్ శర్మ కార్యక్రమాన్ని విజయవంతంచేసినారు.

# కొమ్మాల జాతరలో రాజకీయ పార్టీల ప్రభల ప్రభావం






వరంగల్ జిల్లా మార్చి 15 (తెలంగాణ పత్రిక) కొంగుబంగారమైన కొమ్మాల శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర శుక్రవారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం అయింది. జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో నాగేశ్వరావు , తెలిపారు . ఎంతో విశిష్టతగల కొమ్మాల జాతర అనగానే రాజకీయ ప్రభలకు నెలవు అలనాటి రాజకీయాలు కళ్లముందు కదులాడుతాయి. జాతరలో ఎరుపెక్కే రంగులతో వివిధ పార్టీల రాజకీయ ప్రభలు, మంది మార్బాలాలతో రాజకీయ నాయకులు వారి యొక్క ఉనికిని చాటుకోవడానికి పోటీపడి ఎత్తులో నిర్మించే ప్రభలు దర్శనమిస్తాయి. గత సంవత్సరం ఎలక్షన్ కోడ్ వల్ల రాజకీయ ప్రభలను పోలీసులు నిషేధించగా ఈ సంతవ్సరం మాత్రం నిబంధనలతో కూడిన అనుమతులు ఇచ్చారు. దీంతో రాజకీయ ప్రభలు జోరుగా కొనసాగాయి. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకునేలా అన్ని ఏర్పాట్లను చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం హెూలి వేడుకల్లో మునిగి తేలి సాయంత్రం జాతరకు ఎడ్లబండ్లపై భక్తులు తరలిరావడం ఆనవాయితీగా వస్తోంది. వరంగల్ మహానగరం నుంచి కూడా ఎడ్లబండ్లపై పెద్దసంఖ్యతో తరలివస్తారు. దీంతో వరంగల్ -నర్సంపేట రోడ్డులో బారులు తీరే ఎడ్లబండ్ల సవ్వడులు ప్రత్యేక ఆకర్శణగా నిలుస్తాయి. రంగులహెూలి, నిండు పౌర్ణమి రోజు ఆలయం చుట్టు గోవిందా నామస్మరణలతో ఎడ్ల బండ్లపై ఒంటె, గుర్రం, మేక, ఏనుగు వంటి భక్తి ప్రభలతో భక్తిపారవశ్యంతో భక్తుల చేసే కోలాహలం ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ప్రభల ఉత్కంఠ నేటితోముగింపు ! గతంలో ప్రధాన పార్టీల అయిన కాంగ్రెస్ , బీఆర్ఎస్, సిపిఎం , ఎంసిపిఐయు, బీజేపీ ప్రభలు నర్సంపేట నుండి. భారీగా తరలివచ్చాయి.



# పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో ఉత్తరానక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తరానక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు, నిర్వహించారు. శనివారం తెల్లవారుఝామునుండి దేవాలయం,పూజారి బృందావనం నరసింహమూర్తి, ఆధ్వర్యంలో స్వామివారికి గణపతి హెూమం, మహాభిషేకం, ప్రత్యేక అలంకరణ వంటి పూజలు నిర్వహించారు. ఈ పూజాకార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్, మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో,కనగాల రాంబాబు, మల్లెల నాగేందర్, పవన్, రామారావు, రామా చారి, రామనర్సయ్య, తదితరులుహెూపాల్గొన్నారు.

# తమిళనాడులో.... గుండె కోసం డిజిటల్ మెడిసిన్

**(గుండె మార్పిడి లేకుండా గుండెను రీసైకిల్ చేయవచ్చు)**
**కత్తి మరియు రక్తం లేకుండా అల్ట్రా మోడ్రన్ ఇంగ్లీష్ మెడిసిన్.**
**1) యాంజియోగ్రామ్ లేదు 2) బైపాస్ సర్జరీ లేదు 3) యాంజియోప్లాస్టీ లేదా స్టెంట్ లేదు**
**రెండు సూపర్ ఆధునిక యంత్రాలు కనుగొనబడ్డాయి 1) సిటీ -700 2) ఈఈసీపీ**



**కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 15 (తెలంగాణ పత్రిక):** 1) యాంజియోగ్రామ్ లేకుండా గుండె అడ్డంకిని గుర్తించడానికి,సిటీ -700 అనే అత్యంత ఆధునిక యంత్రం కనుగొనబడింది. దీనికి రెండు నిమిషాలు సరిపోతుంది. దీని కోసం ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరం లేదు ఈ ఖర్చు కూడా తక్కువ చెన్నైలో రెండు చోట్ల మాత్రమే చేస్తారు. ప్రారంభ దశలో గుండె అడ్డంకులు గుర్తించడం మాత్రల ద్వారా నయం చేయడానికి గొప్ప అవకాశం ఉంది. మరియు అది ఇప్పుడు 2) ఈ ఈసీపీ అనే అధునాతన యంత్రం ద్వారా బైపాస్ సర్జరీ మరియు స్టెంట్ లేకుండా గుండెను నయం చేయవచ్చు మరియు రీసైకిల్ చేయవచ్చు. ప్రభుత్వం ఆమోదించిన వైద్య వ్యవస్థ
వివరాలు,..... తెలుసుకోవాలంటే శ్రీ వివేకానంద హాస్పిటల్
చెన్నై....
08925015666
08778463371
09500037040
04443192129
దీని వల్ల లక్షలాది మంది మధుమేహం, హృద్రోగులు ప్రయోజనం పొందారు.
మీకు తెలిసిన ప్రతి ఒక్కరికీ దీన్ని షేర్ చేయండి.
ఒక షేర్ చాలా మంది ప్రాణాలను కాపాడుతుంది.

## కిన్నెరసాని క్రీడా పాఠశాలలో
# 5వ తరగతి లో అడ్మిషన్స్ కోసం ఎంపికలు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక ) వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు మరియు క్రీడా శిక్షకులకు తెలియజేయునది ఏమనగా పై సర్కులర్ ప్రకారం క్రీడా పాఠశాలల అడ్మిషన్ ఎంపికల కొరకు తేదీలు ఖరారు చేసినారు కావున మీ పాఠశాలలోని నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు బ్యాటరీ టెస్ట్ ఎంపికల కొరకు ప్రాక్టీస్ చేయించి మీకు అందుబాటులో ఉన్న క్రీడా పాఠశాలల అడ్మిషన్ కొరకు ఎంపికలకు ఈ క్రింది పాఠశాలలో నిర్వహించబడును
ఏ టి డి ఓ ,దమ్మపేట పరిధిలో
1) ఏ జి హెచ్ ఎస్,అంకంపాలెం
తేదీ :17-03-2025
2) ఏ జి హెచ్ ఎస్, కమలాపురం
తేదీ :18-03-2025
ఏటీడీఓ భద్రాచలం పరిధిలో
1) ఏ హెచ్ ఎస్, గొందిగూడెం
తేదీ :17-03-2025
2) ఏ హెచ్ ఎస్, ఆర్లగూడెం
ొవ :18-03-2025
ఏటీడీఓ ఇల్లందు పరిధిలో
1) ఎం ఎస్ ఎస్, కాచినపల్లి
తేదీ :17-03-20250%జూజూ
%2) ఏ హెచ్ ఎస్, బొజ్జాయిగూడెం
తేదీ :18-03-2025
ఎంపికల కొరకు విద్యార్థులు వెంట తీసుకురావలసినావి
1) స్టడీ సర్టిఫికెట్
2) ఆధార్ కార్డ్
3) పాస్ ఫొటోస్-02
4) టీ షర్ట్-షార్ట్
పైన తెలుపబడిన తేదీల ప్రకారం క్రీడా పాఠశాలల ఎంపిక కొరకు 4 వ తరగతి చదువు చున్న బాల బాలికల విద్యార్థులను తప్పనిసరిగా తీసుకురావాలని మనవి చేయుచున్నాము ప్రతి సెంటర్లో ఉదయం తొమ్మిది గంటలకు విద్యార్థులతో రిపోర్టు చేయగలరు క్రీడా పాఠశాలల ఎంపిక కొరకు డ్యూటీ పడిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు మరియు క్రీడా శిక్షకులు ఎంపికలు నిర్వహించే పాఠశాలలో రిపోర్ట్ చేయగలరు కొమరం వెంకటనారాయణ, ఏ ఎస్ ఓ.

# రైతులే మన దేశానికి వెన్నుముక

## భద్రాచలం నియోజకవర్గ పీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్



చర్ల మార్చి 15 (తెలంగాణ పత్రిక)వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేయాలని పీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. చర్ల మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులకి, అధ్యక్షులుకి, బాధ్యతల కార్యక్రమంలో శాలువాతో సత్కరించారు. అనంతరం దుర్గాప్రసాద్ నూతన వ్యవసామార్కెట్ కమిటీ పాలకవర్గానికి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ఆ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానాన్ని కల్పిస్తున్నారని, నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి పాటు పడాలన్నారు. రైతు లేనిది దేశం లేదని, రైతులే ఈ దేశానికి వెన్నుముక అన్నారు.నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర కోసం పోరాడి ప్రాణాలర్పించిన యువకిశోరాల వర్ధంతి సభలను జయప్రదం చేయండి..

### డీ వై ఎఫ్ ఐ , ఎస్ఎఫ్ఐ

కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులో తన ప్రాణాన్ని ఉరి కొయ్యను ముద్దాడి వదిలిన భగత్ సింగ్ ఇంకా అతని మిత్రులు రాజ్ గురు, సూక్ దేవ్ వంటి యువకిషిరాలను స్మరించుకుంటూ వారి వర్ధంతి సభలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ ఉన్నామని వాటిలో విద్యార్థులు యువకులు భాగస్వాములు కావాలని , జిల్లా కార్యదర్శులు కాళంగి హరికృష్ణ భయ్యా అభిమన్యు పిలుపునిచ్చారు . కొత్తగూడెం మంచి కంటి భవన్లో వర్ధంతి సభల గోడపత్రికలను స్థానిక మంచి కంటి భవన్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , నేటి యువత కూడా భారత దేశ స్వతంత్ర పోరాట స్ఫూర్తిని వారిలో ఇముడ్చుకొని, లౌకిక రాజ్యాంగ పరిరక్షణకై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యలు కావాలని , మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని , మహిళలను కాపాడుకోవాలనీ,ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికడుతూ , అందరికీ విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పన కై నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ పోరాటంలో యువత విద్యార్థులు భాగస్వాములు కావాలని , కోరారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో అసువులు బాసిన వారి స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేస్తూ , వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 15వ తారీకు నుండి



23వ తారీకు వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో చైతన్య సదస్సుల రూపంలో వారి వర్ధంతి సభలు జరుపుతున్నామని , అలాగే 23 వ తారీఖున జిల్లా కేంద్రంలో కాగడాల ప్రదర్శన భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, అన్ని మండల కేంద్రాలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని , కావున భారతదేశ లౌకిక రాజ్యాంగ పరిరక్షణకే జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో దేశభక్తులు అందరూ అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు , ఈ కార్యక్రమంలో, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు , మంద నాగకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు , సుధీర్, కుమార్, శశి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై విక్రమార్కుడిలా తహసీల్దార్ అద్దంకి

**-అనుమతి లేని ఇసుకను సంబధిత జెసిబిని సీజ్ చేసిన రెవెన్యూ పోలీస్ శాఖ వారు- అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలే ఎస్ఐ ఇ.రాజ్ కుమార్- మండల అధికారులపై పలువురి ప్రశంసల జల్లు**





పినపాక, మార్చి 15(తెలంగాణ పత్రిక) భద్రదికొత్తగూడెం, పినపాక మండలంఏడూళ్ళ.బయ్యారం క్రాస్ రోడ్లో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో అధికంగా ఇసుక నిల్వలు ఉండడంతో అటుగా వెళుతున్న అక్షరం ప్రతినిధి కొంపెల్లి సంతోష్ కెమెరాకు చిక్కాయి. ఇసుకకు అనుమతి ఉందా లేదా అని అనుమానంతో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేయడం ద్వారా వెంటనే స్పందించిన రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగం నిమిషాల వ్యవధిలోనే తహసిల్దార్ అద్దంకి నరేష్ బంకుకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అక్కడ ఉన్న ఇసుకకు ఎటువంటి అనుమతి లేకపోవడంతో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 20 ట్రాక్టర్ల ఇసుకను, సంబంధిత జెసిబి ని సీజ్ చేశారు.ఇండియన్ ఆయిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే పక్కనే ఉన్న ఇటుక బట్టిలో నిల్వ ఉంచిన ఇసుకను సైతం సీజ్ చేశారు. ఎవరైనా సరే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇసుక అక్రమ రవాణా చేపడితే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. మండలంలో ఎవరైనా ఎక్కడైనా సరే ఇసుక



అక్రమ రవాణా చేస్తున్నట్లయితే తమకు సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. ఇసుక అవసరమున్నవారు ర్యాంపు నుండి డిడి ద్వారా తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ సమ్మయ్య , ఆర్ ఐ గణపతి, హెడ్ కానిస్టేబుల్ దిలీప్ కుమార్, సెక్రటరీ చంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మాన్యశ్రీ కాన్షీరామ్ సాహెబ్ 91వ జయంతి వేడుక

## - రాజ్యాధికారం సాధించినప్పుడే కాన్షీరామ్ సాహెబ్ కు మనమిచ్చే ఘన నివాళి-తడికల శివకుమార్ బిఎస్పీ జిల్లా ఇన్ చార్జి

చర్ల మార్చి 15(తెలంగాణ పత్రిక):బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు సామాజిక శాస్త్ర వేత్త బహుజన రాజ్యాధికార సాధకులు మాన్యశ్రీ కాన్షీరామ్ సాహెబ్ 91 జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు కొండా కౌషిక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్ చార్జి తడికల శివకుమార్ పాల్గొని కాన్షీరామ్ సాహెబ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ సీ, ఎస్ టీ, బీసీ మతమైనారిటీ ప్రజలను ఏకం చేసి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అధికారం సాధించి అణచివేతకు గురైన సామాజిక వర్గానికి చెందిన మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసారు. స్వతహాగా సైంటిస్ట్ ఉద్యోగి అయిన కాన్షీరామ్ సాహెబ్ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదిలివేసి బహుజన ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగామయుడని, తనకే ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ మహిళకు ఆ అవకాశం కల్పించి, గొప్ప త్యాగమయుడని



పేర్కొన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములో వచ్చిన ఫలితాలను తెలంగాణాలో సాధించడమే ఆయనకు మనమిచ్చే సైన్య నివాళి అని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు కొండా చరణ్, పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, చర్ల మండల ఇన్చార్జి సామల ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, మండల కోశాధికారి పంబి కుమారి, పార్టీ నాయకులు తోట మల్ల స్వామి, జుపల్లి ఇమ్మానేలు, కొమ్మినేని ధన లక్ష్మీ, కుప్ప ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ చేయూత ద్వారా
# 64 మంది మావోయిస్టుల లొంగుబాటు

## మల్టీజోన్ -1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్15 మార్చ్ ( తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా పోలీసులు మరియు 81 బి ఎన్, 141 బి ఎన్, సిఆర్పిఎఫ్ అధికారులు ఆదివాసి ప్రజలు అభివృద్ధి సంక్షేమ కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరియు "ఆపరేషన్ చేయూత " ద్వారా 64 మంది మావోయిస్టు సభ్యులు మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ముందు లొంగి పోయారు. కొత్తగూడెం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను ఐజిపి వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాస సౌకర్యాకు ఆకర్షితులై, వివిధ క్యాడర్ల ఉన్నవారు తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు వివిధ కేడర్ల నుంచి 122మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయారన్నారు. డివిసిఎం-1, ఏసిఏంమెస్ -4, పార్టీ సభ్యులు14 మంది, పీసీసీఎంఎస్-2, మిలిటెంట్ సభ్యులు 44 మంది, లొంగిపోయినట్టుగా తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల నగదును ఐజి అందజేశారు. ఇవే కాకుండా ప్రభుత్వం నుంచి రావాల్సిన వివిధ సంక్షేమ పథకాలను కూడా వారికి అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వీరు ఇతర రాష్ట్రాల నుంచి చతిస్గడ్ రాష్ట్రం




సుకుమా, బీజాపూర్ చెందినవారు కాగా తెలంగాణ పోలీసుల పై ఉన్న నమ్మకంతో ఇక్కడ పోలీసులను సంప్రదించి తెలంగాణలో లొంగిపోయారని అన్నారు. మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిపోయింది అన్నారు. ఇంకా 90 నుంచి 100 మంది కన్నా ఎక్కువ మంది మావోయిస్టులు ఉండకపోవచ్చు అని అన్నారు. మిగతా మావోయిస్టు కూడా అజ్ఞాతవాసాన్ని వీడి జనజీవన స్రవంతిలో రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రం సింగ్, సిఆర్పిఎఫ్ రితేష్ ఠాకూర్, ప్రతిమ, రాజేష్, డీఎస్పీలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వడదెబ్బకు గురై చనిపోయిన ఉపాధి
# కూలీ నర్సమ్మకు రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పాల్

యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి( తెలంగాణ పత్రిక) మార్చి 15 రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బొల్లారం నర్సమ్మ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయినందుకు ప్రభుత్వము వెంటనే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కటికల రామచంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాజపేట మండల కమిటీ ఆధ్వర్యంలో వడదెబ్బతో చనిపోయిన నరసమ్మ కుటుంబాన్ని పరామర్శించి, ఉపాధి హామీ పని ప్రదేశాన్ని కూడా సందర్శించిన అనంతరం పౌల్,రామచంద్రం మాట్లాడుతూ రెక్కాడితే డొక్కనిండని అనేకమంది నిరుపేదలు ఎండనక వాననక ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. కానీ పని ప్రదేశంలో కూలీలకు నిలువ నీడ లేక,సరైన మౌలిక వసతులు లేక అనేక ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చా. ప్రభుత్వము రోజు కూలి 300 రూపాయలు నిర్ణయించినప్పటికీ కొలతల కారణంగా కూలీలు ప్రస్తుత ఎండాకాలంలో ఎంత పని చేసిన 150 రూపాయలు దాటడం లేదని అన్నారు..చేసిన పనికి వారం వారం డబ్బులు చెల్లింపులు చేయాల్సి ఉండగా నెలలు గడిచిన కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో వారు తీవ్రంగా ఉపాధి హామీ పని ప్రదేశాన్ని కూడా సందర్శించిన అనంతరం పౌల్,రామచంద్రం మాట్లాడుతూ ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేసినారు.ఇప్పటికైనా ప్రభుత్వము పని ప్రదేశంలో ప్రమాదాల గురై మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించే విధంగా ప్రమాద బీమా సౌకర్యం తీసుకురావాలని డిమాండ్ చేసినారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయి కాబట్టి ఉదయం పూటనే పని పెట్టి,ప్రదేశంలో టెంట్లు వేసి, సరిపడ నీళ్లు తాగడానికి అందించి, కూలీలందరికీ ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, రెండుసార్లు హాజరు తీసుకునే విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేసినార. ఈ కార్యక్రమంలో సరూప, బాలమ్మ,సత్యలక్ష్మి,మమత, మల్లేష్ , ఉప్పలయ్య ,బాల్ రెడ్డి, శ్రీను సత్తయ్యలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు రైతులకు తీపి కబురు ఫ్యాక్టరీ ఎండి శ్రీ రామకృష్ణయ్య



నెలకొండపల్లి: తెలంగాణ పత్రిక ప్రతినిధిఖమ్మం జిల్లా ,నెలకొండపల్లి మండలం, అమ్మగూడెం గ్రామం, మధుకాన్ చెక్కర కర్మాగారం పరిధిలో ఉన్నటువంటి చెరుకు రైతులకు 2024-25 సీజన్ లో ఫ్యాక్టరీ కి చెరుకు సరఫరా చేసిన ప్రతి రైతుకు టన్నుకు రెండు వందల గ్రాములు చొప్పున ఉచితంగా పంచదార పంపిణ కార్యక్రమాన్ని ఫ్యాక్టరీ ఎండీ శ్రీ నామ కృష్ణయ్య చేతులమీదుగా ప్రారంభించటం జరిగింది ఈ కార్యక్రములో సుగర్ ఫ్యాక్టరీ ఎండీ మాట్లాడుతూ, రైతులు అందరు అధిక విస్తరణములో చెరుకు సాగు చేయాలి అని కోరారు. ఈ కార్యక్రములో రైతులు నెల్లూరి భద్రయ్య , సూరపనేని రామకృష్ణ , మాకేనా వెంకటేశ్వరావు , తలశిల గోపాలరావు , చింతనిప్పు సైదులు , తలూరి రవి , ఇంటూరి అశోక్ , జటంగి వెంకన్న ,బొనగిరిరి కిరణ్ , దందా రంగయ్య మరియు పరిశ్రమ అధికారులు ఏ వి పి శ్రీ కోటయ్య, జీఎం వెంకటేశ్వర్లు , డిజిఎం కేన్ శ్రీ అప్పారావు, మరియు ఇతరఅధికారులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలి: భూక్యా.సురేష్ నాయక్



ఖమ్మం రూరల్:తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం రూరల్ మండలం,తీర్థాల గ్రామానికి చెందిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్.కిరణ్ కుమార్ పై నిన్న రాత్రి బి ఆర్ ఎస్ గుండాలు వెనక నుండి రాళ్ళ తో చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఇలాంటి సంఘటన పిరికి పందళ చర్యగా భావిస్తున్నామన్నారు.తక్షణమే దాడి చేసిన బి ఆర్ ఎస్ గుండాలను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ పోలీస్ వారిని సురేష్ నాయక్ కోరడమైనది.

## అసెంబ్లీలో, బిఆర్ఎస్, ఎమ్మెల్యే

# జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ కు నిరసనగా

### మాజీ మినిస్టర్ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్వంచలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక ) ఎమ్మెల్యే సస్పెన్షన్ పై సమరభేరి సాగించిన బి ఆర్ ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. వనమా నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిక్కులు పిక్కటిల్లెల బి ఆర్ ఎస్, శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, పవిత్రమైన అసెంబ్లీలో ప్రజా సమస్యలను చర్చకు రాకుండా చిల్లర రాజకీయాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డికి తగదు.,వనమా ప్రసంగం, ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ ల వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు వెత్తయ్యడమే కాకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం సిగ్గుచేటు. కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజలు విరక్తి చెందారు. బి ఆర్ ఎస్ పార్టీ గొంతు నొక్కాలని చూస్తే, కాంగ్రెస్ కు తగిన రీతిలో బుద్ధి చెబుతాం,తెలంగాణ చరిత్రలో గురువారం ఒక చీకటి రోజు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు హత్య చేసింది. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం. ప్రశ్నించిన వారిపై పగబట్టి కాంగ్రెస్ కక్షగట్టి అణిచివేయాలని చేస్తుందని, బిఆర్ఎస్, దమ్మెంటో చూపెడతాం. కేటీఆర్ హరీష్ రావులు, బిఆర్ఎస్ పార్టీకి రెండు బుల్లెట్లు. కెసిఆర్ నాయకత్వంలో నిరంతరం కాంగ్రెస్ పై బి ఆర్ ఎస్, పార్టీ పోరు సాగిస్తూనే ఉంటుంది, ప్రభుత్వ పాలన వైఫల్యంపై తిరగబడుతున్న ప్రజలు, ఉద్యోగులు, కాంగ్రెస్ వి డైవర్షన్ పాలిటిక్స్, దుర్మార్గపు పాలన. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు. కేసులకు బి ఆర్ ఎస్ శ్రేణులు భయపడరు,ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెట్టిన బిఆర్ఎస్, పార్టీ ఇదే విజయం, రేవంత్ రెడ్డి అహంకార, కుట్రపూరిత రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది. ఏడదిన్నరలోనే కాంగ్రెస్ నిజ స్వరూపం ప్రజల అర్థం చేసుకున్నారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్. తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో గురువారం చీకటి రోజుగా మిగులుతుంది.. మాజీ మంత్రి వనమా. నిండు అసెంబ్లీలో అధికార కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం గొంతు నొక్కింది.. మాజీ మంత్రి వనమా. ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపడం.. ప్రజలెదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తే సస్పెండ్ చేయడం శోచనీయం... మాజీ మంత్రి వనమా. జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపితే సభ నుంచి సస్పెండ్ చేయడం తీవ్ర విచారకరం... మాజీ మంత్రి వనమా.. శాసనసభాపతిగా ప్రసాద్ కుమార్ గారి పేరును ప్రతిపాదించినప్పుడు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడాన్ని గుర్తు చేస్తున్న... మాజీ మంత్రి వనమా...లి సభ్యుడి వివరణ కూడా అడగకుండా సస్పెండ్ చేయడం దుర్మార్గం... మాజీ మంత్రి వనమా. ఒక పథకం ప్రకారం ముందే అనుకుని ప్రధాన ప్రతిపక్ష సభ్యుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేశారు.. మాజీ మంత్రి వనమా. ప్రజలపక్షాన రాజీలేని పోరాటాలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సభకు దూరం చేయాలని అధికార పక్షం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నది.. మాజీ మంత్రి వనమా. రాహుల్ గాంధీ చెప్పే ప్రజాస్వామ్య పరిరక్షణ అంటే ఇదేనా?... మాజీ మంత్రి వనమా. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా ప్రజాపాలన?.. మాజీ మంత్రి వనమా. ఎమర్జెన్సీ రోజులను కాంగ్రెస్ పార్టీ మళ్లీ గుర్తు చేస్తున్నది.. మాజీ మంత్రి వనమా. జగదీష్ రెడ్డిపై సస్పెన్షన్ ను వెంటనే ఎత్తేసి ప్రజాస్వామ్యం విలువలను పరిరక్షించాల్సిందిగా గౌరవ శాసనసభాపతి ప్రసాద్ కుమార్ గారిని కోరుతున్న.. మాజీ మంత్రి వనమా.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ రావు, సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరావు గారు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ , పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, పాల్వంచ మండలాల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి , మాజీ ఎంపీపీలు మడివి సరస్వతి బాధావత్ శాంతి గారు,భూక్యా సోనా , కనగాల బాలకృష్ణ,డిష్ నాయుడు,కొత్వాల సత్యం, దాసరి నాగేశ్వరావు, కాల్వ ప్రకాష్ రావు, కొత్తగూడెం ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, ముత్యాల ప్రవీణ్, పాల్వంచ పట్టణ మహిళ అధ్యక్షురాలు బట్టు మంజుల , సమ్మయ్య గౌడ్,బేతంచెట్టి విజయ్,కుంపటి శివ, ఆర్కె. భూక్యా వీరన్న, రాంబాబు,శంకర్,నామా నవీన్, బొల్లేరు గూడెం హర్ష, పాలేబోయిన వీర్రాజు,తెలంగాణ నగర్ గిరి,ప్రత్తిపాటి శీను,నారకట్ల రాజశేఖర్, బి ఆర్ ఎస్ వి, నాయకులు, జూపల్లి దుర్గాప్రసాద్, కంచర్ల రామారావు, బొందుగుల శ్రీధర్, వాసుమల్ల గౌతమ్, కొండలరావు,హబీబ్, నాగసత్యం, నిఖిల్, పట్టా బాబు, మాజీ, సర్పంచ్ సాదు, పెల్లిగొండ రాజశేఖర్,మార్గం గురువయ్య,రంజిత్, కిరణ్,పూజల ప్రసాద్, తోట శ్రీనివాసరావు, రవి, రుక్మందర్, సంతోష్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, జీవన్, కొల్లం వెంకట్ రెడ్డి, వీరారెడ్డి, పాండురంగపురం వెంకటనారాయణ, పునుకుల ఉదయ్, రేగళ్ల సురేష్, రేగళ్ల పూర్ణ, రేగళ్ల రామకోటి, రేగళ్ల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ సక్రు, మన్నెం రాంబాబు, జక్కుల వెంకటేశ్వర్లు, సేవియా, మస్తాన్ కురేసి, కోయోడ శీను, టూ ఇంక్లైన్ అశోక్, తదితరులు పాల్గొన్నారు



# సమస్యల పరిష్కారానికి ప్రతిబింబించేలా రాష్ట్ర బడ్జెట్ ఉండాలి

### -డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట. రమేష్ డిమాండ్. -బడ్జెట్ లో నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ అమలుకు ఇరవై వేల కోట్లు కేటాయించాలి. -ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ఐవి రమణారావు. -రాష్ట్ర బడ్జెట్ లో యువజన రంగాన్ని విస్మరిస్తే సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతాం.-డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దిన్ వక్తల పిలుపు. -డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

ఖమ్మం(మార్చి 15): తెలంగాణ పత్రిక ప్రతినిధి /ఖమ్మం మార్చి 19 న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ అమలుకు ఇరవై వేల కోట్లు కేటాయించాలనీ,విద్యార్థుల,యువకుల సమస్యల పరిష్కారానికి ప్రతిబింబించేలా రాష్ట్ర బడ్జెట్ ఉండాలనీ,బడ్జెట్ లో యువజన రంగాన్ని విస్మరిస్తే సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతాం అన్ని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట. రమేష్,ప్రముఖ రాజకీయ విశ్లేషకులు విద్యావేత్త ఐవి రమణారావు,జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దిన్ లు తెలిపారు. స్థానిక మంచికంటి భవన్‌లో డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ లో విద్య, యువజన రంగాలకు అధిక నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి,యువజన ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ నిరుద్యోగ యువత,విద్యార్థులను గత బి. ఆర్.యస్ కేసీఆర్ ప్రభుత్వంలాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందుతుందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని,నిరుద్యోగ భృతి రూ,నాలుగు వేయిలు ఇస్తామని యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పి ఆచరణలో విఫలం చెందిందని వారు దుయ్యబట్టారు.ఇప్పటివరకు గత బి. ఆర్.యస్ కేసీఆర్ ప్రభుత్వం హయంలో ఇచ్చిన నోటిఫికేషన్లు కలిపి ఇప్పటివరకు కేవలం సుమారు యాభై ఐదు వేల ఉద్యోగాలను మాత్రమే ఇచ్చారని,నిరుద్యోగ భృతి యూత్ డిక్లరేషన్ అమలుకు నిధులు కేటాచకుండ తాత్సారం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు నలభై లక్షల మంది నిరుద్యోగ యువత ఉంటే రాజీవ్ యువ వికాస్ స్కీమ్ కి కేవలం ఐదు లక్షల మందికి మూడు లక్షలు సహాయం చేయడం సరైంది కాదని,లబ్ధిదారుల సంఖ్యను ఇంకా పెంచాలని వారు డిమాండ్ చేశారు.మార్చి 19 న రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే బడ్జెట్ లో ఖమ్మం జిల్లాకు జనరల్ యూనివర్సిటీ కేటాయింపుకు,నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ అమలుకు ఇరవై వేల కోట్లు కేటాయించాలనీ,విద్యార్థుల,యువకుల సమస్యల పరిష్కారానికి ప్రతిబింబించేలా రాష్ట్ర బడ్జెట్ ఉండాలనీ,విద్య, వైద్య, క్రీడా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,లేనిపక్షంలో భవిష్యత్ లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.అనంతరం విద్యార్థి,యువజన ప్రజా సంఘాల నాయకులు డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల.ప్రభాకర్,రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్, యస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్,ఏ.ఐ.వై.యఫ్, ఏ.ఐ.యస్.యఫ్ జిల్లా కార్యదర్శులు నల్లభాల.రామకృష్ణ, ఇటికాల. రామకృష్ణ, పి.వై.యల్ జిల్లా నాయకులు రవీందర్, పి.డి.యస్.యు




జిల్లా కార్యదర్శులు మస్తాన్,వెంకటేష్,జర్జిరెడ్డి పి.డి.యస్.యు జిల్లా అధ్యక్షుడు మందా.సురేష్,యన్.యస్.యు.ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఉదయ్, ఆశిఫ్ లు రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బండి.పద్మ,పి.యన్.యం జిల్లా కార్యదర్శి వేముల. సదానందం,పి. డి.యస్.యు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్,డి.వై.యఫ్.ఐ జిల్లా నాయకులుభూక్యా.ఉపేందర్ నాయక్, శీలం.వీరబాబు, కూరపాటి.శ్రీనివాస్, దిం డు.మంగపతి,బొడ్డు.మధు, విద్యార్థి, యువజన సంఘల నాయకులు వినోద్,త్రినాధ్, శ్రీకాంత్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న. పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్సి మార్చి 15 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచలో శనివారం జరిగిన పలు శుభకార్యాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి.దంపతులు పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచ కాంగ్రెస్ నాయకులు దేశబోయిన వెంకటేశ్వర్లు కుమార్తె ఇమ్మిడి మాధవి కుమార్తె శ్వేత వివాహ నిశ్చితార్థం, సందర్భంగా కొత్వాల,పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం నివాసులు కోళ్ళ మోహనరావులి కుమారుని వివాహ వేడుకల్లో,కొత్వాల పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు గంప్లం నర్సింహారావు, సందు ప్రభాకర్, సాంబయ్య, చిన్న పండు, రత్నాకర్, లక్ష్మణ్, తదితరులుహాపాల్గొన్నారు.

## లక్ష్మిదేవిపల్లి మండలం మైలారంలో ముఖ్యమంత్రి గౌ,,శ్రీ .రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు గౌ,,శ్రీ పొంగులేటి చిత్రపటాలకి. పాలాభిషేకం



కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రిజిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం, మైలారం గ్రామాన్ని ప్రజాపాలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మోడల్ విలేజ్ గా, పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని,అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేసిన శుభసందర్భంగా మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. గౌ,, శ్రీ రేవంత్ రెడ్డి, మరియు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రివర్యులు గౌ,, శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేయు కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మైలారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో తూము.చౌదరి, మాట్లాడుతూ ఈదేశంలో,రాష్ట్రంలో, నిరుపేద,దళిత,గిరిజన,వెనుకబడిన,మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ కన్నతల్లిలా అదరిస్తుందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి గౌ,,శ్రీ రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి వర్యులు గౌ,,శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వములో ముందంజలో ఉందన్నారు, 10 ఏళ్ల బి ఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారినప్పటికీ అహెూరాత్రులు కష్టపడి, నిద్రాహారాలుమాని సంపదను సృష్టించి హామీ ఇచ్చిన గ్యారంటీలతో పాటు అనేక ఆర్థిక కార్యక్రమాలు చేసిపెట్టడానికే ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం సదా సిద్ధంగా ఉందన్నారు.ఇంకా ఈ మండలంలో, నియోజకవర్గంలో, అర్హతలు ఉండి లబ్ధి పొందని వారు ఉంటే ఖచ్చితంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుకెళ్ళి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు నాగ సీతారాములు, పిఏసిఎస్. ఉపాధ్యక్షులు కూచిపూడి.జగన్, పెదబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్, వజ్జరాజు, దేవరగట్ల.ప్రసాద్, వడ్డెం.సతీష్, పరమేష్ యాదవ్, నరబోయిన.నరేష్, బండా వెంకటేశ్వర్లు, బరపటి.ప్రసాద్, బరపతి.శ్రీను, వర్ష.నరసింహ, ఎట్టి.వెంకన్న, బొర్రా.శంకర్, పాయం.లక్ష్మీనర్సు, బలరాం నాయక్, భట్టు.శంకర్, గుమ్మడి.ప్రసాద్, దయ్యాల.సమ్మయ్య, ఉబ్బని రాజు, యసరపు.నరసింహ, మాచర్ల.శ్రీను, విజయ్, మల్లేష్, సీతయ్య, ప్రభాకర్, రామారావు, సుధాకర్, జుత్తు. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వలస ఆదివాసులకు మౌలిక వసతులు కల్పించాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం



కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని,రేగుల గూడెం గ్రామపంచాయతీ రాళ్ల చె లక సిపిఐ గ్రామ శాఖ మహాసభ మడకంలక్ష్మయ్య అధ్యక్షతన జరిగినది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం పాల్గొని మాట్లాడుతూ వలస ఆదివాసులకు కనీస వసతులు మంచినీళ్లు రోడ్లు విద్యుత్ విద్యా వైద్యం మౌలిక వసతులు కలిప్పించడంలో ప్రభుత్వాఐ టి డి ఏ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు ఫారెస్ట్ అధికారులు పోడుభూములు కు పట్టాలు ఇవ్వకుండా అక్రమ కేసులు బనాయించి వలస ఆదివాసులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు బడ్జెట్ సమావేశంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు, ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు అనంతరం నూతన గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు శాఖ కార్యదర్శిగా మడకం లక్ష్మయ్య సహాయ కార్యదర్శిగా మడకం జోగయ్య 9 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ శాఖ సమావేశంలో పాల్గొన్న నాయకులు సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు,సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు, రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు,మండల నాయకులు నిట్ట అమృతరావ్, వజ్జా సత్యం, ఆలేం సమ్మయ్య ,వజ్జా కిరణ్, అడమయ్య, మంగయ్య,చుక్కయ్య,, తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం కలెక్టరేట్ తెలంగాణ పత్రిక ప్రతినిధిఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు 'సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ' ప్రాంగణంలో రాష్ట్రీయ ఇస్పత్ నిగమ్ లిమిటెడ్, వైజాగ్ స్టీల్స్, మాదారం బ్రాంచి వారు బహుకరించిన '108 ఎమర్జెన్సీ వాహనాన్ని ' కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు. కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా జిల్లాలోని ఆదివాసి గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించడానికి స్టీల్ ప్లాంట్ వారు బహుకరించిన ఈ వాహనాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యాశాఖ అధికారిణి డా.కళావతి బాయి కి అందించారు. కార్యక్రమంలో డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ. డా. సైదులు, జనరల్ మేనేజర్ బి.యు.వి.ఎన్. రాజు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.ఎస్.ఎస్. శ్రీనివాస్, హెచ్. ఆర్. మేనేజర్లు చిట్టిరాజు, నాగేశ్వర్ రావు, డెమో వి.సుబ్రహ్మణ్యం, డిప్యూటి డెమో సాంబశివరెడ్డి, యూనియన్ నాయకులు వీరబాబు, సెక్రెటరీ (ఎ.ఐ.టి.యు.సి.), డి. శ్రీరాములు ( ఐ.ఎన్.టి.యు.సి.), జి. నర్సింహా రావు ( సి.ఐ.టి.యు) సివిల్ ఇంజినీర్ ప్రవీణ్ కుమార్, మైన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 15): లినియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నామ క్యాంప్ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలు ఖమ్మం, మార్చి 15: ప్రజల సేవ కొరకు నిత్యం పరితపించే నాయకుడు, సేవకు చిరునామా అయిన బిఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా నామ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా మండలాల్లోని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ఖమ్మం కార్పొరేషన్, ఎన్ఎస్‌పీ క్యాంప్, రామగిరిలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నామ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నామ కుటుంబ సభ్యుల గోత్ర నామంపై అర్చన నిర్వహించి, స్వామివారికి విశేష పూజలు నిర్వహించి, వేదపండితుల ఆశీర్వాదం పొందారు. ఆ తర్వాత ఖమ్మంలో జూబ్లీపుర లోని నామ క్యాంప్ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి మాట్లాడినారు. ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి మొదలైందని, నామ లాంటి వ్యక్తులు మళ్లీ పార్టీని ఏకతాటిపైకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, రాబోయే కాలంలో నామను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. అలాగే, భగవంతుడు నామకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు. కూరాకుల మాట్లాడుతూ నామ నిస్వార్థ సేవకుడని, నామ రాష్ట్రానికి నిధులు విషయంలో నాడు పార్లమెంట్ లో చేసిన పోరాటంతో పాటు, జిల్లాకు సాధించిన నిధుల విషయం బిఆర్ఎస్ హాయంలో జరిగిన అభివృద్ధి గురించి కొనియాడారు. ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు మాట్లాడుతూ నామ రాజకీయాల్లో రాక ముందు నుండే ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని చెప్పారు. 2009, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష పైగా మెజార్టీ సాధించి 15వ లోక్ సభ సమయంలో తన పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక లక్ష ఇరవై ఐదు వేలకు పైగా గ్యాస్ కనెక్షన్స్, ఆరవై వేలకు పైగా ఇజ్జత్ రైల్వే పాసులు అందించిన భారతదేశంలోని ఏకైక ఎంపీ నామ అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసిన నామ చేసిన సేవ కార్యక్రమాలు, అభివృద్ధి కనిపిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేసారు. బిఆర్ఎస్ నేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వం రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మరల అధికారంలో వస్తుందని, మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన పొరపాటు మరల జరగకుండా నామ ను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. బిఆర్ఎస్ వైరా రూరల్ మండలపార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నామ గెలిచిన, ఓడిన రాజకీయాల్లో రాక ముందు నుండే నిత్యం ప్రజాసేవకు పరితపించే నాయకుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతూ పాటుపడుతూ ప్రపంచాన్నే గడ గడలాడించిన కరోనా లాంటి విపత్తు సమయంలో రాష్ట్రంలోని ఐదు జిల్లాలో శానిటైజర్, మాస్కులు పంపిణి చేయడంతో పాటు అనేక సేవ కార్యక్రమాలు చేయటంతో ఎంతో మందికి మెరుగైన వైద్యం అందించటానికి ఆపద్బాంధవుడులా ఆదుకున్నారని, అంతే కాకుండా ఉమ్మడి జిల్లాకు ఆరు అంబులెన్సులు నాడు తన నిధులు నుండి అందించారన్నారు. యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు, స్వర్గీయ చిత్తారు శ్రీహరి భార్య ఇందుమతి మాట్లాడుతూ నామ రాజకీయ రంగంలో రాక ముందు నుండే నామ తన ట్రస్టును ద్వారా ఎన్నో ఏండ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని, మహిళలకు కుట్టు మిషనలు పంపిణి తో పాటు నాడు ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాలో నీటి ఎద్దడి వున్నా ప్రాంతాల్లో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ మంచి ట్యాంకర్ ద్వారా తాగు నీరు అందించారని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో మహిళలకు





అన్ని విషయాల్లో ప్రాధాన్యత ఇస్తూ పలు అవకాశాలు కల్పించారని, నామ నాగేశ్వరరావు లాంటి నాయకులు మరింత కాలం పాటు ప్రజా సేవలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, నాయకులు తన్నీరు రవి, ఏదునూరి శ్రీను, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు యాకుబ్, కృష్ణప్రసాద్, బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్, కొడగంటి ఆంజనేయులు, బిసి నాయకులు అప్పారావు, షేక్ సైదా, దినేష్, ఖమ్మం రూరల్ మండలం నుండి ఏర్పుల రాజా, కొంపెల్లి సురేష్, ఎలిశెట్టి కృష్ణ, మహిళా నాయకులు భూక్యా జ్యోతి, గద్దెల మరియమ్మ, గ్లోరీ, బిందు, చిలకాబత్తిని స్వరాజ్యంతో పాటుగా నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణప్రసాద్ , పగడాల రవి, పోట్ల నితీష్, షారుక్ అర్ఫాత్, హర్ష, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

## నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 15 మార్చ్ ( తెలంగాణ పత్రిక ) భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా రూపకల్పన మరియు ఓటరు జాబితా సంబంధిత ఫారాలు 6,7 మరియు 8 లపై రాజకీయ పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీ లు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని, బూత్ లెవెల్ ఏజెంట్లు జాబితా పార్టీ జిల్లా ఇంచార్జ్ ధ్రువీకరణ చేసి అందించాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నిర్వహణకు పోలింగ్ బూతులు, ఓటరు జాబితాలో ఏదైనా సమస్యలు ఉంటే సూచించాలని వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో నూతన ఓటరు నమోదు, తప్పుల సవరణ, ఓటర్ తొలగింపు తదితర అంశాలపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన అవసరమని ఆయన తెలిపారు. ఫామ్ 6 దరఖాస్తు ద్వారా నూతనంగా ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫామ్ 7 ద్వారా తొలగింపు, అభ్యంతరాలు పై దరఖాస్తు చేసుకోవచ్చని, వచ్చిన దరఖాస్తులను బి ఎల్ వో లు విచారణ చేపట్టి, నోటీసులు జారీ చేసిన తర్వాత మాత్రమే తొలగింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఫామ్ 8 ద్వారా తప్పుల సవరణ, ఫోటో మార్పు, ఓట్ షిఫ్టింగ్ తదితర సేవలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



జిల్లావ్యాప్తంగా ఫామ్ 6,7 మరియు 8 లలో 19,514 దరఖాస్తులు రాగా అందులో 10944 దరఖాస్తులు పరిష్కరించబడ్డాయని,1,310 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని మరియు 7,260 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఓటర్లు నూతన ఓటు హక్కు రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు తదితర సేవలకు ఎక్కడకు తిరిగే అవసరం లేకుండా బిఎల్ఓ యాప్ ద్వారా అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని, రాజకీయ పార్టీ నాయకులకు వచ్చే శనివారం బి ఎల్ ఓ యాప్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ ధారా ప్రసాద్, నేషనల్ కాంగ్రెస్, బి ఆర్ యస్ , బిజెపి,సిపిఐ మరియు సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

### - బిఆర్ఎస్ కు దళితులను దూరం చేసి జగదీష్ రెడ్డిని దళిత వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ యత్నం- సస్పెన్షన్ ఎత్తివేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం న్యాయపరంగా కొట్లాడుతాం - బిఆర్ఎస్ జిల్లా లీగల్ సెల్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 15 (తెలంగాణ పత్రిక ): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో అమలు చేయని హామీలు అబద్ధాలు ఉన్నాయంటూ మాజీ మంత్రి , సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడితే దళిత స్పీకర్ ను అవమానించాడంటూ అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం కాంగ్రెస్ కుట్రపూరిత చర్య అని సూర్యాపేట జిల్లా బి ఆర్ ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు నల్లకుంట్ల అయోధ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గొం డ్రాల అశోక్, న్యాయవాదులు దావుల వీరప్రసాద్ యాదవ్, తలమల్ల హసేన్ లు అన్నారు.జగదీష్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 10 సంవత్సరాలు క్యాబినెట్ మంత్రిగా ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనలో ఎవరికీ ఎలాంటి భంగం కలగకుండా జగదీష్ రెడ్డి వ్యవహరించారని గుర్తు చేశారు. స్పీకర్ కుటుంబానికి పెద్ద అని అందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలనడాన్ని తప్పుపడుతూ కుట్రపూరితంగా బడ్జెట్ సమావేశాల వరకు సస్పెన్షన్ విధించడం తగదన్నారు. జగదీష్ రెడ్డి దళిత వ్యతిరేకి అని దళిత సంఘాలను ఉసిగొలిపి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డి విద్యార్థి ఉద్యమం మొదలు నేటి వరకు దళిత బహుజనుల సంక్షేమం ఎంతో కోసం కృషి చేస్తున్నాడని అన్నారు. రైతులకు నీళ్లు లేవని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ప్రజలు ఎక్కడ బిఆర్ఎస్ కు దగ్గర అవుతారో మాకు ఎక్కడ దూరం అవుతారో అనే భయంతో కాంగ్రెస్ కుట్రపూరితంగా జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ విధించిందనీ అన్నారు. బి ఆర్ ఎస్ కు దళితులను దూరం చేసి జగదీష్ రెడ్డిని దళిత వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు ప్రభుత్వం పన్నాగం



పన్ని0దని అన్నారు. జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని రేవంత్ రెడ్డికి డైవర్షన్ పాలిటిక్స్ వెన్నతో పెట్టిన విద్య అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు నిలదీస్తాయని కొన్ని సంఘాలను రెచ్చగొట్టి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నాడని అన్నారు. అసెంబ్లీలో జగదీశ్ రెడ్డి మాట్లాడిన తీరును యావత్ తెలంగాణ వీక్షించిందని లైవ్ వీడియోలు కూడా ఉన్నాయని ,జగదీష్ రెడ్డి తప్పు మాట్లాడలేదని ప్రజలు అంటుంటే జగదీష్ రెడ్డి స్పీకర్ ను అవమానించాడని సస్పెన్షన్ విధించడం పట్ల తెలంగాణ ప్రజలు అసహ్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వెంటనే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ను ఎత్తివేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించడంతో పాటు న్యాయపరంగా పోరాడుతామన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ జనరల్ సీటు అయిన ఒక్క దళిత మహిళను చైర్మన్ చేశాడని, అలాంటి వ్యక్తినీ దళిత వ్యతిరేకి అనడం తగదన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు ఎండి లతీఫ్, మీలా రమేష్, జెసి చంద్రమౌళి, మీసాల శ్రీను, ఊట్కూరి సైదులు, చిప్పలపల్లి చిరంజీవి, ఆర్ .శంకర్, తోగిటి మురళి తదితరులు ఉన్నారు.

### బాల్యం నుండే వినియోగదారుల

## హక్కులపై అవగాహన కల్గి ఉండాలి

### కొడారి వెంకటేష్ వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి( తెలంగాణ పత్రిక) మార్చి 15:విద్యార్థి దశ నుండే వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకొని, మోసాలకు గురి కాకుండా ఉండాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం బొమ్మలరామారం మండలం మేడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం-2025"అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రతి వస్తువు కొనుగోలు చేసినప్పుడు ఎం.ఆర్. పి. రేటు కంటే ఎక్కువ చెల్లించరాదని,దాని తయారు చేసిన తేదీ, పనిచేసే తేదీ,బ్యాచ్ నెంబర్ చూసుకొని కొనుగోలు చేయాలని అన్నారు.వస్తువు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా దానికి సంబంధించిన బిల్లును అడిగి తీసుకోవాలని ఆయన కోరారు."1986, మరియు 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలపై" ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. అనంతరం వినియోగదారులను



చైతన్య పరిచే "వినియోగదారుల హక్కుల కరపత్రం" ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జూన్ విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి,పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జి. చంద్రశేఖర్ రెడ్డి,మేడిపల్లి పంచాయతీ కార్యదర్శి బోగ గణేష్,ఉపాధ్యాయులు సత్తయ్య,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

### క్రీడాకారులకు బహుమతులు ప్రధానం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 15:వేములపల్లి మండల పరిధిలోని అమనగల్లు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై పూజలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.అనంతరం తెలంగాణ ఏపీ ఇన్విటేషన్ పురుషుల కబడ్డీ పోటీలలో విజేతలుగా గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని అన్నారు. మహిమగల పరమేశ్వరుడు కోరిన కోరికలు తీర్చే శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచానని మరోసారి గుర్తు చేశారు.అనంతరం అర్చనలు అభిషేకాలు నిర్వహించారు శివపార్వతులను డబ్బు వాయిదాలతో గ్రామము మొత్తం కలియుగ తిరుతూ పల్లకిలో సేవకు తీసుకెళ్లారు. బహుమతుల వివరాలు:కబడ్డీ 1వ బహుమతి గుంటూరు,2 వ బహుమతి జ్యోతి క్లబ్, మూడో బహుమతి స్కై ఆంధ్రా,4 వ మహబూబ్నగర్,5 వ బహుమతి సాయి అకాడమీ హైదరాబాద్,6 వ బహుమతి యూనియన్ బ్యాంక్, 7 వ బహుమతి ఆర్.ఆర్.సి,8 వ బహుమతి నవశక్తి స్పోర్ట్స్ క్లబ్ వారు విజేతలుగా నిలిచారు.కనివిని ఎరుగని రీతిలో జబర్దస్త్ బృందం చే కల్చరల్ ప్రోగ్రామ్స్,ఆంధ్ర రాష్ట్రంలో అత్యంత ప్రావీణ్యం గల ప్రభ ప్రోగ్రాంలో ఆమనగల్లు జాతరలో నిర్వహించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి సంబరాలు చేసుకున్నారు.అనంతరం భక్తులు అగ్నిగుండాలు,మొక్కులు సమర్పించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టల సునీత-కృపయ్య,తాజా మాజీ సర్పంచ్ వలంపట్ల ఝాన్సీ ప్రవీణ్, ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, మేక మాణిక్యం,తాజా మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, మెరుగు జానీ,మేక జయరాజు, వల్లంపట్ల అబ్రహం చింతకాయల వీరేందర్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కోల పెద్ద సైదులు,పేరుమాళ్ల రమేష్ , అవిరెండ్ల సతీష్,గంగయ్య, ఎల్ 21 మాజీ చైర్మన్ మిర్యాల బిక్షమయ్య,గంట కృష్ణయ్య, లోడంగి సైదులు, ధర్మకర్తలు పెరుమాళ్ళ జోజి, బిక్షం రెండకలమ్మ ముత్యాల యుగంధర్ పూజారి రెంటాల మణిశర్మ తదితరులు పాల్గొన్నారు.



## 3 వ రోజు చేరిన ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షలు



మునగాల - ప్రతినిధి, మార్చి 15 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణచట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలతోపాటు అన్నిరకాల ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలుపుధలచేయాలని తలపెట్టిన ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షలు 3 వరరోజుకు చేరుకుంది. శనివారం స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు, విగ్రహాలవద్ద ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,బిలంజపల్లి శ్రీనుమాది, గల ఆధ్వర్యంలో ఎస్సీ నిరవధిక దీక్షలను చేపట్టారు. ఈదీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావిచ్చేసిన మహాజన సోషలిస్టుపార్టీజిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణ చేయడంతో పాటు రిజర్వేషన్లు కల్పించాలని,ఎస్సీ వర్గీకరణ చేయకుండా రిజర్వేషన్లు కేటాయించకుండా ఉద్యోగ నియామక ఫలితాలను విడుదల చేయడంతో మాదిగ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉ ందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగ నియామక ఫలితాలు విడుదల చేయాలని అప్పటివరకు ఫలితాల విడుదలను నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తదనంతరం ఎం.ఎస్. పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, దీక్షను నిర్మింప చేశారు,ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఎం.ఎస్.పి.మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ,రేపాల గ్రామశాఖఅధ్యక్షులుమేరిగ వెంకటేశ్వర్లు మాదిగ, బరాఖాత్ గూడెం, గ్రామశాఖఅధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్యమాదిగ, జిల్లేపల్లి శ్రీకాంత్,నేలమర్రి ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ప్రధానకార్యదర్శి బచ్చలకూరి హరీష్,ఎమ్మార్పీఎస్ నాయకులు సోమపంగు అంజయ్య,లంజపల్లి ఈదయ్య, సాయికుమార్,బుజ్జి రాజు,వివిధగ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి

# జాతర విజయవంతం

### -చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు







తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 15: నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని అమనగల్లు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహొూత్సవాలు ఈనెల 12నుండి 14 వరకు జరిగిన జాతర ఉత్సవాలకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి సుమారు 50 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్‌తాళ్ళ వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేరుగాంచిన దేవాలయాల్లో అతిపెద్ద జాతరగా ఆమనగల్లు రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్లలో గత 10 రోజుల నుండి అన్ని తానై జాతర విజయవం తం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా అభినందనలు తెలిపారు.
ముఖ్యఅతిథిగా జాతరకు విచ్చేసిన మిర్యాలగూడ శాసన సభ్యులు ఆమనగల్లు దేవాలయాన్ని,గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని మాట్లాడిన ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
మిర్యాలగూడ డిఎస్పీ కే. రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు వేములపల్లి ఎస్ఐ డి.వేంకటేశ్వర్లు పోలీస్ బృందం వారు జాతరకు రెండు రోజుల ముందే ఎస్పై బృందంతో వచ్చి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవ కాశాలు ఉండడంతో మరింత కట్టుదిట్టమైన భద్రతలు ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ వెల్లడించారు.గత సంవత్సరం కంటే ఈ ఏడాది జాతర ప్రోగ్రామ్లను వంద శాతం విజయవంతం సాధించామని చైర్మన్ వెల్లడించారు. భక్తులు రాకపోకల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవడానికి పోలీస్ సిబ్బంది ఎంతో కృషి చేశారు.ముఖ్యంగా జాతరకు సహకరించిన మీడియా బృందానికి ఈ సందర్భంగా చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమయానికి బస్సు సౌకర్యం ఆర్టీసీ కల్పించారు.గ్రామ పెద్దలకు రాజకీయ నాయ కులకు అధికారులకు ప్రతి ఒక్కరికి చైర్మన్ ధన్యవాదాలు తెలియజేశారు. క్రీడా పోటీలను సహకరించిన దాతలకు, కమిటీ వర్గానికి మీడియా మిత్రులకు చైర్మన్ చిరు సన్మానం చేశారు.కార్యక్ర మంలో కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ సలహాదారుడు వలంపట్ల ప్రవీణ్, ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, మేక మాణిక్యం,తాజా మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, మెరుగు జానీ,మేక జయరాజు, వల్లంపట్ల అబ్రహం చింతకాయల వీరేందర్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కోల పెద్ద సైదులు,పేరుమాళ్ల రమేష్ , అవిరెండ్ల సతీష్,గంగయ్య, ఎల్ 21 మాజీ చైర్మన్ మిర్యాల బిక్షమయ్య,గంట కృష్ణయ్య, లోడంగి సైదులు, ధర్మకర్తలు పెరుమాళ్ళ జోజి, బిక్షం రెండకలమ్మ ముత్యాల యుగంధర్ పూజారి రెంటాల మణిశర్మ , పత్రిక విలేకర్లు హరి, వెంకటేష్ సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్ గవర్నమెంటు హైస్కూల్‌కు కంప్యూటర్స్ చేర్స్, గ్రీన్ బోర్డ్స్ లాకర్స్ అందజేసిన సీఈఓ, ఎండి శ్రీకాంత్, నిజామాబాద్ హెడ్ రిలీజ్ సెల్స్ మేనేజర్ నరేష్




తెలంగాణ దినపత్రిక మార్చ్ 15, జగిత్యాల జిల్లా ప్రతినిధి: ఇన్ఫినిటీ ఫిన్కార్ప్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ మిషన్ ప్రమోషన్ ఎడ్యుకేషన్ స్పోర్ట్‌లోభాగంగా సంస్థ సీఈవో ఎండి ఫౌండర్ గౌ.శ్రీ.శ్రీకాంత్ రవల్కర్ ఆధ్వర్యంలో నేడు జగిత్యాల జిల్లా,జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యారులకు కుర్చీలు 20, మరియు బీరువాలు 2, కంప్యూటర్ ల్యాబ్ టేబుల్ 4స్టాఫ్ టేబుల్ 2,గ్రీన్ బోర్డ్స్2,మొత్తం 65000 రూపాయలవిలువ గల వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సేల్స్ మేనేజర్ గౌ.శ్రీ. నరేష్ మరియు సీనియర్ స్లేస్ మేనేజర్ సురేంద్ర,తిరుపతి క్రెడిట్ ఆఫీసర్ వినోద్, లక్ష్మణ్ సాయిరాజ్ రాజేందర్ ఆనంద్ కుమార్ కార్తీక్ తిరుపతి శిరీష బ్రాంచ్ సిబ్బంది మరియు మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయుల సిబ్బంది, గ్రామ పెద్దలు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేసారు







## ఎస్సీ వర్గీకరణ సూత్రాన్ని

# పాటించి ఉద్యోగాలు భర్తీ చేయాలి



### - 5వ రోజుకు చేరిన నిరసన దీక్ష

ఊరుకొండ మార్చి 15 ( తెలంగాణ పత్రిక )నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రం లో 5 వ రోజు కొనసాగుతున్న నిరసన దీక్ష లో మండల మహిళ సంఘం పాల్గొన్నారు. ఈ దీక్షలో ఏంఆర్పిఎస్ సీనియర్ నాయకులు భరిగేలా బాలయ్య , బిజెపి మండల నాయకులు రేవల్లి పరుశురాం మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ 30 యేండ్ల పోరాటం ఎస్సీ కులాల్లో ఉన్న 59 ఉపకులాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, శంక్షేమ, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రధాన ఆఖంక్ష అని, వర్గీకరణ ఆయా రాష్టాలు చేసుకోవచ్చు అని గత సంవత్సరం ఆగస్టు 1 న దేశ ఉన్నత సుప్రీం కోర్టు తీర్పు ఇస్తూ సూచనలను ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వాగతిస్తూ అందుకు ఏక సభ్య కమిషన్ వేసిన నివేదికలో లోపాలు సరి చేసి మాదిగలకు రావాల్సిన వాటా పంచి న్యాయం చేయగలరని కోరుతున్నామని,అదేవి ధంగా రాష్ట్ర మంత్రి వర్గంలో రెండు మంత్రి పదవులు ఇవ్వాలని, ఎస్సీ వర్గీకరణ చేసి ఉద్యోగ నియామకాలు ఇవ్వాలని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏంఆర్పిఎస్ జిల్లా నాయకులు గుడిగానిపల్లి రాజు మాదిగ, బహుజన వాది చాకలికానుగుల జంగయ్య ,
మాజీ సర్పంచులు శ్రీను మాదిగ, కృష్ణ మాదిగ, మాజీ ఎంపీటీసీ కృష్ణ మాదిగ, బిజెపి మండల నాయకులు తాడేం చిన్న మాదిగ, ఏంఆర్పిఎస్ సీనియర్ నాయకులు బీమని విరస్వామి మాదిగ ఇప్పపహాడ్ మల్లేష్ మాదిగ, బిఆర్ఎస్ నాయకులు రమేష్ మాదిగ రాములు మాదిగ, కళాకారుల సంఘం పరమేష్ మాదిగ,విజయ్ మాదిగ, చింటు మాదిగలు పాల్గొన్నారు.

## చారకొండలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాన్యశ్రీ కాన్షీరాం జయంతి వేడుకలు

### -మరియు ధర్మ సమాజ్ పార్టీ రెండవ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక చారకొండనాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ గారి ఆదేశాల మేరకు భారతదేశ రాజకీయాలలో భూకంపం సృష్టించిన రాజకీయ ఉదండుడు రాజకీయ తత్వవేత్త 'మాన్య శ్రీ కాన్షిరామ్' జయంతి మరియు పార్టీ రెండో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కాన్సిరాం చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేయడం జరిగింది. మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మహారాజ్ మరియు మాదిగ జాగృతి సంఘం-ఎం జె ఎస్ విజయ్ మహారాజ్ మాట్లాడుతూ దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టి ల రాజ్య స్థాపన చేసిన రాజకీయ తత్వవేత్త మాన్యశ్రీ కాన్సీరామ్ అని, ఆయన ఆధ్వర్యంలోనే భారతదేశంలో సబండ వర్గాల రాజ్యం సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రస్తుతం తెలంగాణలో ధర్మ సమాజ్ పార్టీ డాక్టర్ విశారదన్ మహారాజ్ నేతృత్వంలో సబ్బండ వర్గాల అణగారిన వర్గాల రాజ్యాన్ని స్థాపించడం తధ్యమని అందులో అందరూ భాగస్వామ్యం కావాలని వారు మాట్లాడారు.ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున డాక్టర్ విశారదన్ మహారాజ్ గారు తెలంగాణలో ఒక లక్ష కిలోమీటర్ల రథయాత్ర ప్రారంభం కాబోతుందని దానిని అందరు విజయవంతం చేయాలని చంద్రశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మహారాజ్ మరియు నాయకులు మహేష్ మురళి చారకొండ మల్లేష్ శంకర్ శ్రీను సంజీవ వంశీ ఎం జె ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# యుద్ధం రాస్తున్న డైరీ



నేను డైరీ ఎందుకు రాద్దామనుకుంటున్నాననే విషయానికి వస్తా. నాకు స్నేహితులు లేరు. నన్ను మరింత స్పష్టంగా చెప్పనియ్యి. పదమూడేళ్ల బాలిక ఈ ప్రపంచంలో పూర్తిగా ఒంటరితనం అనుభవిస్తోందంటే ఎవరూ నమ్మరు" అంటూ 1942 జూన్ 12న మొదలు పెట్టి, 1944 ఆగస్టు 1 వరకు%ౌ% 26 నెలల పాటు తనను అనాథను చేసిన యుద్ధం మిగిల్చిన ఒంటరితనాన్ని ఒక డైరీలో రాస్తుంది ఓ అనాథ. డచ్ భాషలో రాసిన ఈ డైరీ 1947లో 'ద డైరీ ఆఫ్ ఎ యంగ్ గర్ల్' పేరుతో ప్రచురితమైంది. ఇలాంటి అనాథలు%ౌ% రాయడానికి అవకాశంలేని విషాదగాథలు%ౌ% కన్నీళ్లు మిగిల్చిన జీవితాలు%ౌ% దిక్కుతోచని బతుకులు అనేకం. యుద్ధం, కరువు, వలసలు, సామాజిక హింస, పేదరికం, ప్రకృతి వైపరీత్యాలు, అంటువ్యాధులు వంటివి పిల్లలు అనాథలుగా మారడానికి కారణమౌతాయి. ప్రపంచవ్యాప్తంగా 18ఏళ్ల లోపు పిల్లలు 15.3 కోట్లమంది అనాథలుగా మారుతున్నారని యునిసెఫ్ వెల్లడించింది. 'ప్రపంచంలో ఎంతోమంది ఒక్క పూట తిండి కోసం ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో మరెంతోమంది కన్నప్రేమను కోల్పోయి తల్లడిల్లుతున్నారు' అంటారు మదర్ థెరిసా.
రెండు ప్రపంచ యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులను అనాథలుగా మిగిల్చాయి. ఇది చరిత్ర రాసిన డైరీ. తాజాగా రష్యా- ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండేళ్లకుపైగా అయింది. గాజాపై ఇజ్రాయెల్ నరమేధం మొదలై ఏడాది దాటిపోయింది. ఈ దేశాల నుంచి లక్షలాది మంది వలసపోయారు. లక్షలాది జీవితాలు అతలాకుతలం అయ్యాయి. గాజాపై ఇజ్రాయెల్ దాడిలో చనిపోయినవారు కాకుండా దాదాపు 19వేలకు పైగా చిన్నారులు అనాథలయ్యారని ఐరాస పిల్లల సంస్థ (యునిసెఫ్) నివేదించింది. ప్రపంచమంతా యుద్ధం గురించి, ఆర్థిక సంక్షోభం గురించే మాట్లాడుతోంది కానీ, యుద్ధం మిగిల్చిన చిన్నారుల గురించి, వారికి యుద్ధం చేసిన గాయాల గురించి అనాథలుగా మారిన వైనం గురించి దృష్టి సారించాల్సిన సమయం ఇది. వారి భవిష్యత్ ఏమిటో అర్థంకాని దుస్థితిలో వారున్నారు. అలాగే, కరువు, వరదలు, విపత్తులు మిగిల్చిన అనాథలు మరికొందరు. అనాథలుగా మిగిలిన వారు అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వుంటుంది. సరైన సంరక్షణ, పేదరికం, అనారోగ్యం, చదువు లేకపోవడం, దోపిడీకి గురవడం వీరిని వేధించే ప్రధాన సమస్యలు. వీరెవరూ పుట్టుకతో అనాథలు కాదు. ఆధిపత్యం కోసం, మతవ్యాప్తి కోసం.. జాతి, భాష, ప్రాంతం వంటి వివక్షతలతో చెలరేగుతున్న యుద్ధాలు మిగిల్చిన అనాథలు వీరు. బంధువుల మధ్య పెరుగుతున్నవారు కొందరైతే ఏ తోడూ లేకుండా అనాథలుగా గడుపుతున్నవారు మరికొందరు. ఏ కొద్దిమందో తప్ప%ౌ% ఎక్కువమంది జీవితాలు దారితప్పి ఆగమై పోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 100కోట్ల మందికి పైగా చిన్నారుల జీవితాలు కడు దుర్భరంగా మారాయి. ప్రతి పదిమందిలో తొమ్మిది మంది పిల్లలు వేధింపులకు గురవుతున్నారని డబ్ల్యుహెచ్ఓ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఆండ్రూ జాక్సన్ వంటి ప్రపంచ నాయకులు, లియో టాల్‌స్టారు వంటి రచయితలు, ఆరోన్ హెర్నాండెజ్ వంటి క్రీడాకారులు, మార్లిన్ మన్రో వంటి సెలబ్రిటీలు కూడా అనాథలుగానే తమ జీవితాలను ప్రారంభించి ఉన్నత శిఖరాలను అధిరోహించారు. సంకల్పం వుంటే.. సాధించలేనిది లేదు. అనాథ పిల్లలు కూడా సమాజంలో అంతర్భాగమే. వారిని సంఘవిద్రోహ శక్తులుగా మారకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా దారి చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. అనాథ పిల్లల చదువు, సంరక్షణ బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలి. 'చిట్టితల్లుల బెదురు కళ్ళలో/ చెదిరిపోతున్న నిదుర కలలు/ ప్రపంచ శాంతి కాముకులకు/ కునుకు పట్టని రాత్రుల్ని/ బహూకరిస్తున్నాయి' అంటారొక కవి. అనాథలవుతున్న పిల్లల దుస్థితిని ఈ ప్రపంచానికి తెలియజెప్పడం కోసం, తల్లిదండ్రులు లేని పిల్లలకు అవగాహన కల్పించడం కోసం, వారి హక్కులను ప్రోత్సహించడం కోసం ప్రత్యేకంగా ఒక రోజును ఏర్పాటు చేశారు.
ప్రతి సంవత్సరం నవంబర్ రెండో సోమవారం 'ప్రపంచ అనాథల దినోత్సం' నిర్వహిస్తారు. 'కూలిన ప్రతి కష్టం దగ్గర/ నిశ్శబ్దంగా కూర్చుని చూస్తాను/ మొలకలాంటిదేదైనా/ కవితని ఎత్తుకుని పైకి లేస్తుందని' అంటారు కవయిత్రి మెర్సీ మార్గరెట్. చిన్నారుల జీవితాలకు భరోసానివ్వాలి. పిల్లలులేని తల్లిదండ్రులు అనాథ బిడ్డలను దత్తత తీసుకునే సత్‌సాంప్రదాయం పరిఢవిల్లాలి. అన్నిటికీ మించి అనాథల శ్రేయస్సు కోసం సమగ్ర చట్టం తేవాలి.

## ప్రభుత్వ భూముల్లో యధేచ్ఛగా నిర్మాణాలు..?



ముదిగుబ్బ :గత వైకాపా పాలనలో ప్రభుత్వ భూములను నాయకులు దర్జాగా కబ్జా చేశారు. వైకాపాకు చెందిన కొందరు నాయకులు ఆక్రమిం చిన భూముల్లో యథేచ్ఛగా నిర్మాణాలు సాగిస్తున్నారు. సర్కారు భూము లు అన్యాక్రాంతమవుతున్నాయని బాధితులు, స్థానికులు అనేకసార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు ఏమాత్రం పట్టిం చుకోవడంలేదు. గతంలో పనిచేసిన తహసీల్దార్లు వైకాపా నాయకులతో కుమ్మక్కై ఆక్రమణలకు పాల్పడ్డారు. దొరిగల్లు పంచాయతీ పరిధిలోని సర్వే నంబరు 1330-1లో మొత్తం 17.90 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో గుట్టపై వైకాపా నాయకులు చదునుచేసి.. ప్లాట్లుగా మార్చుకుని సెంటు రూ.2 లక్షల చొప్పున విక్రయించి సొమ్ము చేసుకు న్నారు. కస్తూర్బా పాఠశాల ఎదురుగా ఉన్న సర్వే నంబరు 826, 1190-3లో 2018లో పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల్లో వైకాపా నాయకుల నకిలీ పత్రాలు సృష్టించి 80 ప్లాట్లుకుపైగా ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టారు. వడ్డేపేట సమీపంలో సర్వే నంబరు 896లో ఎకరం కొండపోరంబోకు భూమి ఉంది. జగనన్న ఇళ్ల పట్టాల పేరుతో అక్రమాలకు తెరలేపారు. వైకాపా నాయకులు ఇళ్ల స్థలాలు ఆక్రమించు కుని ప్రైవేటు వ్యక్తులకు విక్రయించి భారీగా సొమ్ము చేసుకున్నారు. 896-2లో ప్రభుత్వ భూమి కబ్జా చేసి పునాదులు తవ్వారు ప్రభుత్వ మారడంతో.. గతంలో పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాలు, ప్రభుత్వ భూము లను వైకాపా ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా అన్యాక్రాంతం చేశారు. ఆక్రమించిన భూములు రిజిస్ట్రేషన్ కాకపోవడంతో అగ్రిమెంట్ ద్వారా ఇతరులకు విక్రయించి రూ.లక్షల్లో సొమ్ము చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో బాధితులు స్పందిస్తున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## మద్దిశెట్టి సామేలుకి ధన్యవాదాలు


Regd. No. 570 जय श्री राम जय महाकाल
अन्तर्राष्ट्रीय हिन्दू शक्ति सेना
ANTARRASHTRIYA HINDU SHAKTI SENA
जय अखण्ड हिन्दू राष्ट्र
संगठनात्मक नियुक्ति
Ref No.: AHSS/3515/3:25 Date: 05/03/25
नाम: पलगानी श्रीनिवास राव गौड़
पता: तेलंगाना
पद: प्रदेश महामंत्री तेलंगाना
विश्वास है कि आप अपने पद पर रहते हुए संगठन को पूर्ण सहयोग प्रदान करेंगे तथा मठ मन्दिर व आश्रमों में समन्वय स्थापित कर धर्म ध्वजा तथा पौराणिक संस्कृति को पुनः स्थापित कर हिन्दू समाज के उत्थान में नूतन कीर्तिमान स्थापित करेंगे। अंतर्राष्ट्रीय हिन्दू शक्ति सेना आपके उज्ज्वल भविष्य की कामना करती है।
प्रतिलिपि सूचनार्थ
शुभकामनाओं सहित
भवदीय
पं. मनोज कुमार शुक्ल "महाकाल"
(एडवोकेट)
राष्ट्रीय अध्यक्ष

సత్తుపల్లి, మార్చి 15 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర అంతర్జాతీయ హిందూ శక్తి సేనా మహామంత్రి గా పలగాని శ్రీనివాసరావు గౌడ్ ని నియమిస్తూ జాతీయ అధ్యక్షులు మనోజ్ కుమార్ శుక్లా న్యూ ఢిల్లీలోని జాతీయ కార్యాలయం అధికారికంగా నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారికి ఈ అవకాశం కల్పించటం పట్ల అంతర్జాతీయ హిందూ శక్తి సేన జాతీయ ఉపాధ్యక్షులు మరియు దక్షిణ భారత ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలుకి ధన్యవాదాలు తెలిపారు.

## నామ పుట్టిన రోజు సందర్భంగా ముస్లిం పేదలకు వస్త్రాలు పంపిణీ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 15): బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని, బిఆర్ఎస్ యువజన నాయకులు షారుక్ అరాఫత్ , పోట్ల నితీష్ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్, ఖిల్లా ప్రాంతంలోని మహిళలకు చీరలు, డ్రస్‌లు మరియు పురుషులకు లాల్చీ-పైజామాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు నామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో షేక్ ఇమామ్, అభిషేక్ జన్మదిన వేడుకలు





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 15): ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ షేక్ ఇమామ్, కరాటే వేణు కుమారుడు అభిషేక్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జన్మదినం జరుపుకుంటున్న వారిద్దరికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఖమ్మం నగరంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ఉమ్మినేని కృష్ణ అనంతరెడ్డి మొగిలిచర్ల సైదులు కాంపౌండ్ రమేష్ కృష్ణారెడ్డి బోడ శ్రావణ్ ఉపేందర్ దుర్గ నాగేశ్వరరావు నరసింహారావు విప్లవ్ కుమార్ ప్రసాద్ ప్రభాకర్ సమీరా హారిక నాయుడు హరీష్ కిరణ్ఈ వేడుకల్లో పాల్గొని ఇమామ్, అభిషేక్ కు జన్మదిన వేడుకలను తెలిపారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

## జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 15. మీడియాతో మాట్లాడుతూ శాసనసభ లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ శాసనసభలో ప్రజా సమస్యలపై గల మేత్తుతున్న మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని శాసనసభలో స్పీకర్ మీద ఎటువంటి ఆరోపణలు జగదీశ్వర్ రెడ్డి చేయలేదని స్పీకర్ మీద బిఆర్ఎస్ పార్టీకి కూడా ఉందని కావాలనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సస్పెండ్ చేపించాడని శాసనసభ విధానాలకు నిర్ణయాలకు అనుగుణంగా మాట్లాడే సీనియర్ శాసన సభ్యుడు జగదీశ్ రెడ్డి అని అన్నారు.



# సృష్టికి మూలం స్త్రీ ఆ శక్తిని కాపాడుకుందాం... చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి....

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి?తెలంగాణ పత్రిక) మార్చ్ 15సృష్టిలో స్త్రీ శక్తి ఉన్నతమైనదని ప్రకృతికి మరోపేరు స్త్రీ అని అమ్మను పూజించి ,ఆలీని ప్రేమించి ,కూతురుని దీవించి , ముఖ్యంగా స్త్రీని గౌరవించలని ప్రముఖ కవి చేయూత ఫౌండేషన్ చెర్మన్ పుడమి రత్న అవార్డు గ్రహిత వాకిటి రామ్ రెడ్డి పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బముగా శనివారం నాడు పులిగిల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారిని సంధ్య మరియు సెక్రటరి సైదులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమములో చేయూత ఫౌండేషన్ మరియు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ మరియు పాలేర్ల నరసింహ్మా సౌజన్యంతో ముప్పైమూడు మహిళా ఉద్యోగినిలకు శాలువ మరియు నారి శక్తి పురస్కా రంతో మెమెంటో అందించి శాలువతో ఘణంగా సత్కరించారు . ఈ సందర్బముగా ప్రత్యేక అధికారిని సంధ్య మాట్లడుతూ మా సేవలను గుర్తించి స్వచ్చంద సంస్థలు గ్రామంలోని వివిద రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని ఇంత గొప్పగా సన్మానించడం ఆనందం కలిగిందని పేర్కొంటు , స్వచ్చంధ సంస్థల నిర్వహకులు వాకిటి రామ్ రెడ్డి చంద్రకళ వెంకట్ రాంరెడ్డి మరియు పాలేర్ల నరసింహ్మా కృత్ణతలు



తెలిపారు . ఈ కార్యక్రమములో మాజీ సర్పంచులు జక్క వెంకట్ రెడ్డి కొమ్మిడి లక్ష్మ రెడ్డి మాజీ ఎం పి టి సి బండారి ఎల్లయ్య కారోబార్ పైళ్ళ గణపతి రెడ్డి,పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు మాధవి ,హైమవతి ,పల్లెదావఖానా ఎ యన్ యం స్వరూప అంగనివాడి సిబ్బంది ,ఆశ వర్కర్లు , ఫీల్డ్ అసిస్టెంట్ మాలతి , మల్లారెడ్డి,దొడ్డి బిక్షపతి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# - విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కృషి చేయాలి

## కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా

మునగాల - ప్రతినిధి, మార్చి 15, (తెలంగాణ పత్రిక)మునగాల మండల కేంద్రంలో గల ప్రభుత్వ మోడల్ పాఠశాల నందు విద్యార్థులకు లక్ష్యాలు సాధించడం, మంచి అలవాట్లు అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు నందు జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించి వారిలో ఉత్సాహం నింపినారు. ఎస్పీ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత విద్యార్థులు దేశ సంపద దేశ భవిష్యత్తు విద్యార్థులు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో యువతలో మార్పు రావాలి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతగా నడుచుకోవాలని కోరారు. తోటి విద్యార్థులతో మంచిగా కలిసిమెలిసి ఉండాలి అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను పెంచుకొని అవి సాధించే దిశలో కృషి చేయాలని, భవిష్యత్తులో మంచి స్థాయికి గురువులకు తల్లిదండ్రులకు సొంత గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ప్రభుత్వాలు మంచి వసతులతో మంచి విద్యాబోధనని అందిస్తున్నాయని ప్రతి ఒక్కరు చదువుల్లో ముందుండాలని కష్టపడి చదువుకోవాలని నేర్చుకోవాలన్న తపన ప్రతి వారిలో ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే అంశాలను శ్రద్ధగా ఆసక్తితో నేర్చుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా,



ఇంటర్నెట్ ప్రభావం చాలా ఉన్నది విద్యార్థులు దాని ప్రభావానికి లోనవలుండా మంచి కోసం సద్వినియోగం చేసుకోవాలి. రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూల, సైబర్ మోసాల నిర్మూల, మహిళలపై వేధింపు, బెట్టింగ్ లులాంటి సామాజిక అంశాలు అసాంఘిక చర్యలు నిర్మూలించడంలో సమాజంలో చైతన్యం కలిగించాలి అన్నారు. బాధ్యతగా ఉండాలని కోరారు. డ్రగ్స్ వల్ల యువత నిర్వీర్యం అవుతుంది, భవిష్యత్తు నాశనం అవుతుంది డ్రగ్స్ కు దూరంగా ఉండాలి అన్నారు. మహిళలను పెద్దవారిని గౌరవించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ సిఐ రామకృష్ణా రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, పౌరులు అన్నారు.

# అర్హులైన భూమి పేదలకు ఇవ్వాలి..సిపిఐ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 15 భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సర్వే నెంబర్ 8 ప్రభుత్వ భూమి రెండు ఎకరాలు ఖాళీగా ఉంది.ఆ భూమి అర్హులైన పేదలకు ఇవ్వాలని సిపిఐ పార్టీ ఈరోజు ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో పేదలకు భూమి ఇవ్వాలని పేదల నాదుకోవాలని ఇంద్రమిల్లి మంజూరు చేయాలని కోరడం జరిగింది.ఎమ్మార్వోకి మెమోరండం కాపీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారిన పేద ప్రజల బతుకులు మారడం లేదని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అర్హులైన నిరుపేదలు సారామంది పాల్గొన్నారు వీరందరికీ ఇంద పట్టాలి ఇచ్చి ఆదుకోవాలని కోరడం జరిగింది.కార్యక్రమంలో సిపిఐ నాయకులు పున్నబోయిన రవి ప్రజానాట్యమండలి జిల్లా బాజీలో పోతు ప్రవీణ్ భూ పోరాట కమిటీ




నాయకులు మోతే భవాని గారు పార్వతి సంపతి గారు యాట ఉపేందర్ కావిడి మౌనిక వలిగొండ నవీన్ కవిత యాట అనిత సంధ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి శ్రీవేణు గోపాల స్వామి గుడిలో దాన్యాధివాసం



గుండాల, తెలంగాణ పత్రిక:మండల కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి శ్రీ వేణుగోపాల స్వామి శ్రీ భక్త ఆంజనేయస్వామి విగ్రహ యంత్ర ప్రతిష్ట మహెూత్సవం శనివారం ఆలయ ఆవరణలో

మంటపపూజ స్థాపిత దేవత హెూమం అనంతరం దాన్యాధివాసం అన్నదివాసం పుష్పాభివాసం షయాదివాసం అనంతరం గ్రామం లోని ప్రతి ఇంటి నుండి 5 కిలోల బియ్యం నూట ఒక రూపాయితో ప్రతిష్టించే స్తంభాలపై బియ్యము పూలు పండ్లు ద్వజ స్తంభానికి సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి నుండి ఆలయానికి వచ్చేంతవరకు భాజా భజంతులతో డప్పు వాయిద్యాలతో శివశక్తులతో ఆలయ ప్రవేశం చేసి ఆలయంలో ఈ కార్యక్రమం ముగించారు . ఈ సందర్భంగా ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ వేణుగోపాల స్వామి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువా మెమెంటుతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పూజారి ఉప్పుల రమేష్ శర్మ దాతలు ఆవుల వెంకట్ ఆవుల ఉపేందర్ రాస్కచుల బిక్షపతి వాస్తు కుంచాల అంజిరెడ్డి సుశీల కొడపర్తి భాస్కర్ గిరి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

# 3 వ రోజు చేరిన ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షలు

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 15:ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నేరేడుచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్ మాదిగ అధ్యక్షతన నిరవధిక నిరసన దీక్షలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు ఎడవెల్లి చంద్రయ్య మాదిగలు పూలమాల లేసి దీక్షలు ప్రారంభించి మల్లయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సి ఎబిసిడి వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నియమకాలు చేయకూడదని ప్రసంగించడం జరిగింది ఈ కార్యక్రమంలో డప్పు కళామండలి అధ్యక్షులు దొరపల్లి వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఇంజబురి పున్నయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ టౌను ఉపాధ్యక్షులు వింజమూరు వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ కార్యదర్శి శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండలాధ్యక్షులు వడ్లమూడి ఉపేందర్ మాదిగ గిరిజన గ్రామ శాఖ అధ్యక్షులు మిడతపల్లి శ్రీను మాదిగ చిల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఇరువు రవి మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాతాకీ శేఖర్



మాదిగ పెద్ద ముఠా వెంకన్న యంజమూరి ఈదయ యంజమూరి లక్ష్మయ్య ఇంజమూరు సోమయ్య మేడి శేఖర్ ఒగ్గు లింగయ్య కత్తి అనిల్ రాపోలు వెంకన్న నకరికంటి దానియేలు మాదిగ ఎక్స్ ఎంపీటీసీ ఎడవెల్లి రాములు మాదిగ సామేలు మాదిగ మాదిగ యువసేన మండల నాయకులు సాయి మాదిగ ఒగ్గు సైదులు మాదిగ తదితరులు పాల్గొనడం జరిగినది.

## నూతన కార్యవర్గం ఎన్నిక. గుండాల, తెలంగాణ పత్రిక: టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. జహంగీర్.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టి యు డబ్ల్యూజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి జహంగీర్ అన్నారు. శనివారం గుండాల మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా దాసగాని. చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా పొన్నగాని యాదయ్య, కోశాధికారిగా బజ్జూరి నాగరాజు, కార్యదర్శిగా ఆవుల సాయి ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పురుగుల మల్లేష్, మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి, అట్ల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పులి నర్సయ్య,నేవూరి వెంకట్ రెడ్డి, బొమ్మగాని రాజు, పురుగుల మల్లేష్, జవ్వాజి మహేందర్, గోపాల్ దాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వర్తక వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలి : హమాలి కార్మికులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి15 రాజపేట మండలంలో వర్తక వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని, హమాలీలకు నిరంతరం ఉపాధి లభిస్తూనే ఉండాలని హమాలి సంఘం నాయకులు తెలిపారు. శనివారం హెూలీ పండుగ పురస్కరించుకొని వర్తక వ్యాపారులను నేరుగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వర్తక వ్యాపారులు సంతోషంగా, దినదినం వ్యాపారం వృద్ధి చెందుతూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేగు శ్రీశైలం, దయ్యాల సిద్ధులు, బొడ్డుల మహేందర్, కాకర్ల సిద్ధులు, బచ్చలి నర్సింలు, కే. బాపు, వై. బాలరాజు, పుప్పాల ఎల్లయ్య, వై. కిష్టయ్య, రంజిత్, బండి సిద్ధులు తదితరులున్నారు. అంతకుముందు హెూలీ పండుగ వేడుకల్లో పాల్గొని ఒకరిపై ఒకరు రంగుల జల్లుతూ వర్తక వ్యాపారులకు హమాలీలు రంగులు చల్లారు.

## శీర్షిక: జయం మనదే



రాసేసిరా కాగితం రెండు చిన్నవే
కానీ జీవితంలో అర్థం కాని ప్రశ్నలకు
చిక్కు ముడులాంటి జవాబులు ఎన్నో...
తెల్ల కాగితం అని చించి పారేస్తావ్
విలువైన నీ జీవిత గమ్యానికి దారి
వెతికేందుకు పదాలను జోడించి భ ద్ర
పరుస్తావో సుమ.. అంతా నీ నిర్ణయమే
మరి యోచించు. ఖాళీగా కూర్చుంటే
కాలం శూన్యం తలుచుకొని మలుచుకుంటే అన్నీ నీవైపే!..
పట్టుదల లేకపోతే బతుకే భారం అనుకుంటే కానిది, నీ దరికి
రానిది ఏముంది.. మహేందర్ జవ్వాజి ???? తుర్కలశాపురం
గ్రామం. గుండాల మండలం.ఫోన్. 8978503203

## ఆమనగల్లు భద్రకాళి అమ్మవారికి బోనాలు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ, మార్చి 15:వేములపల్లి మండలం అమనగల్లు శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర మహెూత్సవాల సందర్భంగా భారీ ప్రభంజనం తో దేవాలయ ఛైర్మన్ అధ్వర్యంలో అమ్మవారికి అట పాటలతో ఘనంగా బోనాలు సమర్పించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి నడుస్తున్న పద్ధతుల ప్రకారం గత సంవత్సర కంటే ఈసారి అత్యధిక జనాభా పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించడంలో సహకరించిన గ్రామ ప్రజలకు పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయాలకతీతంగా గ్రామ ప్రజలందరూ కలిసి ఒక ఉమ్మడికుటుంబం లాగా జరగబోయే రోజుల్లో ప్రతి ఒక్క పండుగను కలిసి విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం భద్రకాళి అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వలంపట్ల ఝాన్సీ ప్రవీణ్, ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, మేక మాణిక్యం,తాజా మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, మెరుగు జానీ,మేక జయరాజు, వల్లంపట్ల అబ్రహం చింతకాయల వీరేందర్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కోల పెద్ద సైదులు,పేరుమాళ్ల రమేష్ , అవిరెండ్ల సతీష్,గంగయ్య, ఎల్ 21 మాజీ చైర్మన్ మిర్యాల బిక్షమయ్య,గంట కృష్ణయ్య, లోడంగి సైదులు, ధర్మకర్తలు పెరుమాళ్ళ జోజి, బిక్షం రెండకలమ్మ ముత్యాల యుగంధర్ పూజారి రెంటాల మణిశర్మ తదితరులు పాల్గొన్నారు.



## మెగా ఉచిత వైద్య శిబిరాన్ని

# సద్వినియోగం చేసుకోండి

### - పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్



వనపర్తి మార్చి 15 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి: వనపర్తి నియోజకవర్గం లో కొన్ని సంవత్సరాల క్రితం పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన ప్రముఖ డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డి జ్ఞాపకార్థం ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) జిల్లెల ఆదిత్య రెడ్డి ఆర్గనైజర్ ఆధ్వర్యంలో నిర్వహించబడును. గోపాల్ పేట్, రేవల్లి, మండలాలలోని గ్రామ ప్రజలు ఆదివారం 16వ తేదీ నేడు గోపాల్ పేట్ జిల్లా పరిషత్ హై స్కూల్'లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగును. ఉచిత వైద్య శిబిరంలో చెవి, ముక్కు సంబంధిత చికిత్స, కంటి వైద్య పరీక్షలు, జనరల్ సర్జరీ, జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ, పీడో యాట్రిక్స్, చర్మ వ్యాధుల సంబంధిత చికిత్స, కీళ్ల నొప్పులు మొదలగు రోగాలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుంది కావున గోపాల్ పేట్, రేవల్లి మండలాల్లో ఉన్న గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి.పెంటన్న యాదవ్ అన్నారు.

## ఘనంగా ధర్మ సమాజ్ పార్టీ రెండవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బహుజన సిద్ధాంతకర్త కాన్షీరాం 91వ పుట్టినరోజు పండగ



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి తెలంగాణ పత్రిక15ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ధర్మ సమాజ్ పార్టీ రెండవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, మరియు బహుజన సిద్ధాంతకర్త బహుజన పితామహుడు మాన్య శ్రీ కాన్షీ రాం 91 వ జయంతి వేడుకలను చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామ బస్టాండ్ ఆవరణలో గ్రామ ధర్మసమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మరియు మండల అధ్యక్షులు బండారి స్వామి, బండారి నారాయణ లు మాట్లాడుతూ, కొన్ని వందల సంవత్సరాల నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించి, రాజకీయ అధికార పీఠానికి దూరంగా ఉన్న ఈ సమాజానికి కాన్షీ రాం అనే మహనీయుడు, బహుజనులు కూడా రాజ్యాధికారం లోకి ఎలా రావాలో, పని చేసి చూపించారని ఆయనను కొనియాడారు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల రాజ్యం రావాలంటే కాన్షీ రాం బాటలో ప్రయాణం చేసి రాజ్యాధికారాన్ని అంది పుచ్చుకోవాలని వారు సూచించారు. అనంతరం భవిష్యత్తులో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను చైతన్య పరిచి బహుజన రాజ్యాధికారాన్ని సొంతం చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు కురుమయ్య, శివశంకర్, రాధాకృష్ణ, దర్గయ్య, రామకృష్ణ మొలకల పల్లి తిరుపతయ్య, ఈశ్వరయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు ఆపాలి

### - మాట మీద నిలబడని ముఖ్యమంత్రి- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి అనార్హులు- ంవంత్ రెడ్డిని రాజకీయంగా బొంద పెట్టేది మాదిగలే.- ఐదవ రోజుకు చేరిన నిరసన దీక్ష-కొమ్ము చెన్న కేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు



వనపర్తి జిల్లా మార్చి 15 తెలంగాణ పత్రిక ప్రతినిధి: దీక్షా శిబిరాన్ని సందర్శించిన భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ వనపర్తి జిల్లా కమిటీ నుంచి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్, పలుస రమేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగంధం పరంజ్యోతి బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వనపర్తి, పెబ్బేరుమాజీ జడ్పిటిసి పెద్దింటి వెంకటేష్ పద్మ పాల్గొని ప్రసంగించారు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, అట్టడుగు వర్గాల కోసం ప్రశ్నించే గొంతు కాగా ఆరోగ్యశ్రీ వృద్ధులు వితంతుల వికలాంగులు కోసం పోరాటం చేసి అండగా నిలిచారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం మాదిగల పాత్ర కీలకం కావున రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాలలకు ఉద్యోగాలు మాదిగలకు నిరసనలు వెల్లువెత్తాయి పోరాటాల ఫలితంగానే తెలంగాణ ఉద్యమం ఉధృతం చేశారు అసెంబ్లీ సాక్షిగా మేము గతంలో ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేస్తే కేంద్ర ప్రభుత్వానికి పంపినం ఇప్పుడు ప్రస్తుత విద్యా ఉద్యోగ అభివృద్ధి రంగాలలో ఎస్సీ వర్గీకరణ చట్టం చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని తెలిపారు. వనపర్తి పట్టణ దళిత నేతలు ఎస్సీ వర్గీకరణ నిరసన దీక్షకు మద్దతు తెలుపుతూ దీక్షను పూల దండాలు ప్రారంభించారు జరిగింది. ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం యొక్క తీరును నిరసిస్తూ జరుగుతున్న నిరసన దీక్షలు ఈ రోజు 5 వ రోజులుగా కొనసాగుతున్నాయి. ఈ దీక్షలో బూరె శంకర్ మాదిగ మాట్లాడుతూ అబద్ధాలు చెప్పడంలో చెప్పి నమ్మించటంలో దిట్ట తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తున్నాడని, దీనికి సాక్ష్యం నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు మీద నిలబడకపోవడమని తెలియచేయడం జరిగింది. ఆగస్టు 1 నాడు సుప్రీం కోర్టు వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును స్వాగతించి, గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేసి వీలైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పింది వాస్తవం కదా అని ప్రశ్నిస్తున్నాం. ఒకవైపు మాదిగల మీద ప్రేమ ఉన్నది అంటూనే ఇంకో వైపు మాదిగలకు అన్యాయం చేస్తూ ఉద్యోగ నియామకాలు జరపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించడం జరిగింది. మాదిగలను, మాదిగ మాదిగ ఉపకులలను మోసం చేసిన రాజకీయ పార్టీలు చరిత్రలో నిలబడినట్లు లేదు అని తెలియజేస్తున్నాం. ఇగ రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో మాదిగలు తాడో పేడో తేల్చుకునే రోజు అతి దగ్గర్లో ఉందని హెచ్చరించడం జరుగుతుంది. ఇప్పుడు మా నిరసన దీక్షలు టెంట్ కిందనే ఉన్నవని, భవిష్యత్తులో మాదిగల నిరసన కార్యక్రమాలు రోడ్ల మీదకు వచ్చేలా రేవంత్ రెడ్డి చేస్తున్నారని తెలియచేయడం జరిగింది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో యుద్ధానికి సిద్ధం మాదిగ సమాజమంతా. ఈ కార్యక్రమంలో ద్యారపోగు రవి ప్రసాద్ దళిత అభివృద్ధి సంఘం గౌరవ అధ్యక్షులు, జర్నలిస్ట్ బంకల ఆంజనేయులు మహారాజ్, దళిత అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షులు పరంజ్యోతి, బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బంకల సుబ్రహ్మణ్యం, గోల్డ్ బాబురావు, బొల్లి ఎర్ర నాగులు, బాలస్వామి, వెల్టూరు పట్నం సత్యాన్న మాదిగ, మంద పరశురాములు మాదిగ కొమ్ము రాములు మాదిగ వడ్డేమాన్ రవి, బిఆర్ఎస్ గోపాల్ పేట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, నాగరాజు మాదిగ, జిల్లా నాయకులు, యాది మాదిగ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజ్ రీయింబార్ మెంట్ విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్



వనపర్తి జిల్లా మార్చి 15 తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు చెప్పుకుందాం అంటే విద్యాశాఖ మంత్రి లేక సంవత్సరం కాలం గడిచింది పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు మూసివేసే పరిస్థితి అధ్యాపకుల జీవితాలు రోడ్లపాలుజిల్లా కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్, ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవ, సహాయ కార్యదర్శి ఎం.రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, మోహన్, ఆంజనేయులు, రాజవర్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నర్సరీలను సందర్శించిన అధికారులు



ఊరుకొండ మార్చి 15 ( తెలంగాణ పత్రిక )నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో శనివారం రోజు చిన్న ఓబులేసు డిఆర్డిఓ, నాగర్కర్నూల్ , మండలంలోని ఊర్కొండ, ఊర్కొండపేట గ్రామాల్లోని నర్సరీలను సందర్శించి నర్సరీల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. విత్తనాలు నాటినా మొలకత్తని బ్యాగుల్లో నాణ్యమైన క్రొత్త విత్తనాలు గానీ, నారు గానీ నాటి ఈ వర్షాకాలంలో నాటుటకు మొక్కలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్శనలో డిఆర్డిఓ తో పాటు ఈ. కృష్ణయ్య ఎంపీడీఓ, నర్సింహ ఏపీఓ, జగన్ లాల్ ఈసి రామస్వామి, ఇబ్రహీం పంచాయతీ కార్యదర్శులు, ప్రమోద్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## ఇంట్లో దొంగతనం బంగారు డబ్బు చోరీ



పెబ్బేరు వనపర్తి జిల్లా 15 (మార్చి తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో పదో వార్డులో 15-03-025 శనివారము తెల్లవారుజామున బొలిగే గొల్ల బాలకృష్ణ వయసు 55 సంవత్సరాలు వారి ఇంట్లో దొంగలు పడ్డారు. వివరాలు వారి సొంతం ఇల్లు వర్షాకాలంలో నీళ్ల కారుతోందని ఉంటున్నారు. కావున గత 11 రోజుల కిందట మా అమ్మ లక్ష్మీ దేవమ్మ చనిపోవడంతో, బాలకృష్ణ భార్య భర్తలు14 శుక్రవారం రోజ నిద్ర చేయడానికి మళ్లీ మా ఇంటికి వచ్చాము. అనంతరం వాళ్ళ సొంతం ఇంట్లో నిద్రించి, ప్రస్తుతం వాళ్లు ఉంటున్న ఇంట్లోకి ఆయన భార్య తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో వెళ్ళింది ఇల్లు తెరుచుకొని ఇంట్లో సామాను చల్లా చదరగా ఎక్కడివక్కడ పడిపోయాయి. కొంత డబ్బు బంగారం ఉందని స్థానిక ఎస్సై హరిప్రసాద్ రెడ్డి కి మాకు న్యాయం చేయమని ఫిర్యాదు చేయడం జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ పోలీసులు పరిశీలన చేశారు.

## స్పీకర్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఖండిస్తున్నాం



శ్రీరాంగాపూర్ మండలం మర్చి 15 తెలంగాణ పత్రిక: రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో స్పీకర్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాని ఖండిస్తున్నాం. దళిత స్పీకర్ పట్ల అలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ కి క్షమాపణ చెప్పాలి. అసెంబ్లీ లో స్పీకర్ పట్ల చులకనగా మాట్లాడే విధానానికి బీఆర్ఎస్ పార్టీ ముగింపు పలకాలని కోరుతున్నాము.

## ఆర్.ఎం.పి, పి.ఎం.పి ప్రైవేట్ హాస్పిటలను ఆకస్మిక తనిఖీలు

ఎబ్బేరు వనపర్తి జిల్లా15 మార్చి( తెలంగాణ పత్రిక) పెబ్బేరు పట్టణంలో శనివారం రోజు ఆర్ఎంపీలు పి ఎం పీలు నిర్వహిస్తున్న 12 ప్రథమ చికిత్స కేంద్రాల లో మితిమీరిన వైద్యము చేయరాదని వారికి వార్నింగ్ ఇవ్వడం జరిగింది, ఇంకా పెబ్బేరు మండల పరిధి గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలలో తొందరలో తనిఖీలు చేపడతామని చెప్పినారు, అలాగే నాలుగు ప్రైవేట్ హాస్పిటల్ మూడు ల్యాబ్ లు తనిఖీలు చేయడం జరిగింది, మళ్లీ తనిఖీలు చేసినప్పుడు మితిమీరిన వైద్యం అందించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతావని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్లె శ్రీనివాసులు, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బండారు శ్రీనివాసులు, హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు



# ఇచ్చిన హామీలు ఏమైనట్లు

### - జర్నలిస్టులపై అక్కసు వెళ్లగక్కిన ముఖ్యమంత్రి- సోషల్ మీడియా వల్లే ముఖ్యమంత్రి పదవి దక్కింది- కాలగర్భంలో కలవక తప్పదు - ఇదే చివరి కాంగ్రెస్ ప్రభుత్వం



వనపర్తి ప్రతినిధి/గోపాలకృష్ణ మార్చి 15 (తెలంగాణ పత్రిక):ఏది ఏమైనా ముఖ్యమంత్రి కావాలి రెడ్డి ఖాతా తెలంగాణలో తెరవాలి అనే ఉద్దేశంతో ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ నిరుద్యోగ డిక్లరేషన్ రైతు డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్, ఉచిత ఆరు గ్యారెంటీ పథకాల తో పాటు ఇచ్చిన 66 గ్యారెంటీ పథకాలు అమలు చేయలేక ముఖ్యమంత్రి మతిస్థిమితం కోల్పోయి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రూపాయి జీతం లేకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ఎప్పటికప్పుడు బహిరంగం చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి గతం మర్చిపోయి జర్నలిస్టుల ముసుకు విప్పి బట్టలు ఊడగొట్టి శిక్షిస్తామని అసెంబ్లీలో చేసిన ప్రకటన యావత్తు జర్నలిస్టులోకానికి అవమానకరంగా ఉందని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్ట్ సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి, ఎన్నికల ముందు జర్నలిస్టుల కోసం ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ఇప్పటివరకు ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం గడిచిన న్యాయపరంగా జర్నలిస్టులకు ఇవ్వవలసిన అక్రిడేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేకపోతున్నాడు ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పకుండా జర్నలిస్టులను బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరిస్తే జర్నలిస్టులు కూడా చట్టాలను హక్కులను పరిగణంలోకి తీసుకొని ప్రభుత్వంపై సమరశీల పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నట్లు జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఇదే చివరి ప్రభుత్వంగా గుర్తుపెట్టుకోవాలని సూచిస్తున్నారు,రాబోయే 2029 సంవత్సరంలో జరిగే ఎన్నికల లో ఈ ప్రభుత్వం శంకరగిరి మాన్యాలు తప్పవని తెలిసి కూడా ముఖ్యమంత్రి ఇష్టారాజ్యంగా జర్నలిస్టు పైన యూట్యూబ్ ఛానల్ పైన ఆన్లైన్ పత్రికల పైన ఇటీవల కాలంలో కూడా చేసిన విమర్శలు మళ్లీ అసెంబ్లీలో కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా అసలైన జర్నలిస్టులు ఎవరైనా సంగతి ప్రభుత్వం ఎందుకు గుర్తించలేకపోతుందని చేతగాని ప్రభుత్వం చేయలేక కుంటి సాకులు చెబుతూ బెదిరింపులకు పాల్పడుతుందని జర్నలిస్ట్ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి, ఈ రాష్ట్రంలో నిజమైన జర్నలిస్టులు ఎవరు అన్న సంగతి ఈ ప్రభుత్వం ఎంతలోగా నిర్ణయిస్తుందో బహిరంగంగా చెప్పాలని నిర్ణీత కాలం ప్రకటించాలని జర్నలి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటికే అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండు లక్షల ఉద్యోగాలు డిసెంబర్ 2024 నాటికి భక్తి చేస్తామన్న ముఖ్యమంత్రి గత ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగాలను భర్తీ చేసి గొప్పలు చెప్పుకుంటున్నాడని అంతేకాక రైతు రుణమాఫీ పేరుతో నా రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ ఇప్పటివరకు చేయలేదని సంగతి ఆ ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలని రెండు లక్షల రూపాయలకు పై అప్పు కలిగిన రైతులకు కూడా మాఫీ చేస్తామని చెప్పి చివరకు రుణమాఫీ పూర్తిగా చేశామని దొంగ మాటలు డొంకతిరుడు మాటలు చెప్పడం సబబు కాదని అంటున్నారు, అంతేకాక రైతు భరోసా పథకం కూడా ఇవ్వలేక నాలుగు లక్షల ఎకరాల భూములను బ్లాక్ లిస్టులో పెట్టి రైతులకు పంగనామా పెట్టాడని ఆరోపణలు చేశారు, ఈ విధంగా ఇచ్చిన ఉచిత ఆరు గ్యారెంటీ పథకాలను కూడా అమలు చేయాలని ఈ ప్రభుత్వం శంకుస్థాపన పేరుతో నా కాలయాపన చేస్తుందని అలాంటి ప్రభుత్వంపై ఉన్నది ఉన్నట్లు దినపత్రికల్లో మీడియాలో రావడం పట్ల ముఖ్యమంత్రి జీర్ణించుకోలేక దొడ్డి దారిన జర్నలిస్టులపై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నాడని సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు, ముఖ్యమంత్రి పదవి ఉన్నంత మాత్రాన విర్రవీగుతే రాబోయే ఎన్నికల్లో ఏం జరుగుతుందో ముఖ్యమంత్రి గమనించలేక కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ రాష్ట్రం అప్పుల్లో ఉందని చెప్పి వేల కోట్ల రూపాయలు దిగమింగడానికి ప్రయత్నిస్తుందని మంత్రులు ఎమ్మెల్యేలు జీతాలు ఏ విధంగా తీసుకుంటున్నారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నాయకులను ఎవరు గుర్తించాలని ఎక్కడ చూసినా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అవినీతిఅరాచకాలు మితిమీరి పోతున్నాయని వాటికి ఎవరు సమాధానం చెప్పాలని ఎవరు బాధ్యత వహించాలని జర్నలిస్టు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు, అవినీతి అధికారులను అధికార పార్టీకి చెందిన నాయకులు కప్పిపుచ్చుకుంటున్నారని ఈ విషయంపై ప్రభుత్వం స్పష్టంగా ప్రకటన చేయాలని పలువురు అంటున్నారు, అంతేగాక కాంగ్రెస్ పార్టీలో నాయకులను ఎట్లా గుర్తించాలని ప్రతి ఒక్కరు ఖద్దరు చొక్కా ధరించి అధికార పార్టీ పేరు చెప్పి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని దీనికి కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రభుత్వ కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో అధికార కాంగ్రెస్ పార్టీలోని నాయకులు విచ్చలవిడిగా [illegible] సంగతి కిముఖ్యమంత్రికి సమాధానం చెప్పాలని జర్నలి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు, 1995 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధిని కేటాయించి అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయడమే కాక ప్రతి ఒక్క జర్నలిస్టు కుటుంబానికి హెల్త్ కార్డులను ఇంటి స్థలాలను ఇచ్చిన విషయం ఈ కాంగ్రెస్ పార్టీ గుర్తుపెట్టుకోవాలని ఇలాంటి సంక్షేమ పథకాలు జర్నలిస్టులకు అందకుండా ఈ ప్రభుత్వం ముందే బెదిరించి నోరు పెద్దగా చేసుకొని మాట్లాడుతుందని ఈ విషయం పైన వెనక్కి తగ్గితే లేదని జర్నలిస్ట్ సంఘాలు మండిపడుతున్నాయి, ఇచ్చిన హామీలు అమలుచేసి జర్నలిస్టులను గుర్తించాలని అంతవరకు ముఖ్యమంత్రి మౌనం ధరించాలని రుణమాఫీ తో పాటు రైతు భరోసా ఇతర పథకాలు ఎందుకు అమలు చేయలేకపోతున్నాడు ఎన్నికల ముందు చెప్పిన మాటలు తుపాకి రాముడు మాటలు తెలంగాణ ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని సంగతి ముఖ్యమంత్రి గుర్తించుకోవాలని ఈ విషయం ప్రజలు కూడా ప్రజా సంఘాల నాయకులు కూడా ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా గమనిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో అప్పుడు ప్రభుత్వం ఆలోచించుకోవాలని జర్నలిస్టు సంఘాలు సూచనప్రాయంగా తెలిపారు.

# అక్రమ బెట్టింగ్ యాప్‌లు గేమింగ్ లపై కొరడా

### - జిల్లా ఎస్పీ హెచ్చరిక



సిరిసిల్ల టౌన్ మార్చి 15 (తెలంగాణ పత్రిక ) అక్రమ బెట్టింగ్ యాప్ లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరినైనా ఉపేక్షించేది లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హెచ్చరించారు.సోషల్ మీడియా వేదికగా ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ యాప్స్ లను ప్రోత్సహించే వారి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. యువత విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమ్ యాప్లకి అలవాటు పడి అప్పుల పాలు కావద్దని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అన్నారు. వీటిని ప్రోత్సహించిన వారిపై కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత, విద్యార్థులు వీటికి బానిసలుగా మారి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా ప్రోత్సహించే వారి వల్ల యువతలో ఈ వ్యసనం పెరుగుతుందన్నారు. వీటిని కట్టడి చేయడానికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. ఈ అక్రమ బెట్టింగ్ ఆన్లైన్ గేమ్ లో ఆడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లో నిర్వాహకులు సూచనల ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని ఫేక్ లింక్స్ లో వ్యక్తిగత సమాచారం, అకౌంటు వివరాలు తెలుసుకునే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఘనంగా కాన్షీరాం 91 వ జయంతి వేడుకలు

### - బహుజన రాజ్యాధికార దిశగా పాయనిద్దాం భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్.



వేములవాడ,మార్చి,15, తెలంగాణ పత్రిక. వేములవాడ ఈరోజు మాన్యవర్ కాన్షీరాం 91 వ జయంతి వేడుకలను భీమ్ ఆర్మీ జిల్లా కమిటి తరుపున వేములవాడ నంది కామన్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ , మన్యవర్ కన్షిరాం గారు 1934 మార్చి 15 నా పంజాబ్ రాష్ట్రంలో రోపర్ జిల్లా లో చమర్ కులం లో పుట్టి చిన్న నాటి నుండే సామాజిక చరిత్ర అంశాల పైన అవగాహన ఉన్నా వ్యక్తి అని తను చదువు లో ముందు ఉండి అంటూ ,చేస్తున్న ఉద్యోగములో కుల వివక్ష కు గురిఅయిన , సామాజిక అసమానతలకు అంటరాని తనానికి కారణాలు ఏంటి అని తెలుసు కునుడు కోసం మహాత్మాపులే ,పెరియార్ రామస్వామి,అంబేద్కర్ గారి జీవితాలను వారి ఆలోచన విధానాన్ని చదివి , మరి ముఖ్యంగా బాబా సాహెబ్ అంబేద్కర్ గారి కుల వివక్ష పుస్తకం ద్వారా పూర్తి స్థాయిలో ప్రేరణ పొంది, ఈ సామాజిక అసమానతలకు అంబేద్కర్ కోరుకున్న రాజ్యాధికారం సాధించడమే పరిష్కారం మార్గం అని ,దాని కోసం తన వ్యక్తిగత జీవితాన్ని దూరం పెట్టి తన తల్లి కి ఒక ఉత్తరం రాస్తూ నా మిద ఆశలు పెట్టుకోకాండి ఉత్తరం రాస్తూ, జీవితాంతం ఇంటి మొకం చూడని గొప్ప వ్యక్తి కన్షిరామ్ గారని అన్నారు...దేశం లో అధికారంలో ఉన్నా 15 % జనాభా చేతి నుండి నూటికి 85 % ఉన్న సమాజానికి అధికారం అంటకట్టడం కోసం ఓటు మావి - సీట్లు మీవ ఇకపై చెల్లదు అని గర్జించి ఒక ఓటు - ఒక నోటు అనే నినాదం తో ఓటు చైతన్యం తేవడానికి సాంస్కృతిక ,ఆర్థిక ,సామాజిక అంశాల పైన అనేక సైకిలు యాత్రులు చేసినాడు అని, ఎస్సీ ఎస్టీ బీసీ కులాల ఉద్యోగాలను మేల్కొలపడానికి 1971 లో బంసేఫ్ ను ఏర్పాటు చేసి ఉద్యోగులను చైతన్యం చేసినడు అని ,అలాగే 1984 లో రాజకీయ పార్టీ బీఎస్పీ నీ ఏర్పాటు చేసి దేశం లోనే అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తర్ ప్రదేశ్ బీఎస్పీ నీ అధికారం లోకి తెచ్చాడని ,మూడు సార్లు ముఖ్యమంత్రిగా దళిత మహిళ మాయావతికి చేసిన ఘనత మన్యవర్ కన్షిరాం గారిది అని అన్నారు.. అలాంటి మహా నేత ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మహనీయులు ఆలోచన విధానములో నడుస్తూ ..రానున్న రోజుల్లో గల్లి నుండి ఢిల్లీ వరకు ఓటు చైతన్యం తీసుకస్తూ బహుజన రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని అన్నారు దీనికి ఎస్సీ ఎస్టీ బీసీ లంత ఎక తాటి పైకి రావాల్సిన అవసరం ఎంతయినా ఉందని అన్నారు... ఈ కార్యక్రమం లో బీఎస్పీ జిల్లా నాయకులు దొబ్బల నరేష్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవురం సురేష్, ముదిరాజు సంఘం జిల్లా నాయకులు రవికుమార్ ,కన్షిరం ఉత్సవ కమిటీ అధ్యక్షులు దొబ్బల స్వామి , నాయకులు ఆకాశ్,రాజు ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో రేపటి నుంచి శివ కళ్యాణ మహోత్సవం...



వేములవాడ,మార్చి,15, తెలంగాణ పత్రిక స్వామి వారి కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి:ఈవో వినోద్ రెడ్డివేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శివ కళ్యాణం కన్నుల పండువగా జరగనుందని శనివారం ఒక ప్రకటనలో ఈవో వినోద్ తెలిపారు. రేపటి నుంచి అనగా ఆదివారం నుండి ఐదు రోజుల పాటు శివ కళ్యాణం ఉంటది కాబట్టి అధిక సంఖ్యలో హాజరై స్వామి .వారి దివ్య కళ్యాణాన్ని తిలకించి సేవలో తరించాలని కోరారు. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకమైన వేదిక ఏర్పాటు చేసి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష అట్టలు పెన్నుల పంపిణీ



మెట్టుపల్లి, మార్చి, 15 ( తెలంగాణ పత్రిక )లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్టుపల్లి జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ ప్రాథమిక పాఠశాల లో పదవ తరగతి 55 మంది విద్యార్థులకు పెన్నులు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు.లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గర్ల్స్ హైస్కూల్లో అట్టలు,పెన్నులు పంపిణీ చేయడం జరిగిందని, ఈరోజు ఇక్కడ చేయడం జరిగిందని ప్రతి సంవత్సరం విద్యార్థులకు పెన్నులు పరీక్ష అట్టలు లైన్స్ క్లబ్ ద్వారా పంపిణీ జరుగుతుందని అన్నారు. ఇవే కాకుండా లైన్స్ క్లబ్ అధ్యర్యంలో ఎండాకాలం, వానకాలం,చలికాలంలో చెద్దర్లు పంపిణీ అంబ్రెల్లా పంపిణీ కార్యక్రమం కంటి శిబిరాలు గుండె కు సంబంధించిన చికిత్స శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే పేదల సేవల్లో లయన్స్ క్లబ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గుండా రాకేష్ క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్, చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్, మర్రి భాస్కర్ ,మహాజన శివకుమార్, కటకం రాకేష్, ఇల్లెందుల వెంకటేశ్వర్లు ,వేల్మల శ్రీనివాసరావు, హెచ్ఎం కె నారాయణ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 15 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో యూత్ కాంగ్రెస్ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేశారని వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అర్జున్ గౌడ్, సంతోష్, సాయి తేజ, నల్ల ప్రదీప్, హేమంతు పాల్గొన్నారు

# కేంద్రమంత్రి బండి సంజయ్ పర్యటన విజయవంతం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్



వేములవాడ,మార్చి,15, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో భీమేశ్వర గార్డెన్ లో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రేపు అనగా 16.03.2025 ఆదివారం రోజున జిల్లా కేంద్రం సిరిసిల్లలో జరగబోయే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి వేములవాడ కార్యకర్తలు నాయకుల అధిక సంఖ్యలో తరలి వెళ్దామని కోరడం జరిగినది రానున్న మున్సిపల్ ఎన్నకల్లో గెలుపే లక్ష్యంగా అందరం పనిచేస్తూ పార్టీ ప్రతీ కార్యక్రమం లో పాల్గొనాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది ఈ సమావేశంలో వివేక్ రెడ్డి, రాజ్ కుమార్,శ్రీనివాస్,హన్మండ్లు , మనోజ్ ,కృష్ణ ,సాయి,యశ్వంత్ ,మోక్షిత్ ,కిరణ్, మరియు అన్ని బూత్ ల అధ్యక్షులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివ కళ్యాణం పై శీత కన్ను..?

### - విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు



వేములవాడ,మార్చి,15, తెలంగాణ పత్రికవేములవాడ దక్షిణ కాశీగా పేరుగాంచిన తెలంగాణ రాష్ట్రములో ప్రసిద్ధిగాంచిన శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో శివకళ్యాణంపై ఆలయ అధికారులు శీత కన్ను ప్రదర్శిస్తున్నారు.ప్రతి సంవత్సరం శివరాత్రి తర్వాత వచ్చే పౌర్ణమి తర్వాత రోజున జరిగే శివ కళ్యాణం ప్రచారం లేక పోవడం, మామిడి తోరణాలు అరటి చెట్లు ఏర్పాట్లు లేకపోవడం,ఇతర పనులు తూ తూ మంత్రంగా జరుగుతున్నాయి. కాబట్టి అధికారులు,ప్రభుత్వం సత్వరమే మేలుకొని విస్తృత ఏర్పాట్లు చేసి భక్తులకు వసత సౌకర్యలు , త్రాగునీరు, మజ్జిగ,ఉచిత ప్రసాద వితరణ,భక్తులు అందరూ కళ్యాణ వేడుకలు చూసేటట్టు ఎల్ఈడి స్క్రీన్ లతో ఏర్పాటు చేసి, ప్రచార రథంతో పట్టణంతోపాటు పరిసర గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రచార రథాన్ని వినియోగంలోకి తేవాలని కోరారు.

# పేదింటి ఆడపిల్ల పెళ్ళికి అండగా కొత్త జయపాల్ రెడ్డి



గంగాధర మండలం (తెలంగాణ పత్రిక మార్చి 15) కొండయ్యపల్లి గ్రామానికి చెందిన ద్యావ దుర్గయ్యకు ముగ్గురు ఆడపిల్లలు చాలా నిరుపేద కుటుంబం రెక్కాడితే గాని కుటుంబం గడవని పరిస్థితి అష్టకష్టాలు పడి ఇద్దరు కూతుళ్ళ పెళ్లి చేసాడు.ఆ పేద తండ్రి ఇప్పుడు చిన్న కూతురు ద్యావ జ్యోతికి మంచి సంబంధం రావడంతో పెళ్లి ఎలా చేయాలో తెలియని ఆ తండ్రి తెలిసినవారి సహకారంతో కొత్త జయపాల్ రెడ్డి నీ సంప్రదించగా, జయపాల్ రెడ్డి పెద్ద మనసుతో ఆ ఆడపిల్ల పెళ్ళికి 5000 వేల రూపాయలతో పాటు 50కిలోల రైస్ అందించారు. గతంలో కూడా ఇదే కుటుంబానికి తాతయ్య, నానమ్మ లు చనిపోతే దహన సంస్కారలకు కూడా డబ్బులు లేని పరిస్థితిలో 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఆడపిల్ల పెళ్లి అనగానే జయపాల్ రెడ్డి బాబాయ్ అయిన కర్ర సత్యనారాయణ రెడ్డి తనవంతుగా 5000రూపాయలు పంపించారు. ప్రతి ఆపద విషయంలో కొండయ్యపల్లి గ్రామానికి పెద్దన్నల అండగా నిలుస్తున్న కొత్త జయపాల్ రెడ్డి కి సహాయం చేసిన ఇంటి యజమానులు కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయండి

### - టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్

సిరిసిల్ల టౌన్ మార్చి 15 (తెలంగాణ పత్రిక) టి ఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సమావేశం శనివారం జిల్లా అధ్యక్షుడు పరకాల రవీందర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన రాష్ట్ర శాఖ అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ గత రెండున్నర ఏళ్లుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాలేదన్నారు. గత ఏడాది మార్చి నుంచి రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాచ్యూటీ కమిటీ కమిటీ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాలుగు డిఏ బకాయిలను వెంటనే ప్రకటించాలని, పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించి, ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. 317 బాధితులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సి పి ఎస్ రద్దు చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. అన్ని జిల్లాలకు డిఇఓ, అన్ని మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తన సమస్యల పరిష్కారానికి దశల వారి ఉద్యమ కార్యాచరణను ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, సీనియర్ నాయకులు పాకాల శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు జి. మహేందర్ రావు, కోశాధికారి అంబటి రమేష్, జిల్లా కార్యదర్శి పొలాస మల్లేశం, వి మధుసూదన్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి..

### - తిరుపతి నాయక్ మాజీ వైస్ ఎంపిపి కొత్తపల్లి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 15: చింతకుంట గ్రామానికి చెందిన మేరుగు అద్విత్ సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కును కొత్తపెల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ పంపిణి చేయడం జరిగింది ఈ సందర్భగా భూక్యా తిరుపతి నాయక్ మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న నిరుపేదలందరికీ సీఎంఆర్ఏ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించడం కోసం స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు గంగుల కమలాకర్ సహకారంతో చింతకుంటలో సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యానికి గురై వైద్యం కోసం అనేక కష్టాలు పడి అప్పులు చేసి తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించుకుంటే ఆర్థిక పరిస్థితి ఏర్పడి అనేక ఇబ్బందులు అవుతున్న సందర్భంగా ప్రభుత్వమే వైద్యానికి అయిన ఖర్చులకు గాను కొంత సహాయాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగానే చింతకుంట గ్రామానికి మంజూరు కావడం జరిగిందని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి మరియు స్థానిక మాజీ మంత్రివర్యులు గంగుల కమలాకర్ కి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి చింతకుంట గ్రామ ప్రజల వైపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు

# బీరప్ప గుడి నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం



గంగాధర మండలం (తెలంగాణ పత్రిక మార్చి 15) గర్షకుర్తి గ్రామంలో బీరప్పగుడి ఆవరణము సందర్శించి నా తూడి లచ్చన్న పదివేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది, తుడి లచ్చున్న కి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి శాలువతో సన్మానించారు కురుమ సంఘం అధ్యక్షులు పల్లమల్లిక్,సొసైటీ ప్రెసిడెంట్ పుల్ల కనకయ్య,పల్ల మల్లేశం, గుంటి మల్లేశం, కర్ణాకర్, రవీందర్, ప్రవీన్ కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నేడు జిల్లాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పర్యటన

**- మోసం రమేష్, సిపిఎం ఘన కార్యదర్శి.**

రాజన్న సిరిసిల్ల బ్యూరో. మార్చ్ 15. (తెలంగాణ పత్రిక) ఇటీవల నూతనంగా ఎన్నికైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆదివారం జిల్లాలో తొలిసారిగా పర్యటించినునట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముశం రమేష్ తెలిపారు. శనివారం ఆయన తెలంగాణ పత్రికతో మాట్లాడుతూ ఆదివారం సిరిసిల్ల మానేరు వంతెన డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం నుంచి సిపిఎం రాష్ట్ర కార్యదర్శికి స్వాగతం పలుకుతామని అనంతరం అంబా భవాని ఆలయంలో కార్మికులతో ఆయన మాట్లాడతారని తెలిపారు. పర్యటన ను విజయవంతం చేయాలని సిపిఎం శ్రేణులు హాజరు కావాలని కోరారు.

# డ్రగ్స్ విక్రయాలు ఆందోళన కలిగిస్తున్నాయి...

**- వాటిపై ఉక్కుపాదం మోపాలి**
**- ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ నివ్వాలి**
**- డ్రగ్స్ దందా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**- భేటీ బచావో భేటీ పడావో అద్భుత ఫలితాలనిస్తోంది**
**- అమ్మాయి పుడితే భారం కాదు...భరోసా**
**- మహిళాభ్యున్నతికి మోదీ అమలు చేస్తున్న కార్యక్రమాలు భేష్...**
**- కరీంనగర్ లో టెన్త్ విద్యార్ధినులందరికీ సైకిళ్ల అందజేస్తా**
**- ప్రభుత్వ హాస్టళ్లలో వాషింగ్ మెషిన్లు అందజేస్తా**
**- కరీంనగర్"బేటీ బచావో బేటీ పఢావో" కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు...**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 15:డ్రగ్స్ విక్రయాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. చిన్న పిల్లల ద్వారా డ్రగ్స్ ను విక్రయిస్తూ దందా కొనసాగిస్తున్నారని చెప్పారు. డ్రగ్స్ దందాపై ఉక్కు పాదం మోపాలని పోలీసులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు."బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా ఈరోజు కరీంనగర్ లోని టీఎన్జీవో హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ ఆలం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ ఏమన్నారంటే....ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లని రక్షించండి అనే నినాదంతో ప్రధానమంత్రి మోదీ 2015లో ప్రారంభించారు. గతంలో ఆడపిల్ల అంటే భారమని భావించే పరిస్థితుల నుండి ఆడపిల్ల అంటే భరోసా అని భావించే స్థాయికి తీసుకొచ్చిన ఘనత మోదీదే. ఆడపిల్ల పుడితే 'భేటీ జన్మోత్సవ్' పేరుతో పండుగలా సంబురాలు జరుపుకుంటున్నాం. ఆడపిల్ల పుడితే 'సెల్ఫీ విత్ డాటర్స్' వంటి కార్యక్రమాలతో ప్రచారం చేస్తున్నం. అమ్మాయిలు లేని ఇల్లు శోభనివ్వదు. ఏ మాత్రం కళ లేనిదిగా ఉంటుంది. విద్య, ఉద్యోగాల్లో అమ్మాయిలు పోటీ పడుతున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇందుకు నిదర్శనం. అద్భుతంగా పనిచేస్తున్నారు. ఈరోజు కలెక్టర్ ఆధ్వర్యంలో 100 మందికి సైకిళ్లు ఇవ్వడం సంతోషంగా ఉంది. అట్లాగే 9వ తరగతి నుండి 10 వ తరగతికి వెళ్లే ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధినులందరికీ ఎంపీ లాడ్స్ నిధులతో సైకిళ్లు అందిస్తా. అట్లాగే ప్రతి హాస్టల్ కు సీఎస్సార్ ఫండ్స్ తో వాషింగ్ మిషన్స్ కు అందజేస్తా. సీఎస్సార్ ఫండ్స్ లేదా ఎంపీ లాడ్స్ తో కరీంనగర్ స్పోర్ట్ స్కూల్ లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు క్రుషి చేస్తా...మోదీ తీసుకున్న నిర్ణయాలవల్ల అమ్మాయిల రక్షణతోపాటు మహిళా అభ్యున్నతి విషయంలో అద్భుతమైన ఫలితాలొచ్చాయి. లింగ వివక్షను కఠినంగా అణిచివేయగలిగినం. మిషన్ ఇంద్రధనుష్ పథకాన్ని తీసుకొచ్చి గర్భిణీ స్త్రీలను ఆరోగ్యంగా ఉంచుతున్నం. గర్భిణీ స్త్రీలు, పుట్టబోయే పిల్లలకు పూర్తి రోగనిరోధక శక్తిని అందించేందుకు సకాలంలో అన్నిరకాల టీకాలు వేయిస్తూ మాతా, శిశు మరణాలను రేటును గణనీయంగా తగ్గించినం. అట్లాగే ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం తీసుకొచ్చి గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు 5 నుండి 6 వేల రూపాయల చొప్పున 3 విడతలుగా ఆర్ధిక సాయం అందిస్తున్నం. కిషోరి శక్తి యోజన పథకం ద్వారా 11-18 సంవత్సరాల వయస్సు గల బాలికలకు విద్య, వైద్యం అందిస్తున్నం. ముద్ర యోజన పేరుతో ఆడపిల్లలకు పెద్ద ఎత్తున రుణాలిస్తున్నం. ఆడపిల్లల పట్ల హేళనగా వ్యహరిస్తే కఠిన చర్యలూ తీసుకుంటున్నాం. బాధాకరమైన విషయం ఏందంటే....కొన్ని కళాశాలలు డ్రగ్స్ కు అడ్డాగా మారాయి. ఇయాళ గల్లీ గల్లీలో చిన్న పిల్లల ద్వారా డ్రగ్స్ ను విక్రయిస్తున్నారు. దీనివల్ల సమాజంలో అనర్ధాలు జరిగే ప్రమాముంది. ఈ విషయంలో పాలకులు పోలీసులు పూర్తి స్వేచ్ఛ నివ్వాలి. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలి. ఎంతటి వారినైనా సరే కఠినంగా వ్యవహరించేలా అధికారాలివ్వాలి. దయచేసి రాజకీయ కోణంతో ఆలోచించకుండా డ్రగ్స్ రహిత సమాజంగా మార్చాలని కోరుతున్నా. డ్రగ్స్ దందా చేసే వాళ్లతోపాటు మీడియేటర్స్ పైనా ఉక్కుపాదం మోపాలి.

# జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ పై నిరసన..



హుజురాబాద్ మార్చి 15 (తెలంగాణ పత్రిక) బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ పై శనివారం హుజురాబాద్ లో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రజల పక్షాన మాట్లాడటమే జగదీశ్వర్ రెడ్డి చేసిన తప్పు అంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు సరిగా లేవని, ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలదీస్తే జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపేసిందని అన్నారు. కాంట్రాక్టర్ల కమిషన్ల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజల బాగోగులు అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 15 నెలలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు మాత్రం అమలు కావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తెలంగాణ ప్రజలు అసహనంగా ఉన్నారని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఇక రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రభుత్వాన్ని ఎండగడతామన్నారు. ప్రజల తరఫున మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మండలాధ్యక్షుడు ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ఉమామహేశ్వర్, కేసిరెడ్డి లావణ్య, ముక్క రమేష్, కుమార్, ఇమ్రాన్, ధనవర్ష రాజు లతో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అంతరించి పోతున్న బీసీ కులాల చేతి వృత్తుల సంక్షేమంకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి...

**- జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు**



వేములవాడ,మార్చి,15,తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో ఈరోజు బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన బిసి నేతల సమావేశంలో బిసి సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్. మాట్లాడుతూ కుల వృత్తులు కనుమరుగై కూలీలుగా మారుతున్న బీసీల సంక్షేమంకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి.కుల వృత్తులు సాగక చితికి పోతున్న బీసీల బ్రతుకులు భాగుకై బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి. 2025-2026 వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 19 శాసనసభలో ప్రవేశపెట్టనున్నది.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 19 న అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో బీసీల సంక్షేమం కోసం, బీసీల జనాభ ప్రాతిప్రథికన నిధులు కేటాయించాలని, ప్రభుత్వాన్ని కోరారు.గతంలో బీసీ కులాల వారు వారి కులవృత్తులు చేసుకుంటూ,వారి కుటుంబాలను పోషించుకున్నారని, పిల్లలకు మంచి విద్యను అందించి దర్జాగా బ్రతికారని నరేందర్ అన్నారు. కానీ రోజు ,రోజుకు కుల చేతివృత్తులు అంతరించిపోతుండడంతో ఉపాధి అవకాశాలు తక్కువ అయి,జీవనోపాధి కష్టంగా మారి, బ్రతుకులు బరువై, విధి లేని పరిస్థితుల్లో,దిక్కుతోచని స్థితిలో గల్ఫ్ దేశాలకు వెళ్ళు చున్నారని,గల్ఫ్ దేశాల్లో మోసపోయి, గల్ఫ్ దేశాలు విధించిన ఆంక్షలతో తిరిగి స్వగ్రామాలకు చేరుకొని,ఉపాధి లేక చేసిన అప్పులు తీర్చలేక మనో వేదనతో,వారి బ్రతుకులు చితికి పోతున్నాయని పొలాస నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ కులాలకు పూర్వవైభం రావాలని, గతంలో మాధిరిగా కుల వృత్తులు చేసుకుంటూ దర్జాగా బ్రతకాలని, బీసీ కులాలకు చెందని వారు, ఇతర కులాలవారు, ఇతర రాష్ట్రాల వారు పెద్ద, పెద్ద పెట్టుబడులు పెట్టి, బీసీ కులాలు తయారు చేయు వస్తువులను మిషనరీల ద్వార తయారు చేసి ,పెద్ద,పెద్ద షోరూముల ద్వార విక్రఇంచుచున్నారనీ, బడా పారిశ్రామిక వేత్తలతో, బడా వ్యాపారులతో బడుగు,బలహీన వర్గాలకు చెందిన బీసీ కులాలు పోటీ పడలేక ,కూలీలుగా మారి వారి వద్దనే పని చేయడం చాలా బాధాకరమని నరేందర్ అన్నారు.కనుమరుగైతున్న కుల వృత్తులను కాపాడుటకు గాను,బడా వ్యాపారులతో పోటీ తట్టుకొనుటకు గాను ,అన్ని బీసీ కులాలకు ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, అట్టి కార్పొరేషన్ల ద్వార బీసీల సంక్షేమం కొరకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను పోలాస నరేందర్ కోరారు. సమావేశంలో పాల్గొన్న బీసీ సాధికారిత సంఘం నేతలు ఇల్లందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి,అంబటి సంతోష్ జిల్లా ఉపాధ్యక్షులు, సిహెచ్.రామస్వామి గౌడ్ జిల్లా కోశాధికారి, చేను హె లపతి పట్టణ ఉపాధ్యక్షులు, ఎట్టము సాయి కృష్ణ పట్టణ యువత వర్కింగ్ ప్రెసిడెంట్, ఉయ్యాల భూమయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి, కుంభం రవీందర్ పట్టణ ఉపాధ్యక్షులు,అన్నారపు ఇస్తారో పట్టణ కార్య నిర్వాక కార్యదర్శి,కైర పర్శరాములు మండల యువత కన్వీనర్, ఏ.నాగరాజు పట్టణ యువత అధికార ప్రతినిధి, బోగ శ్రీధర్ కార్యదర్శి,కంసాని శ్రీధర్ పట్టణ ప్రచార కార్యదర్శి, ముద్రకొల అన్వేష్ పట్టణ సంయుక్త కార్యదర్శి,చవాన్ అర్జున్ పట్టణ ఉపాధ్యక్షులు,ఎన్నారపు అంజయ్య,అన్నారు పెద్ద అంజయ్య పట్టణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం రోజున అన్న వితరణ







**- ఎస్ ఎస్ సి 1993-94 విద్యార్థులు**

గంగాధర మండలం (తెలంగాణ పత్రిక మార్చి 15) గర్శకుర్తి గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి 1993-1994 విద్యార్థులు అందరూ కలిసి ఏడు సంవత్సరంల నుండి అన్న వితరణ కార్యక్రమం చేస్తున్నారు 1993-94 ఎస్ఎస్సి విద్యార్థులు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉన్నంతవరకు మేము ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల చివరి రోజు రథోత్సవం కు వచ్చిన భక్తులకు ఇలాగే అన్న వితరణ కార్యక్రమం చేస్తాము అని చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు వీరిని అభినందించారు

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

గంగాధర(తెలంగాణ ప్రతిక మార్చి 15) గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా రథోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగ జరిగింది. ప్రధాన అర్చకులు మంగయ్య, చక్రపాణి, శ్రీకాంత్ ,సంతోష్ , యాదగిరాచార్యులు వంశీ ప్రత్యేక పూజలు అర్చనలు చేసి స్వామివారిని రథంపై కూర్చోబెట్టి వెంకటేశ్వర ఆలయం చుట్టూ కోలాటాలు బోనాలు తిరుగుచు అందరికీ దర్శన భాగ్యం కలిగించారు. భజన మండలి వారిచే భజన కీర్తనలను ఆలకించి, అందరిని ఆకట్టుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కల్వకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడు రోజులు ఈ బ్రహ్మోత్సవాలు చాలా బ్రహ్మాండంగా జరిగాయి 7 రోజులు మొదటి రోజు 9వ తేదీ ఆదివారం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు సేవా స్వామి ఆలయ ప్రవేశం సోమవారం స్వామివారి కల్యాణ మహోత్సవం మంగళవారం గర్శకుర్తి కమటం రాజమల్లు బృందం చే భజనలు, కళాకారులకే సంగీత విభవారి కార్యక్రమం మాత శ్రీ భజన మండలి కరీంనగర్ వారిచే అన్నమాచార్య కీర్తనలు మరియు భజన బుధవారం రోజున భాష్యం శ్రీనివాసచారి బృందంతో సదాస్యం వేద గోష్టి ప్రముఖ కవి వాగ్గేయకారుడు శ్రీ రుక్మాబట్ల నరసింహస్వామి రామాంజపేట గేయ రామాయణం హరికథ, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి రామాంజపేట నరసింహస్వామికి జేజేలు పలికారు గురువారం అనుమాత్ వాహనంపై డోలొచ్చాం ప్రముఖ హరికథ కళాకారుని శ్రీమతి వావిలాల నాగరాణి భగవతారిని చే హరికథ కార్యక్రమం శుక్రవారం రోజున సాయంత్రం వెంకటేశ్వర ఆలయం చుట్టూ ఎడ్లబండ్లు వాహనంలు వెంకటేశ్వర ఆలయం చుట్టూ ఆనవాయితీ ప్రకారం వాహనంలు తింప్పరు శేష వాహనంపై గర్శకుర్తి కోలాట బృందం కోలాటం , రాత్రి 8 గంటల నుండి ప్రముఖ కళాకారులచే గర్శకుర్తి శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో బజన కార్యక్రమం శనివారం రోజున రథోత్సవం కేశవ పూర్ణాహుతి శక్రస్నానం ఒగ్గు మహిపాల్ బృందంతే ఒగ్గు నాట్యం మరియు కోలాటం ఏడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆర్థికంగా సహాయం చేసిన వారికి, నా తోడు ఉంటూ నాకు సాయపడిన భక్తులకు తోటి మిత్రులకు మరియు ఎలాంటి ఆటంకాలు గొడవలు జరగకుండా చూసుకున్న







గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వచ్చిన గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, ప్రజాపతినిధులు యువకులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?...

- కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేయడమే
- డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలేదు...దక్షిణాదికి అన్యాయం జరుగుతుంది?
- కేసీఆర్ ఇట్లనే చేస్తే ప్రజలు గద్దె దింపేసిన సంగతి గుర్తుంచుకోండి
- 6 గ్యారంటీలపైన, ప్రజా సమస్యలపై చర్చించే దమ్ముందా?
- 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతున్నా పట్టింపులేదా?
- హైదరాబాద్ డ్రగ్స్ కు అడ్డాగా మారినా చర్యలేవి?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై డ్రామాలాడుతున్నయ్
- జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమే
- బీఆర్ఎస్ ను పెంచి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర
- ఆ రెండు పార్టీలే రహస్య భేటీలు జరుపుతున్నాయి

## - కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 15:తెలంగాణకు నిధులివ్వడం లేదని కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ పై కేంద్రం గైడ్ లైన్స్ రూపొందించలేదని, ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు. నిర్ణయమే తీసుకోనప్పుడు దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తమిళనాడులో డీఎంకే, కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అందుకే లేని సమస్యలను సృష్టించి కేంద్రాన్ని బదనాం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ లో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ నిర్ణయం కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాదించడంతో ఆ రెండు పార్టీలకు దిక్కుతోచడం లేదన్నారు. అందుకే అసెంబ్లీలో సస్పెన్షన్ పేరుతో బీఆర్ఎస్ కు మరో ఆయుధాన్ని కాంగ్రెస్ అందించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీని జాకీ పెట్టినా లేపినా ప్రజలు నమ్మడం లేదనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. శనివారం కరీంనగర్ లో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాజాసింగ్ వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా స్పందిస్తూ....రాజాసింగ్ వ్యాఖ్యలను నేను వినలేదు...బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే రహస్య భేటీలు జరుగుతున్నాయి. రెండు పార్టీలు ఒక్కటే. ఆ రెండు కలిసి బీజేపీని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

### కేంద్రం తెలంగాణకు నిధులివ్వలేదనే ప్రశ్నకు బదులిస్తూ...

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏమిచ్చిందో ముందు సమాధానం చెప్పమనండి. రైతులకు భరోసా నిధులివ్వడం లేదు. రుణమాఫీని పూర్తిగా అమలు చేయరైతిరి. ఉద్యోగులకు డీఏలియ్యలేదు. రిటైర్డ్ మెంట్ బెన్ పిట్స్, మెడికల్ బిల్స్ ఇవ్వడం లేదు. నిరుద్యోగులకు భ్రుతి ఇవ్వడం లేదు. వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదు. మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2500ల ఊసే లేదు. చేసిన పనులకు సంబందించి కాంట్రాక్టర్లకు బిల్స్ ఇవ్వడం లేదు. మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్స్ ఊసే లేదు. కాలేజీలకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం లేదు... అసలు మీరు ప్రజలకు చేస్తోందేమిటి? పదేపదే కేంద్రంపై ఏడవడం తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటి? స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేస్తే రాష్ట్ర వాటా ఇవ్వడం లేదు. కేంద్రం వివిధ పథకాలకు నిధులిస్తే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు... అయినా కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లే. గతంలో కేసీఆర్ కూడా ఇట్లనే బదనాం చేయాలనుకున్నరు. ఏమైంది? ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేశారు. మళ్లీ కాంగ్రెస్ అదే పాట పాడుతోంది.

### జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ....

6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించడానికి, పాలనపై దారి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే 6 గ్యారంటీలపై అఖిలపక్షం నిర్వహించాలి. అసెంబ్లీలో ఆ హామీలపై చర్చించాలి. పంటలకు నీళ్లందక 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతుంటే పట్టించుకోవడం లేదు. నీళ్లుండి కూడా సరైన ప్రణాళిక లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఏమిటి? ఇది కూడా కేంద్రానిదే తప్పని బదనాం చేయాలనుకుంటుందా? ఈ విషయాలపై చర్చించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నయ్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో తట్టుకోలేక దెబ్బతీయడానికి ఈ రెండు పార్టీలు కలిసి ఎత్తుగడలు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ను ఎంత లేపినా పుంజుకోవడం లేదు. ఆ పార్టీ పరిస్థితి అటుఇటు కానోడి మాదిరిగా తయారైంది. ఇగ లాభం లేదనుకుని బీఆర్ఎస్ ను పెంచి పోషించి బీజేపీని దెబ్బతీయడానికి కాంగ్రెస్ కొత్త ఎత్తుగడ వేసింది. అందులో భాగంగానే అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుడు జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసి కొత్త ఆయుధాన్ని ఇచ్చింది.

### డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారనే ప్రశ్నకు స్పందిస్తూ....

జనం సమస్యలతో తల్లడిల్లుతున్నరు. ప్రభుత్వంపై కసితో ఉన్నారు. వాళ్లను డైవర్ట్ చేసేందుకు ఈ డ్రామాలాడుతున్నరు. అందులో భాగంగానే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. అసలు డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగనేలేదు. గైడ్ లైన్స్ రూపొందించనేలేదు. ఏదీ లేకుండా ఏదో జరిగిపోతుందని ఆరోపిస్తున్నాయి. ఎందుకంటే తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వంపట్ల తీవ్రమైన వ్యతిరేక వ్యక్తమవుతోంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి దారుణంగా ఉంది. కేరళలో పరిస్థితి తెలుసు. అందుకే ఆయా పార్టీలన్నీ కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయి. ఆ పార్టీలకు ప్రజా సమస్యలపై చర్చించడానికి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై చర్చించడానికి దమ్ము



లేదు. లేనిపోని సమస్యలను సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. ప్రజలు వీటిని హర్షించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై హైదరాబాద్ సహా తెలంగాణ డ్రగ్స్ కు అడ్డాగా మారాయి. వీటిపై చర్యల్లేవు. కానీ మిస్ వరల్డ్, తబ్లిగీ జమాతే సంస్థల సమావేశాల పేరుతో వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇవి చేస్తే హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందా? డ్రగ్స్ తో పిల్లలు అల్లాడుతున్నారు. చిన్న పిల్లలతో డ్రగ్స్ దందా చేయిస్తుంటే ఏం చేస్తున్నారు. డ్రగ్స్ కేసుపై కనీసం విచారణ లేదు. ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పాత్ర ఉందని తెలిసినా ఎందుకు అరెస్ట్ చేయలేదు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు రేవంత్ రెడ్డి హయాంలోనే దర్జాగా విదేశాలకు వెళ్లిపోతే..ఎందుకు అడ్డుకోలేదు. కాంగ్రెస్ పారిపోయేలా చేస్తుంటే... మమ్ముల్ని పట్టుకుని రమ్మంటే ఎట్లా? మీకు దమ్ముంటే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించండి. లిక్కర్ కేసులో కేసీఆర్ బిడ్డను ఎట్లా అరెస్ట్ చేశామో లోకమంతా చూసింది. ఈ కేసుల్లో కూడా ఎవరి పాత్ర ఉంటే వాళ్లపై ఏ విధంగా చర్యలు తీసుకుంటామో మీరే చూస్తారు. అదేమీ చేయకుండా అన్ని కేసుల్లో కేసీఆర్ కుటుంబానికి ప్రమేయం ఉందని తెలిసినా కనీసం ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా కాంప్రమైజ్ పాలిటిక్స్ చేస్తున్నరు. నిరంతరం అబద్దాలతో ఒకవైపు కేంద్రాన్ని బదనాం చేస్తూ... ఇంకోవైపు హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీ వద్దనున్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అమ్ముతూ దోచుకోవాలని చూస్తున్నారు. ప్రజలంతా గమనిస్తున్నారు. తగిన గుణ పాఠం చెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నయి.

# కార్పొరేషన్ విలీన గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి

### - బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 15:కరీంనగర్ కార్పొరేషన్ విలీన గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో చింతకుంట, బొమ్మకల్, మల్కాపూర్, కొత్తపల్లి, గోపాలపూర్ గ్రామాలను విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనులను నిలిపి వేయడం వల్ల వేలాది మంది ఉపాధి హామీ కూలీలు పనికి దూరం అయి బ్రతుకు భారంగా మారిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాల అభివృద్ధి కార్పొరేషన్ లో విలీనం చేయడం ద్వారా జరుగదని ఆయా ప్రజల జీవన విధానంలో మార్పు రావడం, వారికి ఆర్థిక పరిపుష్టి కలుగడం ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. కార్పొరేషన్ లో విలీనం కావడం వల్ల అన్ని రకాల పన్నులు పెరుగడం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమిలేదని అన్నారు.ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన వేలాది మంది కూలీలు పనులను తీసివేయడం వల్ల ఆయా కుటుంబాలపై తీవ్ర ఆర్థిక ప్రభావం పడుతుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాడానికి చర్యలు తీసుకోవాలని లేనిపక్షం లో కూలీలలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సృజన్ కుమార్ హెచ్చరించారు

# కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో తెలంగాణ ముందంజ



### - రాజన్న సిరిసిల్ల జిల్లాను కూడా ముందు వరసలో నిలపాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జిల్లా ఇన్చార్జ్ సుగుణ పిలుపు

సిరిసిల్ల టౌన్ మార్చు 15 ( తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందని, ఇదే స్ఫూర్తితో రాజన్న సిరిసిల్ల జిల్లాను సైతం రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ సుగుణ కోరారు. సిరిసిల్ల లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం సభ్యత్వ నమోదుపై జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత నలిని కాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుగుణ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి గోవిందమ్మ సెక్రెటరీ సుమలతతో కలిసి మాట్లాడారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లంబా, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆదేశాల మేరకు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గత సెప్టెంబర్ 15 మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నుండి సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మహిళా కాంగ్రెస్ జిల్లా విభాగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న అం దరూ కూడా సభ్యత్వ నమోదు చేయించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి మహిళ నాయకురాలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు కాముని వనితకు సహకరిస్తూ సభ్యత్వ నమోదును పెంచాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. ఈ సమావేశంలో సిరిసిల్ల టౌన్ ఏ ఎం సి అధ్యక్షురాలు వెలుముల స్వరూప, కాంగ్రెస్ యూనియన్ నాయకురాలు మడుపు శ్రీదేవి, బొప్పాపూర్ ఏ ఎం సి చైర్మన్ షేక్ సాబేరా బేగం, బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, సుధ, రోజా, లత, హారిక రెడ్డి, వనిత, సానియా, లత, అన్ని మండలాల, పట్టణ అధ్యక్షురాలు, వార్డు అధ్యక్షురాలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయితీ అధికారికి వినతిపత్రం...

### - పంచాయితీప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేక గ్రామాలలో సమస్యలు
### - అక్కపెల్లి రవీందర్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు






కోడిమ్యాల మార్చి 15.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలంలో పంచాయతీల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేక కొన్ని గ్రామపంచాయతీలో పంచాయతీల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేక కొన్ని గ్రామపంచాయతీలో సిబ్బందికార్యదర్శుల గ్రామాలలో పారిశుద్ధం త్రాగునీటి సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ సమస్యలు తీర్చే విధంగా ప్రత్యేక అధికారులు గ్రామాలలో స్థానిక సిబ్బందిని ఆదేశించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుచు జగిత్యాల డిపిఓ కు కొడిమ్యాల బిజెపి మాజీ మండల అధ్యక్షులు నేడు వినతి పత్రంలో కోరినట్టు తెలిపారు కొందరు అధికారులు పని భారం వలన సంతకాలకే పరిమితం కావడం జరుగుతుంది దీనివలన గ్రామాలలో తాగునీటికి బ్లీచింగ్ సైడ్ డ్రైనేజీ చెత్తతో నిండి ఉండడం తీసిన చెత్త ఎత్తివేయక రోజుల తరబడి తీయకపోవడంలేని వలన పందులు వచ్చి చెత్తని చిందరవందర చేస్తున్నవి.దోమల వలన గ్రామప్రజలకు.ఇబ్బందికలుగుతుంది.ఇందిరమ్మ ఇండ్ల గురించి రేషన్ కార్డులకు పలు వినతి పత్రాలకు ఇంటి బిల్లులు కడితేనే ధ్రువీకరిస్తామని అనడం జరుగుతుంది.మోటేషన్ విరాసతో కొత్త పెన్షన్ల కొరకు దరఖాస్తుల పైన కూడా సిఫార్సు ధ్రువీకరణ తగిన విధంగా చేసేటట్టు చూస్తూ గ్రామస్తులకు తగిన సౌకర్యాలు అందిన్మోటేషన్ విరాసతో కొత్త పెన్షన్ల కొరకు దరఖాస్తుల పైన కూడా సిఫార్సు ధ్రువీకరణ తగిన విధంగా చేసేటట్టు చూస్తూ గ్రామస్తులకు తగిన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకునే విధంగా స్థానిక పంచాయతీ ప్రత్యేక అధికారులను ఎంపీఓ లను ఆదేశించాలని వినతి పత్రంలో కోరడం జరిగిందని బిజెపి మాజీ మండల అధ్యక్షుడు అక్క పెల్లి రవీందర్ కోరినట్లు తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల స్వామి దర్శనం కు వచ్చిన బండి సంజయ్...

గంగాధర మండలం (తెలంగాణ పత్రిక మార్చి 15) గర్శకుర్తి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు స్వామి దర్శనం కు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కల్వకోట శ్రీనివాసరావు కల్వకుంట చంద్రశేఖర్ రావు (ఎక్స్ఆర్మీ)జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా కోశాధికారి వైద రామానుజం పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్ దళిత మోర్చా అధికార ప్రతినిధి వినయ్ సాగర్ మల్యాల నియోజకవర్గ కన్వీనర్ పేరుక శ్రవణ్ మండల అధ్యక్షుడు పంజలా ప్రశాంత్, కోలా అశోక్ శక్తి కేంద్రం ఇంచార్జి ఆంజనేయులు దాసరి జిల్లా నాయకులు ఆంజనేయులు, శ్రీపతి చంద్రశేఖర్ ,బూత్ అధ్యక్షులు కత్తి లక్ష్మణ్, కొలిపాక తిరుపతి, రాపల సుభాష్, రేణికుంట శ్రీనివాస్, గడప రమేష్, మిట్టపల్లి వెంకటేష్, దాసరి రాజు, రేణికుంట పర్శరాము,రఘు, రాజు, ప్రవీణ్ జాతరగొండ మహేష్ సర్వు శ్రీనివాస్ గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 15 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో యూత్ కాంగ్రెస్ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేశారని వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అర్జున్ గౌడ్, సంతోష్, సాయి తేజ, నల్ల ప్రదీప్, హేమంతు పాల్గొన్నారు

## ఎంపీటీసీ నిధులు రూ. లక్షతో బాడీ ఫ్రీజర్ కొనుగోలు



**- తాజా మాజీ ఎంపీటీసీ తార లక్ష్మణ్**

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 15.చొప్పదండి మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు తాజా మాజీ ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ ఎంపీటీసీ నిధులు రూ. లక్ష కేటాయించి కొనుగోలు చేసిన బాడీ ఫ్రిజర్ ను గ్రామ పంచాయతికి అందించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీ పరిధిలోని కాట్నపల్లి, మల్లన్న పల్లి, సాంబయ్య పల్లి, కోనేరు పల్లి గ్రామాల ప్రజలు బాడీ ఫ్రిజర్ ను వినియోగించు కోవాలని కోరారు. నాలుగు గ్రామాల ప్రజల తరుపున ఎంపీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వరూప, బీజేపీ గన్ను నరసింహా రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, చుప్ప చంద్రయ్య, గన్ను దేవేందర్ రెడ్డి, బిళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నుల పంపిణి



చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 15.పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు మొదలవుతున్న సందర్భంగా ఉచితంగా పరీక్ష ప్యాడ్లు,పెన్నులను చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పరీక్షల్లో విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా ప్రశాంతగా వ్రాయడంతో పాటు మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రమేష్ గౌడ్, మవూరపు రాములు, మేడి శంభయ్య,కోలపురి శ్రీకాంత్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎస్పీని కలిసిన చింతోజు



సిరిసిల్ల టౌన్ మార్చి 15 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ను సిరిసిల్ల మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ మర్యాదపూర్వకంగా శనివారం ఎస్పీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం - నిబద్ధత, సేవా భావానికి నిలువెత్తు నిదర్శనం



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 15:మానకొండూర్ నియోజకవర్గానికి సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) కింద అధిక మొత్తంలో నిధులు మంజూరవ్వడానికి, వేలాది మంది పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందుకోవడానికి మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిరంతరం కృషి చేస్తోంది. నియోజకవర్గంలో ఎవరూ వైద్య ఖర్చుల కారణంగా ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో క్యాంపు కార్యాలయం పూర్తి పారదర్శకంగా, నిబద్ధతతో ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

### ఎల్లప్పుడూ ప్రజలకు తోడుగా....

ఇప్పటివరకు 11 విడతల సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందాయి. వీటిలో 8 విడతల చెక్కులను క్యాంపు కార్యాలయంలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కానీ, నియోజకవర్గ వ్యాప్తంగా మరింత వేగంగా లబ్ధిదారులకు చెక్కులు అందాలనే ఉద్దేశంతో గత మూడు విడతల చెక్కులను ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామాల నాయకుల ద్వారా పంపిణీ చేయడం జరిగింది.

### ఒక నిర్లక్ష్యపు చర్య.. క్యాంపు కార్యాలయంపై అన్యాయపు ఆరోపణలు...

అయితే, ఇల్లంతకుంట మండలంలో ఒకరి చెక్కు పొరపాటుగా మరొకరి ఖాతాలో జమ అయ్యిన ఘటన పత్రికల ద్వారా వెలుగులోకి వచ్చింది. క్యాంపు కార్యాలయం దీనిపై తక్షణమే స్పందించింది. ఈ చిన్న పొరపాటు క్యాంపు కార్యాలయంతో సంబంధం లేకపోయినప్పటికీ, పూర్తి బాధ్యతతో విచారణ జరిపించడంతో పాటు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించింది. విచారణలో ఇది పూర్తిగా వ్యక్తిగత స్థాయిలో జరిగిన తప్పిదమని, క్యాంపు కార్యాలయం దీనికి బాధ్యురాలుకాదని స్పష్టమైంది.అయినప్పటికీ, పార్టీ పరంగా బాధ్యతగా వ్యవహరించి, తప్పిదానికి కారణమైన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని, కె.శ్రీనివాస్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. ఇది క్యాంపు కార్యాలయ నిబద్ధతకు, పారదర్శకతకు మరో నిదర్శనం.

### ప్రతిపక్షాల కుట్ర.. సేవలపై మచ్చ వేసే ప్రయత్నం...

ఇక్కడ అసలు సమస్య పరిష్కారమైతే, కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఈ పొరపాటును రాజకీయం చేసి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై మచ్చ వేయడానికి ప్రయత్నించడం దురదృష్టకరం. బాధ్యుడు తన తప్పును ఒప్పుకుని, ఇందులో క్యాంపు కార్యాలయానికి ఎటువంటి ప్రమేయం లేదని స్పష్టంగా చెప్పినప్పటికీ, దీన్ని రాజకీయం చేయడం బాధాకరం.

### సేవలో పారదర్శకత, బాధ్యత.. ఇదే మా విధానం...

సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నదే క్యాంపు కార్యాలయం లక్ష్యం. ఒక్క చిన్న తప్పిదం కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తోంది. ఈ ఘటనను పాఠంగా తీసుకుని ఇకపై మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం. నియోజకవర్గ ప్రజలకు సమయానికి, నిరభ్యంతరంగా సీఎంఆర్ఎఫ్ సహాయం అందించే క్రమంలో మరింత క్రమశిక్షణతో ముందుకు సాగుతామని హామీ ఇస్తున్నాం.

### సేవలో ఏ మచ్చ రానివ్వం...

ఎప్పుడూ ప్రజల సేవలో నిలిచే మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై నిరాధార ఆరోపణలు చేయడం దురుద్దేశపూరితమని ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజల ఆరోగ్య భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే గారి నాయకత్వంలో ఇంకా ఎక్కువ మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు అయ్యేలా క్యాంపు కార్యాలయం పనిచేస్తూనే ఉ ంటుంది.మానకొండూర్ ప్రజల సేవలో ఎప్పుడూ అగ్రగామిగా ఉ ంటాం%ొ% పారదర్శకత మా ధ్యేయం, సేవ మా లక్ష్యం!

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ

**- విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి.**

**- పదవ వ తరగతి తోనే భవిష్యత్ కు తొలిమెట్టు.**

**- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు.**





హుజురాబాద్ మార్చి 15 (తెలంగాణ పత్రిక)యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నా విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కెల్ మరియు విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ... చదువుతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని పదవ వ తరగతి తోనే భవిష్యత్ కు తొలిమెట్టని అన్నారు. అదే విధంగా పదవ తరగతి లో 100% ఉ త్తిర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారుపదవ తరగతి పరీక్షల్లో కరీంనగర్ జిల్లాలోనే జమ్మికుంట మండలం అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. అదే విధంగా 10/10 సాధించిన విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ యూత్ కాంగ్రెస్ మండల ఉ పాధ్యక్షులు అకినపల్లి శ్యామ్, మెరుగు శ్రీధర్, అమృత శివ, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే హై లెవెల్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

**- ఒక్కరోజు నిరసన దీక్ష విజయవంతం**

**- గ్రేటర్ హైదరాబాద్ శివసేన పార్టీ అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి డాక్టర్ గణేష్ గౌటే ఆధ్వర్యంలో**





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 15రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌటే గణేష్ ఆధ్వర్యంలో గంభీరావుపేట లింగన్నపేట మధ్యలోని హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అఖిలపక్షం తో కలిసి ఒక్క రోజు నిరసన దీక్ష చేపట్టారు అనంతరం గణేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు కానీ పనులు మాత్రం ప్రారంభించలేదు ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచిన ఇంతవరకు కనీస పిలర్లు కూడా వేయకపోవడంతో నేడు అఖిలపక్షంతో కలసి ఒక్కరోజు నిరసన దీక్షకు పిలుపునివ్వడం జరిగిందన్నారు సిరిసిల్ల నియోజకవర్గంలోనే అన్ని మండలాల కంటే గంభీరావుపేట మండలం వెనకబడి ఉన్నదని రాజకీయ నాయకులు ఇక్కడ సమస్యల మీద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు గతంలో ఆర్టీసీ బస్సు ఈ వాగులోనే కొట్టుక పోతే అట్టి వార్తను రాష్ట్ర ప్రజలందరూ టీవీలలో న్యూస్ పేపర్లలో సోషల్ మీడియాలో చూశారన్నారు గత సంవత్సరంలో వర్షాకాల సమయంలో బ్రిడ్జి పనులు ముందుకు సాగక రవాణాతో ఇక్కడి మండల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డ విషయం జిల్లాలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ చూశారు మళ్లీ రెండు మూడు నెలల్లో వర్షాకాలం రానునందున అదే పరిస్థితి పునరావృతం కాకముందే స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని గతంలో మంజూరైనటువంటి పదిహేడు కోట్ల రూపాయలను ఈ యొక్క బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క రూపాయి తక్కువ కాకుండా నిర్మాణానికి పూర్తి నిధులను అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చూడాలని బ్రిడ్జిపై ప్రత్యేక చొరవ తీసుకొని పూర్తి చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన స్థానిక శాసనసభ్యుల పై ఉందని హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల ప్రజల యొక్క చిరకాల వాంఛ నెరవేర్చాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు పూర్తి కాలేని పక్షంలో పార్టీలకు అతీతంగా మండలంతో పాటు జిల్లాలోని అన్ని పార్టీలను కలుపుకొని సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామన్నారు కార్యక్రమంలో రాజుపేట మాజీ సర్పంచ్ అల్లే సత్యం ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం బీజేవైఎం జిల్లా ఉ పాధ్యక్షులు పెద్దూరు పర్శరాములు గౌడ్ జిల్లా సెక్రెటరీ శ్రావణ్ యాదవ్ గంభీరావుపేట గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి మాజీ సర్పంచ్ దేవేందర్ యాదవ్ కృష్ణ కాంత్ యాదవ్. దేవేందర్ చీపురుశెట్టి లింగం రమేష్ ముద్దసాని హనుమాన్లు రాకేష్ నవీన్ కడారి మహేష్ గణేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రెండు పాఠశాలలో 25000 రూపాయల విలువగల రెండునీటి శుద్ధి యంత్రాలను ఏర్పాటు

కొడిమ్యాల మార్చి 15.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలంలోని రాంసాగార్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల మరియు గత కొన్ని రోజులుగా నీటి శుద్ధి యంత్రాలు చెడి పోగ పాఠశాల ఉ పాధ్యాయులు డబ్బు తిమ్మయ్య పల్లి గ్రామానికి చెందిన ఏలేటి కమలాకర్ రెడ్డి దృష్టికి తీసుకు పోగ ఈ రోజు రెండు పాఠశాలలో 25000 వెయ్యిల రూపాయల విలువ గల రెండు నీటి శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ప్రధానోపద్యాయురాలు జి శ్రీలత ఉపాధ్యాయులు తైదల అంజయ్య ప్రశాంత్ మాజీ ఎంపీటీసీ డబ్బు జగన్ మోహన్ రెడ్డి మాజీ ఉ పసర్పంచ్ సురకంటీ ముత్యం రెడ్డి బోటుక శ్రీను బైరి సంజీవ్ కొలకని శేఖర్ మరియు పాఠశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.





# మాట ఇస్తే మడమ తిప్పని రేవంత్ సర్కార్..

**- కాంగ్రెస్ మండల యువజన నాయకులు దేశెట్టి రాజశేఖర్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మండల యువజన నాయకులు దేశెట్టి రాజశేఖర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరిందని రైతులకు రుణమాఫీ తో పాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గృహ జ్యోతి పేరుతో గృహాలకు ఉచిత విద్యుత్తు గ్యాస్ సబ్సిడీ అందించింది మా కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 16 నెలల్లోనే నిరుద్యోగులకు 55 వేల ఉద్యోగాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఒక కాంగ్రెస్ దళిత బిడ్డ స్పీకర్ పై మాట్లాడిన తీరును వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వక రజాకాలను తలపించేలా ప్రభుత్వాన్ని నడిపించారని ఇప్పుడు నడుస్తున్న ప్రభుత్వం ప్రజాపాలనతో ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ఫలాలు అందుతున్నాయని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు

# హెల్త్ పెన్షన్ రాష్ట్రంలో అమలు చేయాలి

**- తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్**



చెన్నూర్/మార్చి 15 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో అనేక మంది ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ పెన్షన్ అమలు చేయాలని తల సేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మందమర్రి లో శనివారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ అనేక మంది దీర్ఘకాలిక వ్యాధులతోబాధ పడుతున్నారని, అంతే కాకుండా పక్షవాతం వల్ల మంచానికే పరిమితం అయిన వారికి, తీవ్ర కండరాల దుర్బ లత, ప్రమాదాల కారణంగా వీల్ చైర్, మంచానికి పరిమిత మైన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 15 వేల రూపాయల ను ప్రతి నెల హెల్త్ పెన్షన్ అంది స్తుందనీ ఆయన గుర్తు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు అయిన తల సేమియా, సికిల్ సెల్, హిమోఫిలియా, డబుల్ ఎలిఫెంటియాసిస్ గ్రేడ్ 4, నిరంతర మూత్రపిండాల వ్యాధి, కుష్టి వ్యాధి, తీవ్రమైన బోదకాలు, పోలియో, కిడ్నీ, లివర్, హార్ట్ మార్పిడి అయినవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము సదరం సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా ప్రతినెల పదివేల రూపాయల పెన్షన్ తో పాటు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నారని దీనిని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న నిరుపేదలకు హెల్త్ పెన్షన్ అమలు చేసి వారికి మనోధైర్యం కల్పించా లని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి 25 వేల విరాళం

**- పూడూర్ గ్రామ కురమ సంఘం అధ్యక్షుడు ఎగుర్ల అంజయ్య**



కొడిమ్యాల మార్చి 15.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతనంగా నిర్మాణ పనులు జరుగుతున్నందున రామాలయ నిర్మాణానికి తమ వంతు సహకారంగా పూడూర్ గ్రామ కురమ సంఘ%శీ% ప్రెసిడెంట్ ఎగుర్ల అంజయ్య 25000 రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో హోటల్ రాజమల్లయ్య ఎగుర్ల ఎల్లయ్య పాల్గొన్నారు.నూతన సీతారామాలయం నిర్మాణాపనులకు దాతలు విరాళాలు ధన రూపేనా వస్తురూపమైన సహకరించి ఇవ్వవలసిందిగా ఈ నూతన రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియా..



మందమర్రి టౌన్ మార్చి 15 (తెలంగాణ పత్రిక)సోమవారం 17.03.2025 రోజున ఉదయం 10:00 గంటలనుండి సాయంత్రం 6:00 గంటల వరకు మందమర్రి లోనీ సి ఈ ఆర్ క్లబ్ లో డాక్టర్ విశ్వనాథ మహర్షి (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్) ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబడును.కావున ఈ వైద్య శిబిరానికి ఇంతకు ముందు హాజరైన వారు ఇప్పుడు కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఈ అవకాశమును ఉపయోగించుకోగలరు సింగరేణి యాజమాన్యం,

# వేములవాడ మండలం ఫాజులునగర్ చేరిన ఎల్లంపల్లి జలాలు

**- మరికొద్ది క్షణాల్లో గ్రామాలలోని చెరువులకు నీరు విడుదల**



వేములవాడ రూరల్ ,మార్చి,15, తెలంగాణ పత్రిక. వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలోని ఫాజుల్ నగర్ రిజర్వాయర్ ను ఎల్లంపల్లి నీటితో నింపడంతో రైతులు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన భోస్లే నారాయణ్ రావు పటేల్



నిర్మల్ జిల్లా భైంసా(లోకేశ్వరం) మార్చి 15 తెలంగాణ పత్రిక:భైంసా పట్టణ కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్ వడ్నప్ రాజేశ్వర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ శనివారం వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్గా పట్టణ ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, బోజారాం పటేల్, చట్ల సాయినాథ్, వెంకట్ రావు తదితరులు ఉన్నారు

# సిఐటియులో చేరుతున్న సింగరేణి కార్మికులు



చెన్నూర్/మార్చి 15 ( తెలంగాణ పత్రిక): సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూని యన్( సిఐటియు) కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రాజీలేని పోరా టాలతో కార్మికులు యూని యన్ ను ఆదరించి స్వచ్ఛందం గా ముందుకు వచ్చి యూనియన్ లో చేరుతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు అన్నారు.మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన కార్య క్రమంలో వారు మాట్లాడుతూ. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సొంతింటి కలసాకారంతో పాటు ఇతర కార్మికుల సమస్యల పరిష్కారానికి చేస్తున్న ఆందోళనలు, పోరాటాలతో కార్మికులు పెద్ద ఎత్తున యూనియన్ లో చేరుతున్నారని అన్నారు.ముఖ్యంగా అన్నిగనుల్లో యువ కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యూనియన్ చేపడుతున్న ఆందోళన కార్య క్రమాలకు ఆకర్షితులైయూనియన్ లో చేరుతున్నారని కార్మికుల చేరికతో యూనియన్ బలోపేతం అవడమే కాకుండా కార్మికుల హక్కులు డిమాండ్ల సాధన కోసం పోరాటాలు ఆందోళనలు నిర్వహించే గురు తర బాధ్యత యూనియన్ పై ఉందని వారు స్పష్టం చేశారు.కార్మికుల సమస్యలపై ప్రధాన ప్రతిపక్ష పాత్రను సీఐటీయూ పోషిస్తుందని, స్ట్రక్చరల్ సమావేశాలు గత గుర్తింపు సంఘం టిబిజీకేఎస్ హయాంలో నిర్వహించలేదని దీనిపై ఎందుకు ప్రశ్నించలేదని ప్రతిపక్షాలను విమర్శిస్తున్న ఏఐటీయూసీ నాయకులు గతంలో ప్రాతినిధ్య సంఘంగా గెలిచిన 2 ఏరియాల్లో స్ట్రక్చర్ సమావేశాలు ఎందుకు నిర్వహించలేదో ఎఐటియుసి నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలనీ వారు హితవు పలికారు. ఏరియాలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాలలో చర్చించిన కార్మికుల సమస్య లను వెంటనే పరిష్కరించా లని, పెండింగ్ ప్రమోషన్లను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. గనులలో జరుగుతున్న ప్రమాదాల తీరుపై అధ్యయనం చేసి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాల ని కోరారు. ఈ సందర్భంగా గని ఫిట్ సెక్రటరీ సంకె వెంకటేష్ ఆధ్వర్యం లో సూరజ్, నరేందర్ లతో పాటు యువ కార్మికులు యూనియన్ లో చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆదర్శ్, విద్యసాగర్ గని కార్మికులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభోదన-కలెక్టర్ అబిలాష అభినవ్

**- అందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోంది**



నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 15:- శనివారం నిర్మల్ గ్రామీణ మండలం మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏ.ఐ ) ద్వారా ప్రాథమిక స్థాయిలో చదవడం, రాయడం, గణితం సబ్జెక్టుల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మల్ జిల్లాలో 16 ప్రభుత్వ పాఠశాలలలో ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. 3 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఏ.ఐ ఆధారిత విద్యా యాప్‌లు, ప్లాట్‌ఫామ్‌లు ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి, మెరుగుపరిచేందుకు ప్రత్యేక పాటాలను సూచిస్తాయని తెలిపారు. ఏ.ఐ ఆధారిత యాప్‌లు కథలు, వీడియోలు, ఆటల ద్వారా పిల్లలలో చదవడం, లెక్కించడం మీద ఆసక్తిని పెంచుతాయని, కృత్రిమ మేధస్సును వినియోగించుకుని, ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యలో నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య, విద్యా, ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజేందర్, విద్యాశాఖ అధికారులు సలోని, ప్రవీణ్, లింబాద్రి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ఆధ్యాపకుల కరపత్రాల పంపిణీ



నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 15:- ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువు అనేది మొత్తం కార్పొరేట్ పరమవుతున్న నేపథ్యంలో అటు తల్లిదండ్రులు సైతం ప్రైవేటు కళాశాలలో ఉత్తమ విద్యార్థులను చదివిస్తూ అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయం మనం రోజు వార్తల్లో చూస్తూనే ఉంటాం. దానికి గల కారణాలు అనేకం అయి ఉండొచ్చు. అందులో ఒకటి ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులు తమ ప్రయివేట్ కళాశాలల యాజమాన్యం వారి సిబ్బంది చేత ఒక టార్గెట్ లాగా ఇచ్చేస్తారు. అలా కమిషన్ల కోసం ఈరోజుల్లో కరపత్రాలను పంపిణీ చేస్తూ తమ కళాశాలలో చదివితే అనేక రకాల సదుపాయాలు ఉన్నాయని ఆకర్షించేలా పలు పరీక్ష కేంద్రాల వద్ద లేదా పరీక్షకి ఒక నెల ముందు నుండే తాపత్రయపడుతుంటారు. కానీ నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివేందుకు రావాలని కోరుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నిర్మల్ లోని వివిధ ఇంటర్మీడియట్ విద్యార్థులను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందాలని విద్యార్థులకు సూచిస్తూ కరపత్రాలను శనివారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ పవన్ కుమార్, ఎస్ రవీందర్ , ఉమేష్ , నరేందర్, డాక్టర్ ఎం సుధాకర్, దుగ్గిరాల నాగ శ్రీనివాస్, డాక్టర్ యు. గంగాధర్, జాకీర్ హుస్సేన్, సూర్య సాగర్, డాక్టర్ హేమలత, డాక్టర్ శ్రీనివాస్, కట్ట రమేష్ రెడ్డి, జి సుభాష్, గరిపెల్లి అర్చన, కుంట శ్రీహరి, ఎస్ పవన్ కుమార్, డాక్టర్ రజిత, సయ్యద్ హసీబుల్ రహమాన్, ఆఫ్రీన్ సుల్తానా, డాక్టర్ ఉమేష్, దిలీప్ కుమార్, సింగరి రవీందర్, డాక్టర్ ఎల్మల రంజిత్ కుమార్, ఆలూర్వాడ్ త్రిపాఠ్ వెంకట్ రెడ్డి, అరుగుల నరేందర్, మున్నవ్వర్, డాక్టర్ మురహరి రాథోడ్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**-కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 15:- ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) కు దరఖాస్తు చేసుకున్న వారందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో మున్సిపాలిటీల పరిధిలలో 17906, గ్రామీణ ప్రాంతాలలో 6680 దరఖాస్తులను రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించేందుకు అర్హమైనవిగా గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటికే పలువురు దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలలో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించడం జరిగిందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. మార్చి 31 వ తేదీతో లే అవుట్ల దరఖాస్తుల రుసుము చెల్లించే గడువు ముగుస్తుందన్నారు. గడువు ముగిసిన తర్వాత మళ్ళీ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం ఉండదని, కావున దరఖాస్తుదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రుసుములు చెల్లించాలని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

# రాజ్యాధికారమే కాన్షీరాం అంతిమ లక్ష్యం..!!

### - అడ్వకేట్ జగన్ మోహన్ బీఎస్పీ నిర్మల్ జిల్లా ఇంచార్జీ
### - ఘనంగా కాన్సీరామ్ 91వ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 15:- బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బిఎస్పీ నిర్మల్ జిల్లా ఇంచార్జీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత మాన్యశ్రీ కాన్షీరాం 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ మాట్లాడుతూ.. మహనీయులైన చత్రపతి మహారాజ్, మహాత్మ జ్యోతిబాపూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి నాయకర్, డా.అంబేద్కర్ గారి ఆశయాలను నెరవేర్చిన యోధుడు మాన్యశ్రీ కాన్సీరామ్ గారని అన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని నిరూపించిన సోషల్ ఇంజనీరింగ్, రాజనీతిజ్ఞుడు మాన్యవర్ కాన్షీరాం అని ఆయన సేవలను కొనియాడారు. ఒక సాదారణ మహిళ మాయావతిని దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రి పీటమెక్కించిన యోధుడు కాన్సీరామ్ గారని కోనియాడారు. మండల్ కమిషన్ కొరకు నాటి ప్రధానిపై అల్టిమేట్ జారీ చేసి 43 రోజులు పోరాటం చేసి బీసీలకు రిజర్వేషన్ సాధించిన ఘనత కేవలం కాన్సీరామ్ గారిదని అన్నారు. దేశంలో ఎక్కువ జనాభా ఉన్న బిసిలకు ఒక రాజకీయ పార్టీ ఉండాలని బహుజన్ సమాజ్ పార్టీ పెట్టారని అన్నారు. డా.అంబేద్కర్ గారు రాజ్యంలో కల్పించిన ఓటు హక్కుతో రాజ్యాధికారం రుచి చూపించి, రాజ్యాదికారం సాదించారని అన్నారు. నేటికి మాన్యవర్ కాన్సీరాం ఆలోచనలు అనుసరణీయమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారం అని తెలిపారని ఆ రథాన్ని రాజ్యాధికారం వైపుగా నడిపించిన మహానేత మాన్య శ్రీ కాన్షీరామ్ అని అన్నారు. నేడు బహుజనులకు బెహన్ కుమారి మాయావతి ఆధ్వర్యంలో బడుగుల రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అద్యక్షులు మార రాజన్న, జిల్లా ఇంచార్జీ నేర రాజన్న, జిల్లా మహిళ కన్వీనర్ లక్ష్మీ యాదవ్, జిల్లా నాయకులు ముత్యం, నాయకులు కొండాపూర్ ముత్యం ఇతరులు పాల్గొన్నారు.

# “నారీశక్తి” కార్యక్రమంలో భాగంగా బ్లూ కోర్ట్, పెట్రో కార్ విధుల్లో మహిళా పోలీసుల సేవలు

### - ప్రాణదాతలుగానూ సేవలు, మరోవైపు పరిశీలనలుగాను విధులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 15:- రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ మహిళా పోలీసులకి దక్కని గౌరవం నిర్మల్ జిల్లా మహిళా పోలీస్ లకి దక్కింది. మహిళా పోలీసులు కేవలం స్టేషన్ లలో మాత్రమే సేవలందించడం కాకుండా వారు కూడా బ్లూ కోర్టు, పెట్రో కార్ విధుల్లోనూ పాలుపంచుకుంటారని తెలుపుతూ గత వారం కిందట నిర్మల్ జిల్లా పోలీసు ఉన్నతాధికారి డాక్టర్ జి జానకి షర్మిల తెలియజేసిన విషయం తెలిసిందే. అదే విషయమై వారంలో ఒకరోజు మహిళ పోలీసులు అన్ని సేవల్లోను తమ విధులను నిర్వర్తించేందుకు అవకాశం కల్పిస్తూ వారిలోనూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి అనే ఉద్దేశంతో చేసిన ప్రయోగం అభినందించదగినదని స్వయంగా రాష్ట్ర డిజిపి సైతం తన ఎక్స్ లో ప్రస్తావిస్తూ నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గత వారం కిందటే మహిళ పోలీసులు సైతం వారంలో ఒకరోజు అందరి పోలీసులు లాగానే మహిళా పోలీసుల కంటూ ఒకరోజు ఉంటుందని వారు కూడా నిత్యం అందించే సేవలోనూ పాల్గొనే లాగా వారికి వీధులు కేటాయించడం జరుగుతుందని తెలియజేసిన సందర్భంగా శనివారం మహిళా పోలీసుల సేవలు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో విధులు నిర్వహించారు. ఒక ప్రకటనలో జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి తెలియజేశారు. అందులో భాగంగా మా జిల్లా లో ఉన్న



మహిళా కానిస్టేబుల్స్ అందరూ వారి వారి పరిధిలో గస్తీ, విధులు నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, వెహికల్ చెకింగ్, 100 డైల్ కాల్స్, గ్రామాల్లో ఉన్న గ్రామస్తులతో గాంజా, సైబర్ వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు మీకు ఎటువంటి సమస్యలు ఉన్న



మేమున్నామంటూ ఆ గ్రామస్తులకు తెలియజేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాలన్నీ జిల్లా ఏ.ఎస్పీ లు అవినాశ్ కుమార్ ఐపీఎస్, మరియు రాజేష్ మీనా ఐపీఎస్, లు పర్యవేక్షిస్తున్నారన్నారు.

# పేద ముస్లిం మహిళలు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే....






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 15 ( తెలంగాణ పత్రిక ) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం ఫంక్షన్ హాల్ దగ్గర లో గల మజిద్ లో రియాజ్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఎన్నో యేండ్ల నుండి పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న రియాజ్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ శిరీష రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార్ స్వామి, మానెమ్మ, బాలరాజు, రహీం తదితరులు పాల్గొన్నారు.

# జి.ఎం.జి ఫౌండేషన్ సహాయ హస్తం



### -కంబాలపల్లి లక్ష్మమ్మకు ఆర్థిక సాయం

ఇబ్రహీంపట్నం మార్చ్ 15 (తెలంగాణ పత్రిక):-రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి ఎల్లయ్య తమ కుటుంబాన్ని పోషించేందుకు రోజువారీ కూలీగా వ్యవసాయ క్షేత్రంలో కృషి చేస్తూ జీవించేవారు.అయితే,విధి నిర్వహణలో ఉండగానే అకస్మాత్తుగా కిందపడిపోయారు.పక్కన ఉన్న వ్యక్తులు అప్రమత్తమై ఆయనను ఆసుపత్రికి తరలించినా,అందించిన చికిత్స వృథా అయింది.ఈ అకాల మరణం ఆయన కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది.ఈ బాధాకరమైన ఘటన తెలిసిన వెంటనే,జి.ఎం.జి ఫౌండేషన్ చైర్మన్ గుండ్ల జంగం గౌడ్ కంబాలపల్లి ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు.వారి భార్య కంబాలపల్లి లక్ష్మమ్మ కి రూ.5,000/- ఆర్థిక సహాయం అందజేసి,భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.సేవా దృక్పథంతో నడిచే జి.ఎం.జి ఫౌండేషన్ నిరంతరం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది.గ్రామంలోని పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతూ,అవసరమైన వారికి అండగా ఉండటం గుండ్ల జంగం గౌడ్ ప్రధాన లక్ష్యం.ఆయన మానవతా దృక్పథం గ్రామస్థులకు ఆదర్శంగా నిలుస్తోంది.

# ఆల్ఫా బ్రిడ్జి కన్సల్టెన్సీ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 15 ( తెలంగాణ పత్రిక )మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ఫా బ్రిడ్జి కన్సల్టెన్సీ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. విదేశాల్లో విద్యను అభ్యసించిచేందుకు ఇలాంటి కన్సల్టెన్సీ ఎంతగానో ఉపయోగ పడుతోంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ ను కలిసి డివిజన్ సమస్యలను తెలిపిన గోనె శ్రీకాంత్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 15 ( తెలంగాణ పత్రిక)శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలసిన చిల్కానగర్ బిజెపి చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ కలసి చిల్కానగర్ డివిజన్ సమస్యలను యం.పి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పిట్ల శ్రీనివాస్, బిజెపి యువ నాయకులు రాచకొండ శివకుమార్, కాలనీ పెద్దలు తలకోకుల లక్ష్మినారాయణ, సామల కృష్ణ ఉన్నారు.



# తాగునీటి సరఫరా సమస్య, లో ప్రెషర్ పై జలమండలి



### - అధికారులను కలిసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 15 ( తెలంగాణ పత్రిక ) మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో ఓల్డ్ మీర్పేట్, శాంతినగర్, అన్నపూర్ణ కాలనీలలో తాగునీటి సరఫరా సమస్య లో ప్రెషర్ విషయంపై కాలనీవాసుల పిర్యాదు నిమిత్తం జలమండలి అధికారులతో సమావేశమై స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. మంచినీటి సరఫరా సమస్యపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాగా పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ ఏజిఎం వేణుగోపాల్, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 15 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భారతి కూచిపూడి డాన్స్ అకాడమీ , గురురత్న చింత శివ అది నారాయణ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అంబపరకు, కులుకగా నడవరో, అలరులు కురియగా, గరుడ గమన, భామాకలాపం, జతిస్వరం, నరసింహ కౌతం, శివాష్టకం, జయ జయ దుర్గే, యమునా తటాక, భో శంభో, మరకత మణిమయ, లేఖ, కుండా పై నృత్యం మొదలైన అంశాలను వసుధ, శ్రావణి ప్రియా, శ్రావ్య శ్రీహరిత, సంయుక్త, నీలోత్పల, లేఖ శ్రీ , లోహిత, చర్విత, నివేదిత, స్నేహిత, సహస్ర, నందిక, వంశిక, లౌక్య ప్రియా, నందిని, తన్వి రెడ్డి, వసు ప్రియా, మొదలైన వారు పాల్గొన్నారు. నాట్య గురువులు యక్షగాన కంటివర



డాక్టర్ పసుమర్తి శేషు బాబు, కళారత్న డాక్టర్ వనజ ఉదయ్ లు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# పదవ తరగతి విద్యార్థులకు విజయోస్తు....




ఎల్లారెడ్డి, మార్చ్15(తెలంగాణ పత్రిక):పరీక్షల ముందు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతోపాటు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సదాశివనగర్ ఎంపీడీఓ సంతోష్ కుమార్ అన్నారు.శనివారం మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సంస్థ ఆధ్వర్యంలో విజయోస్తు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ...పరీక్షల సమయంలో కొత్త విషయాలు చదవకూడదు. ముందు నుంచి చదివిన వాటిని మాత్రమే పునశ్చరణ చేయాలని సూచించారు.విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి పేరు తీసుకోరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ బ్రిడ్జ్ సంస్థ ప్రతినిధులు సంతోష్ రావు,దయానంద్,కృష్ణకర్ రావు,రాజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాచకొండ పోలీస్ కమిషనరేట్ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యం బలోపేతం చేస్తాం...

## - సీపీ సుధీర్ బాబు ఐపీఎస్, ఘనంగా ఆర్ కె ఎస్ సి నాల్గవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 15 ( తెలంగాణ పత్రిక ) శనివారం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ నాలుగవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్ నేరేడ్మెట్లోని రాచకొండ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీల ప్రతినిధులు పలువురు డీసీపీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్, కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, నేర నియంత్రణ కోసం, మహిళల భద్రత కోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో ఎన్నో విభిన్న అంశాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం రోడ్డు భద్రత పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు, పలు కళాశాలల్లో నిర్వహించిన ప్రత్యేక సెషన్లకు విద్యార్థుల నుండి విశేష స్పందన వచ్చినట్లు పేర్కొన్నారు. ఉమెన్ ఫోరమ్, రోడ్ సేఫ్టీ ఫోరమ్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ వంటి విభిన్న ఫోరమ్ ల ద్వారా రాచకొండ పోలీసులకు పలు విధాలుగా సహాయకారిగా ఉంటూ సమాజంలో నేర నియంత్రణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నందుకు ఆర్.కె.ఎస్.సి ని కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. యువతను విద్యార్థులను ఆర్.కె.ఎస్.సి లో భాగస్వామ్యం చేయాలని, వారికి క్రీడలు ప్రతిభ ప్రదర్శన వంటి పోటీల నిర్వహణ ద్వారా వారిలో మరింతగా నూతన ఉత్తేజాన్ని నింపవచ్చని, సమాజం పట్ల వారి బాధ్యతను మరింతగా గుర్తు చేయవచ్చని తెలిపారు. మహిళా భద్రతతో పాటు వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నామని, మహిళల కోసం ఉమెన్ ఫోరం ఆధ్వర్యంలో



ప్రత్యేక జాబ్ మేళాను రేపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1500 ఉద్యోగ ఖాళీలకు గాను దాదాపు 1800 మంది ఆశావహులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా, ఉద్యోగమేళాకు విశేష స్పందన వస్తున్నట్లుగా కమిషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీలకు సమాజం పట్ల ఫ్యాషన్ ఉండాలని, సంస్థలో మరిన్ని కంపెనీలు భాగస్వామ్యం తీసుకోవాలని, సభ్యులందరూ మరింత ఉత్సాహంగా రాచకొండ కమిషనరేట్ తో కలిసి పని చేయాలని, నేర నియంత్రణకు అవసరమైన తమ వంతు సూచనలను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్.కె.ఎస్.సి జనరల్ సెక్రటరీ రఘువీర్ గారు సంస్థ యొక్క వార్షిక బ్యాలెన్స్ షీట్ సభ్యులకు చదివి వినిపించారు. రాజంబాల్ 20023-24 సంవత్సరానికి సంబంధించిన బ్యాలెన్స్ షీట్ను చదివి వినిపించారు. జాయింట్ సెక్రటరీలు ఈ సంవత్సరం ఆర్.కె.ఎస్.సి సంస్థ తరఫున చేపట్టవలసిన కార్యక్రమాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పివి పద్మజ ఐపిఎస్, డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఆర్ కె ఎస్ సి వైస్ చైర్మన్ పి సుధాకర్ డివిజన్ ల్యాబ్ ఫోరమ్ వైజ్ జాయింట్



సెక్రటరీలు: సేఫ్టీ %ਡ% సెక్యూరిటి ఫోరమ్:, శ్రీ వాసుదేవ్ రావు గ్రూప్ డైరెక్టర్ సీడీసీ స్విస్ట్, ఉమెన్స్ ఫోరం: డాక్టర్ రాధికానాథ్, శ్రీ సాయి సెక్యూరిటీ డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్: మిస్టర్ శివ కరాడి సాప్ సీనియర్ కన్సల్టెంట్ ఇన్ఫోసిస్, ట్రాఫిక్ ఫోరమ్: శ్రీనివాస్: శ్రీనివాస టూర్స్ %ਡ% ట్రావెల్స్ వ్యవస్థాపక డైరెక్టర్, సోషల్ ఔట్రీచ్ ఫోరమ్:మిస్టర్ వంశీ ప్రోగ్రామ్ మేనేజర్ ఇన్ఫోసిస్, ఆర్.కె.ఎస్.సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీపీ సాయి చైతన్యని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15 నిజామాబాదు జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సాయి చైతన్యను నిజామాబాదు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నిజామాబాదు జిల్లాలో లా అండ్ ఆర్డర్ అదుపు చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా జరుగుతున్నా డ్రగ్స్, గంజాయి, మారకద్రవ్యల పైన ఉక్కు పాదం మోపి యువతను వాటి బారిన పడకుండా రక్షించాలని అన్నారు, మారకద్రవ్యల పైన పోలీస్ శాఖ వారు కళాశాల విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నగరంలో వరుస దొంగతనాలు చైన్ స్నాచింగ్, ఆటో, బైక్ దొంగతనాలు అరికట్టి ప్రజలకు రక్షణగా నిలవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య, ఫుట్ పాత్ కబ్జాలు, అక్రమ భూ కబ్జాలపై ప్రతేక ద్రుష్టి పెట్టాలని కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోని సామాన్య ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. జిల్లా అభివృద్ధి, లా అండ్ ఆర్డర్ కాపాడటంలో పోలీస్ శాఖ వారు తీసుకునే ప్రతి అంశంలో ఎమ్మెల్యేగా తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేసారు.

# విద్యార్థులుప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధం కావాలి

## - కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)పదవ తరగతి విద్యార్థులు పరీక్షల ముందు ప్రశాంతంగా ఉండి ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగవాన్ విజ్ఞప్తి చేశారు. పిట్లం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ఆంగ్ల పరిజ్ఞానాన్ని ఆయన పరిశీలించి ఐ ఎఫ్ పి ప్యానల్ పై బాల్య వివాహాల అనర్థాలు అన్న అంశం పై పోస్టర్ ను తయారు చేయించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రాజు, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారి శ్రీ దేవి సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారతదేశ రాజకీయ చాణక్యుడు మాన్యవార్ కాన్షీరాం

## -బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ

తుర్కయంజాల్ మున్సిపాలిటీ మార్చ్ 15 (తెలంగాణ పత్రిక):- భారతదేశ రాజకీయ చాణక్యుడు మాన్యవార్ కాన్షీరాం అని బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్షీరాం 91వ జయంతి నీ పురస్కరించుకుని బహుజన్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ జనరల్ సెక్రటరీ మల్లెల రఘు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాన్షీరాం జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ,ఉపాధ్యక్షులు లపంగి రాజు లు మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చాణక్యుడు,ఎస్సి,ఎస్టి,బీసీ మైనారిటీ వర్గాల రాజకీయ చైతన్య దీపిక ఓటు మాది రాజ్యం మీదా అని ప్రశ్నించి ఏ వర్గాలైతే అధికారానికి దూరంగా ఉన్నాయో ఆ వర్గాలకు అధికారం రుచి చూపించిన గొప్ప రాజకీయ శాస్త్రజ్ఞుడు మాన్యావార్ కాన్షీరాం అని కొనియాడారు. అదే విధంగా భారతదేశాన్ని పాలించడమే తమ అంతిమ లక్ష్యమని ప్రారంభించిన యజ్ఞమే బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. ఆయన మన మధ్యన లేకపోయినా ఆయన ఇచ్చిన స్ఫూర్తికి,చైతన్యానికి నిలువెత్తు రూపమే ఉక్కు మహిళ బెహన్జి కుమారి మాయావతి అని మాయావతి నాయకత్వం లో భారతదేశాన్ని పాలించే పాలకులుగా మనం అందరం సిద్ధం కావాలని కంకణ బద్దులమై పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా. యడవల్లి శ్యామ్,భూతం రమణ,జంతుక సైదులు,మల్లెల బాలకృష్ణ,మల్లెల



సుదర్శన్,మల్లెల యాదయ్య,మల్లెల జంగయ్య,మీసాల రవి కుమార్,బాబు రావు,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ కేసులో ఇరుగురి రిమాండ్...



కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకాన్ని పోర్జరి చేసిన కేసులో ఇరువురిపై కేసు నమోదు చేసి శనివారం ఇరువురిని రిమాండ్ చేసినట్లు ఎస్సై స్రవంతి తెలిపారు. దోమకొండ గ్రామానికి చెందిన రవీందర్ శ్రావణ్ అనే వ్యక్తులు గ్రామపంచాయతీ సెక్రెటరీ సంతకాని ఓజరిచేసి నకిలీ డాక్యుమెంట్లు నకిలీ రసీదులు క్రియేట్ చేస్తూ మణిపురం గోల్డ్ లోన్ లో రుణాలు సైతం పొందినట్లు ఎస్సై తెలిపారు ఒక వ్యక్తి గోల్డ్ లోన్ తీసుకోగా మరో వ్యక్తి కేసు షూరిటీ లో ఉపయోగించుటకు ప్రయత్నించాడని ఇద్దరిపై గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేయగా ఇరువురిపై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ పంపినట్లు ఎస్సై తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు...

## -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
## -మంచాల మండల వ్యాప్తంగా 755 కొత్త రేషన్ కార్డులు మంజూరు
## -ఆరుట్లలో ఇంటింటికి తిరిగి అందజేసిన నాయకులు

మంచాల మార్చి 15 (తెలంగాణ పత్రిక):-రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఆరుట్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచాల మండలంలో 755 మందికి రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని త్వరలోనే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వస్తాయని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వలేదని,ఏ ఒక్క కుటుంబానికి ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్ని పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా,బుట్టి కృష్ణ,కంబాలపల్లి బుగ్గరాములు,మార లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య,దాసరమోని రమేష్,నాయకులు గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్,అంతటి రాజు గౌడ్,వస్పరి



కుమార్,భాస్కర్,రైనా,పాండాల శ్రీనివాస్,ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ని కలిసిన బోధన్ సబ్ కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతిని ధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15 నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్., ని మర్యాదపూర్వకముగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పుష్పగుచ్చాని అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ని స్వాగతిస్తూ అభినందించారు.

# బిఆర్ఎస్వి నాయకుల పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి

## -ఎన్.ఎస్.యు.ఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు నందకిశోర్

ఇబ్రహీంపట్నం మార్చ్ 15 (తెలంగాణ పత్రిక):-ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి ఆర్ ఎస్ వి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను మార్కింగ్ చేసి అభ్యంతరకరమైన రీతిలో నిరసన తెలిపిన వారిపై కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయవలసిందిగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఎన్.ఎస్.యు.ఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నందకిశోర్ శనివారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ జగదీష్ కి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా నందకిశోర్ మాట్లాడుతూ విద్యార్థి నాయకులమనే ముసుగులో కొంతమంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీసే విధంగా దురుద్దేశంతో సోషల్ మీడియాలో మార్ఫింగ్ చేసి అభ్యంతరకరమైన రీతిలో ప్రవర్తించడం దారుణమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంపై నిరసన తెలపడంలో ఎవరికి అభ్యంతరం ఉండదని కానీ ఆ నిరసన హుందాగా ఉండాలే తప్ప,ఇతరుల మనోభావాలను వారి ప్రతిష్టను,హెూదా ను,గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదని మరి ముఖ్యంగా విద్యార్థి నాయకులమని చెప్పుకుంటూ ఇలాంటి చిల్లర చేష్టలతో విద్యార్థి సంఘాల పరువు తీయకూడదని,చదువుకునే విద్యార్థి నాయకులు ప్రభుత్వంపై నిరసన తెలిపే విధానం ప్రజలను చైతన్య పరిచేలా ఉండాలే తప్ప చీదరించుకునే వాటిలా ఉండకూడదని ఆయన అన్నారు. ఎన్ ఎస్ యు ఐ నాయకులు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ నాయకులు ఎన్ని అరాచకాలు చేసినా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపామే,తప్ప ఇలా దిగజారుడు నిరసనలు చేయలేదని ఇకనైనా బిఆర్ఎస్,బి ఆర్ ఎస్ వి నాయకులు పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో వారికి ఎన్.ఎస్ యు.ఐ నాయకులు తగిన



బుద్ధి చెప్తారని మా సహనాన్ని చేతకానితనంగా తీసుకోవద్దని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు అయ్యాన్ పటేల్,రంగారెడ్డి జిల్లా నాయకులు సచిన్,వెంకట్,రామ్ తదితరులు పాల్గొన్నారు.

## కులాన్ని నిర్మూలిద్దాం



**- బహుజన సమాజాన్ని నిర్మిద్దాం**
**- కాన్షిరాం ఆశయాలను కొనసాగిద్దాం**

కామారెడ్డి , మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టిన గోప్ప వ్యక్తి కాన్షిరాం అని అంబేద్కర్ సంఘం నాయకులు, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్ అన్నారు. కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్ పూర్ గ్రామంలోని అంబేద్కర్ సంఘంలో అంబేద్కర్ యువజన సంఘం శేరి తుజాల్ పూర్ గ్రామ అధ్యక్షుడు కిరణ్ ఆద్వర్యంలో కాన్షిరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లని అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అనేక సంవత్సరాలుగా మానవ హక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత జనులను విముక్తి చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితం చివరి వరకు కృషి చేస్తే, ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని మరణించే వరకు అందుకోసం పోరాడిన గొప్ప యోధుడు కాన్షీరామ్ అన్నారు. పీడిత జనులను పాలకులుగా చూడాలనుకున్న అంబేద్కర్ కలలను నిజం చేసిన వ్యక్తి కాన్షీరామ్ అన్నారు. బహుజనుల కోసం ఉద్యమించిన గొప్ప వ్యక్తి కాన్షిరాం అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు నరేష్,రమేష్,ప్రేమ్ కుమార్,సూర్యం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి

**- పోలీస్ కమీషనర్ వెల్లడి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.ఎక్కువ శబ్దంతో డి.జే లను ఏర్పాటు చేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యం తో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జేల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు, సౌండ్ సిస్టమ్లు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి. 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమానికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ అనుమతి తీసుకోవాలి.మాల్స్, సినిమా ధియేటర్స్, హెూటల్స్ ఎగ్జిబిషన్, బిజనెస్ ప్రదేశాల వద్ద ప్రజలకోసం సెక్యూ-రిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి.డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకో-వడం జరుగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయో జనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనాధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చేముందు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.నిజామాబాద్ జిల్లాలో " ఎ" (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి ధియేటర్లను అనుమతించరాదు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన, వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశా లు జారీచేయడం జరిగిందిముఖ్యగమనికపైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించిన యెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి , నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలకు, ఎస్.ఐ,లకు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., అధికార ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది: 16-03-2025 నుండి 31-03-2025 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కోరారు.

## పాఠశాలల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం అవసరం

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లాలోపాఠశాలల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని కామారెడ్డిజిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వన్ పేర్కొన్నారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధ ఆధారిత ఎఫ్ ఎల్ ఎన్ ల్యాబ్ ను శనివారంఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన తల్లిదండ్రులకు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్ విద్యార్థులకు సులభంగా మౌలిక భాషా గణిత సామర్థ్యాలను సాధించడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు తమకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టరు కిరణ్మయి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారులు తిరుపతి రెడ్డి, అమర్ సింగ్, ప్రధానోపాధ్యాయులు రామచందర్, కాల్ సింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పట్టణంలో ఖిలా రోడ్ లోని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ప్రభుత్వ సలహాదారు

**- మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15 ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో నిజామాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. ముస్లింల రిజర్వేషన్స్ తొలగించడం మోదీ తరం కాదు తమ ప్రభుత్వం ముస్లింలకు అమలు చేస్తోన్న నాలుగు శాతం రిజర్వేషన్‌ను తొలగిస్తానంటూ హైదరాబాద్ పర్యటన సందర్భంగా అమిత్ షా చెప్పారని, అది ఆయన వల్ల కాదని అన్నారు. ముస్లింల రిజర్వేషన్‌ను తొలగించడం ప్రధాని మోదీ వల్ల గానీ, అమిత్ షా వల్ల గానీ కాదని స్పష్టం చేశారు.ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం దేశ అత్యున్నత న్యాయస్థానంలో పోరాడామని దాన్ని కాపాడే బాధ్యత కూడా



తమదేనని అన్నారు. తమది సెక్యులర్ ప్రభుత్వమని, అందరినీ కలుపుకొని వెళ్తుందని వ్యాఖ్యానించారు. మతం పేరుతో విడగొట్టబోమని చెప్పారు.హిందువులు, ముస్లింలు తనకు రెండు కళ్లలాంటి వారని అన్నారురేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా



ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్ధనలు చేయాలని ఆయన ముస్లిం సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్బిన్ హాందాన్ కేశ వేణుగరాల రత్నాకర్. హారున్. ఖుద్దుస్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులుప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధం కావాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)పదవ తరగతి విద్యార్థులు పరీక్షల ముందు ప్రశాంతంగా ఉండి ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగవాన్ విజ్ఞప్తి చేశారు.పిట్లం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ఆంగ్ల పరిజ్ఞానాన్ని ఆయన పరిశీలించి ఐ ఎఫ్ పి ప్యానల్ పై బాల్య వివాహాల అనర్థాలు అన్న అంశం పై పోస్టర్ ను తయారు చేయించారు.జీవితంలో ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమం లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రాజు, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారి శ్రీ దేవి సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏఐసాయంతో విద్యార్థులకు మెరుగైన బోధన...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15ఏఐ సాయంతో విద్యార్థులకు మెరుగైన బోధన అందుతుందని డీఈవో అశోక్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 44 ప్రాథమిక పాఠశాలల్లో కృత్రిమ మేధ (ఏ ఐ) కోర్సును ప్రారంభించామని తెలిపారు. బోధన్ మండలంలోని ప్రభుత్వ మధుమలాంచ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ కార్యక్రమాన్ని ఆయనప్రారంభించారు. ఏఐ ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బోధన చేసేలా కృషి చేస్తామన్నారు. జిల్లాలో కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం ఉన్న 44 ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేశామని.. ఈ నెల 15వ తేదీ నుంచి కోర్సును ప్రారంభించనున్నామని పేర్కొన్నారు.పఠనసామర్థ్యాన్ని పెంచేందుకు..ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పఠన సామర్థ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐని ప్రవేశపెట్టాలని ప్రభుత్వ నిర్ణయించిందన్నారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఏఐ కోర్సును ద్వారా విద్యార్థుల బుద్ధి వికాసాన్ని పెంపొందించడంతో పాటు, వారి నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశాలులభిస్తాయని వివరించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలియజేశారు.మధుమలాంచ ప్రాథమిక పాఠశాలలో..బోధన్ మండలంలోని ప్రభు మధుమలాంచ ప్రాథమిక పాఠశాలలో -మంది విద్యార్థులు ఒకటో తరగతి నుంచి తరగతి వరకు చదువుతున్నారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యనందించేందుకు ఎంపిక చేసిన ఈ పాఠశాలలో 10 కంప్యూటర్లను సిద్ధంచేశారు. పాఠశాలల్లో కంప్యూటర్లను, హెడ్ ఫోన్స్, ఇంటర్నెట్ సదుపాయంతో పాటు ఇతర అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఏర్పాట్లు చేశారు. ఆయా స్కూళ్లలో ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎడ్యుటెక్ ఆధారిత శిక్షణ అందించనున్నారని డీఈవో తెలిపారు. కార్యక్రమంలో బోధన్



ఎంఈవో నాగయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం ఆరిఫ్, హెచ్ఎం నరేందర్, సాయికిరణ్, ఉపాధ్యాయులు ప్రీతి, శివతేజ, సాగర్, శ్రీకాంత్ సీఆర్పీ విజయ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ సందర్శించిన కలెక్టర్ సబ్ కలెక్టర్

కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా కలెక్టర్ బాన్సువాడ సబ్ కలెక్టర్ పిట్లం అంగన్వాడి సెంటర్ ను శనివారం సందర్శించారు. చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ అడిషనల్ పిల్లలతో ముచ్చటించడం జరిగింది అదేవిధంగా బెనిఫిషరీస్ తల్లిదండ్రులతో మాట్లాడి వాళ్ళ పిల్లలకి అందుతున్నటువంటి పౌష్టికాహారం గురించి ఆరా తీయడం జరిగింది. పిల్లలు బలంగా తయారవులంటే అంగన్వాడీలో ఇస్తున్న పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులు అంగన్వాడికి వచ్చి తీసుకోవాల్సిందిగా, మామ్ లో ఉన్న పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ఎన్ఆర్సి కి వెళ్లాల్సిందిగా తెలిపి వారికి కావలసిన అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుంది అని వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసింది చెప్పడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు బాన్సువాడ సిడిపిఓ సూపర్వైజర్ మరియు జిల్లా మండలాధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ డిచ్ పల్లి

**- ఆర్మూర్ బోధన్ లో ఏర్పాటు కానున్న సంస్థలు**
**- ఒక్కో స్కూల్ కు రూ. 200 కోట్లు మరోదఫా లో మిగితా సెగ్మెంట్ లలో**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ జిల్లాలో మూడు ఏర్పాటు కానున్నాయి.ఈ మేరకు ఈ స్కూల్స్ నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం తాజా ఉత్తర్వ్యులు ఇచ్చింది. జిల్లాలో ఆర్మూర్ డిచ్ పల్లి ,బోధన్ సెగ్మెంట్ లలో ఈ సంస్థలు అందుబాటు లోకి రానున్నాయి. గత బిఆర్ యస్ ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి ఒకటి చొప్పున గురుకుల విద్యా సంస్థలను ఏర్పాటు చేసింది.ఇప్పుడు ఆ విద్యాసంస్థల నిర్వహణ పూర్తిగా గాడి తప్పింది. ప్రభుత్వ ప్రతిష్టే మసక బారుతుంది. వీటి నిర్వహణ మరింత మెరుగు పరచడానికే కనీస కార్యాచరణ లేని సర్కార్ యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను తెరమీదికి తెచ్చింది.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే రేవంత్ సర్కార్ ఈ స్కూల్స్ ను అందుబాటు లోకి తేవడానికి సిద్ధం అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా కనీసం వంద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో బిల్డింగ్స్ నిర్మించేందుకు డిజైన్ ఫైనల్ చేశారు.డిజిటల్ విద్యాబోధన చేసేందుకు అనువైన క్లాస్ రూమ్ ల్యాబ్స్, లైబ్రరీ, మినియాప్ థియేటర్ తోపాటు విశాలమైనక్రీడా మైదానాన్ని నిర్మిస్తున్నారు. అక్కడే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు కాంప్లెక్స్ ను నిర్మించనున్నారు.వీటన్నింటి కోసం ఒక్కో స్కూల్ నిర్మాణానికి సుమారు రూ. 200 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు మంజూరు చేసారు. స్కూల్స్



కోసం ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ఫలంగా ప్రభుత్వ భూములను గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించింది.విద్యా సంస్థల ప్రాంగణాలు నిర్వహణ బోధనా ప్రమాణాలు పూర్తిగా కార్పొరేట్ స్థాయి లోనే వుండేలా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు
## అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు



కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యవర్గం నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులు ఆదివారం ఉదయం 10 గంటల కు జిల్లా లో నీ అన్ని మండలాల కంద్రములో బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు.మొన్న అసెంబ్లీలో స్పీకర్ శ్రీ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు. ఎందుకు నిరసనగా మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలి అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదు. నెరేళ్లకు వెళితే అరెస్ట్ చేశారు. దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు. ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు.ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు రేపు అనగా ఆదివారం నాడు మీ జిల్లాల్లోని అన్ని మండల కేంద్రాలలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి ప్రెస్ మీట్స్ పెట్టి దళితుల పట్ల, దళిత నాయకుల పట్ల బిఆర్ఎస్ వైఖరిని ఖండిస్తూ మాట్లాడి నిరసన కార్యక్రమాలు చేపట్టాలి. ఈ అంశాన్ని అత్యంత సీరియస్ అంశంగా పరిగణించి పెద్దఎత్తున కార్యక్రమాలు చేయాలని విజ్ఞప్తి. కైలాస్ శ్రీనివాస్ రావ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్

## దోమకొండ లోని ఉప్పగడ్డను
## పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది

కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గడికోట ఎదురుగా గలఉపగడ్డ ను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరిపై ఉన్నది. ఉపగడ్డ గురించిగ్రామంలోని పెద్దలను అనుభవజ్ఞులను సంప్రదించిన మీదట ఈ ఉపగడ్డ యొక్క చరిత్రను భిన్నమైన కోణాల్లో వివరించారు కుడి చెరువు తవ్వకాల సమయంలో కూలీల లెక్కలు ఇవ్వడానికి వారు తెచ్చిన తట్టలకొద్ది మట్టిని కుప్పగా వేసి ఉపగడ్డగా మారిందని, తర్వాత అక్కడే పోచమ్మ వారు వెలిసిందని మొట్టమొదటి పోచమ్మ పూజలు ఉపగడ్డపైనే జరిగాయని ఆ తర్వాత చెరువు ప్రక్కన ప్రస్తుతం ఉన్న గుడిలో పున ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. కొంతమంది గ్రామ పెద్దలు ఈ ఉపగడ్డను ఆధ్యాత్మిక ప్రాంతంగా భావించి దోమకొండ గ్రామం చల్లగా చూడాలని పూజలు నిర్వహించే వారిని తెలిపారు. అంతే కాకుండా బతుకమ్మ పండుగ సమయాల్లో మహిళలు బతుకమ్మలను చెట్టు ముందు ఉంచి బతుకమ్మ ఆటలు ఆడుతూ అమ్మ వారిని కొలిచేవారని ఇది ఆనవాయితుగా వస్తున్న ఆచారం అని తెలిపారు. ఈ ఉపగడ్డ సంరక్షణకు అన్ని వర్గాల ప్రజలు యువకులువారి మద్దతును తెలుపుతున్నారు. వందల సంవత్సరాల నుంచి ఉంటున్న ఉపగడ్డ మెంతింత తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి చరిత్రక కలిగిన కృప గడ్డను పరిరక్షించాలి తప్ప ప్రతిష్టకు భంగం కలిగే విధంగా వ్యవహరించకూడదని యువకులు కోరుతున్నారు. ఉపగడ్డ పరిరక్షణకు గడికోట ట్రస్ట్ ముందుకు వచ్చిన సందర్భంలో గ్రామంలోని పెద్దలు చిన్నలు యువకులు అందరూ పరిరక్షణకు అన్ని విధాలుగా సహకరించాలని యువకులు కోరుతున్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ పోలీసులది కీలక పాత్ర

**- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**




కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షణలో సాయి గతల పోలీసుల పాత్ర కీలక కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్ యాలయం దర్బార్ కార్యక్రమంలో నిర్వహించారు . పోలీస్ స్పెషల్ పార్టీ ,ఎస్కార్ట్, బీడీ థీమ్స్, డాగ్ స్క్వాడ్సిబ్బంది అధికారులతో ఆయన సమావేశం అయ్యారు పోలీస్ సిబ్బంది సమస్యలు నువ్వు సైతం తా ము పరిష్కరిస్తామని ఆయన అన్నారు.

## రాష్ట్రానికే ఆదర్శంగా రక్తదాతల సేవా సమితి

**- గర్భిణీకి రక్తదానం చేసిన గోపు వేణు**



కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)రక్త దానం చేసిన సేవకునికి గొప్పది ఏది లేదు కామారెడ్డి పెద్దరాత నిర్వాహకులు నిరూపించారురక్తం పొలంలో పండేది కాదు రక్తం తయారు చేసేది కాదు రక్తం మానవత్వంతో మరొక మనిషికి రక్తం పంచడమే రక్తదానంకామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అఖిలఅనే గర్భిణీకి అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై బి నెగటిర్రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితినీ సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే స్పందించిన క్యాసంపల్లి గ్రామానికి చెందిన గోపు వేణు సహకారంతో వారికీ కావాల్సిన బీ నెగెటిర్రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందుండాలని కోరారు. రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ మరియు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు

## నిత్యవసర సరుకులు షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15 ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూరంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షలు సందర్భంగా ఎన్ ఎన్ ఫంక్షన్ హాల్ లో పేద హిందూ మరియు ముస్లింలకు నిత్యావసర వస్తువులు ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా రంజాన్ మాసం లో పేద ముస్లిం లకు నిత్యవసర సరుకులు అందించడం బాధ్యత గా భావిస్తున్నాము.షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారాపేద ప్రజల పక్షం వహించి శాంతి న్యాయం కోసం అభివృద్ధికోసం పేద ప్రజల పక్షాన పాటు పడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ హందాన్. నుడా చైర్మన్ కేశవ వేణు. పట్టణ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## కోటగిరి పాలిటెక్నిక్ కళాశాలలో క్రీడలు...



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 15.కోటగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2025 ను నిర్వహించడం జరిగింది. ఈ కళాశాలలో వాలీబాల్ ,కబడ్డీ ,బ్యాడ్మింటన్, పరుగు పందాల పోటీలను నిర్వహించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణ మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణిస్తూ ఉంటే మనసు ప్రశాంతంగా ఉండి శరీరం ఫిట్ గా ఉంటూ ఉన్నత విద్య వైపు అడుగులు వేసి విజయాలను సొంతం చేసుకుంటారన్నారు. .ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలేంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ.. నెహ్రూ యువ కేంద్రం గ్రామీణ స్థాయి యువతలో ఉన్నటువంటి క్రీడా నైపుణ్యతను వెలికితీయడానికి ఈ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం జరుగుతుందని అన్నారు, గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడలతో ఉత్తమ క్రీడాకారులు బయటకు వచ్చి దేశం కోసం ఎన్నో విజయాలను అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ గంగారాం,రమేష్ నాయుడు,సునిల్ రాథోడ్,రజని,గోవింద్ తదితరులు పాల్గొన్నారు..

## గంజాయి విక్రయిస్తున్న యువకుడు అరెస్టు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న యువకుడిని పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే..నగరంలోని ఎన్జిఓ కాలనీ ప్రాంతంలో కోడే సంపత్ గంజాయి విక్రయిస్తున్న విశ్వసనీయ సమాచారం మేరకు సీఐ శ్రీనివాస్ రాజ్, ఎస్సై హరిబాబు మూడవ టౌన్ పోలిసులు పట్టుకొని తనికి చేయగా అతని వద్ద 230 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అధిక డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మహారాష్ట్ర లోని నాందేడ్ నుంచి గంజాయి తీసుకొచ్చి నిజామాబాద్ చుట్టూ పక్కల ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు తెలిపారు.

## స్థానిక సంస్థలలో వికలాంగులకు నామినేటి ప్రాతినిధ్యం కల్పించాలి




నిజామాబాద్ జిల్లా.కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 15. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ మండలం బర్దిపూర్, లండాపూర్ గ్రామాలలో సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమం సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్టీఆర్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యేశాల గంగాధర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ మండల పరిషత్ జిల్లా పరిషత్ లో వికలాంగులకు నామినేట్ చేయాలని కోరుతూ ప్రతి దాంట్లో ఒక మహిళ ఒక పురుషుడికి నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగులకు జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజాంబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర జనాభాలో 12 శాతం మిత్రులందరికీ గ్రామపంచాయతీలలో 2538 మంది సభ్యులు మున్సిపాలిటీలలో 260 మంది సభ్యులు కార్పొరేషన్ లో 26 మంది మండల పరిషత్తులలో ఒకవై80 మంది జిల్లా పరిషత్ లో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా 26,968 మంది నామినేట్ చేసే అవకాశం ఉంది కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే స్థానిక సంస్థలలో వికలాంగులకు నామినేట్ ప్రతినిత్యం కల్పిస్తూ అసెంబ్లీలను ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బోధన్ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్ సుంకర పోశెట్టి బోయ లచ్చయ్య దాసరి వాసు సాయిలు లక్ష్మి నరేందర్ రాములు ఎల్లయ్య నాగయ్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తలలిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15 నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ చిన్న మావంది గ్రామ శివారులో ఆరిద్ర నాది లో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా జెసిబి ని ఉపయోగించి మొరం తవ్వుతుండగా పట్టుకోవడం జరిగింది.ఈ దాడిలో స్వాధీనం చేసుకున్నవి ఈ దిగువ విధముగా గలవు01 జెసిబి రెండు లోడెడ్ టిప్పర్లు రెండు అన్ లోడెడ్ టిప్పర్లు వీటిని స్వాధీనం చేసుకుని తదుపరి చర్య నిమిత్తం బోధన్ రూరల్ ఎస్ హెచ్ ఓ కు అప్పగించనైనది.

## ఇంటర్ పరీక్షల్లో 364 మంది విద్యార్థులు గైర్హాజరు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15 నిజామాబాద్ జిల్లాలో శనివారం నిర్వహించిన ఇంటర్ రెండవ సంవత్సరం మ్యాథ్స్, జువాలజీ, హిస్టరీ-2 పరీక్షకు మొత్తం 364 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. జిల్లాలో మొత్తం 14,472 మంది విద్యార్థులకు 14,108 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు. పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయని అధికారులు వివరించారు.

## పి.డి.ఎస్ రైస్ గోదాంల పై టాస్క్ ఫోర్స్ సిబ్బంది
## ముమ్మరముగా దాడులు : పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-15నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్. ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 3 పి.డి.ఎస్. రైస్ గోదాం లపై రైడ్ చేయడం జరిగింది.ఈ దాడిలో స్వాధీనం చేసుకున్నవి ఈ దిగువ విధముగా గలవు.ముగ్గురు గోదాం నిర్వాహకులు8 టన్నుల పి.డి.ఎస్. రైస్పి.డి.ఎస్. రైస్ విలువ సుమారు గా 2,80,000/- వరకు కలదుఇట్టి పిడిఎస్ రైస్ ను స్వాధీనం చేసుకుని తదుపరి చర్య నిమిత్తం బోధన్ టౌన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించనైనది.

## ఫైనాన్స్వేధింపులతో యువకుడి ఆత్మహత్య



కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి )ప్రైవేట్ ఫైనాన్స్లో అప్పు తీసుకున్న యువకునికి అప్పు చెల్లించాలని వేధింపులు తీవ్ర స్థాయిలో చేయడం తో తీర మన ఇక వేదన గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామారెడ్డి జిల్లాలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి బాలిక కుటుంబీకుల కథనం ప్రకారం వివరాలు కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం చెందిన వ్యక్తి ఫైవ్ స్టార్ ఫైనాన్స్ లో ఏడేళ్ల క్రితం ఏడు లక్షల రూపాయల రుణం తీసుకున్న ఆ డబ్బుల విషయంలో ఫైనాన్స్ ఉద్యోగులు తరచూ వేధిస్తుండడంతో విట్టల్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు నాలుగైదు రోజుల క్రితం ఇంటికి వచ్చిన ఫైనాన్స్ ఉద్యోగులు డబ్బులు చెల్లించకపోతే ఇంటిని వేలం వేస్తామని పక్కింటి వారికి చెప్పి వెళ్లారు విషయం తెలిసిన విక్టరీ మరింత వర్బ్ గురికావడంతో గుండెపోటు వచ్చింది కుటుంబ సభ్యులు అతని వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాదుకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు .